


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**భారతీయ సినిమాకు తీరని లోటు**

- హీ మ్యాన్ ధర్మేంద్ర మృతిపై సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేష్ సంతాపం

3

### కుటుంబ సమగ్ర సమాచారంతో..

## జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు



- రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్ ద్వారా కుటుంబం, వ్యక్తుల వివరాల సేకరణ
- ప్రభుత్వ పథకాలు, పౌర సేవల పర్యవేక్షణకు ఒకటే కార్డ్
- ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష

2

### ప్లాస్టిక్ వ్యర్థాల డిస్పోజల్‌కు..


## త్వరలో విధాన నిర్ణయం



- సర్క్యులర్ ఎకానమీ విధానాలను ప్రమోట్ చేయాలి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి తగ్గట్టుగా అనుమతులు
- నెట్ జీరో స్థాయికి కాలుష్యం
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డుపై సమీక్షలో సీఎం చంద్రబాబు

2

## మరింత మెరుగ్గా పౌరసేవలు



- గ్రామసభల ఆమోదంతోనే పనులు... నరేగాకూ ఇదే నిబంధన
- ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థంగా ప్రజల్లోకి వెళ్లాలి
- వాతావరణం సహా 42 అంశాలతో త్వరలో అవేర్ యాప్ విడుదల
- రియల్ టైమ్ గవర్నెన్స్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

3

## సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం



ఢిల్లీ: సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ పదవీకాలం ఆదివారంతో ముగియటంతో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. దీంతో సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హర్యానా వాసిగా రికార్డు సృష్టించారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని హిస్సార్ జిల్లాలో జన్మించారు. 1981లో డిగ్రీ పూర్తి చేశారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అదే సంవత్సరం హిస్సార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా సాధన ప్రారంభించారు. 1985లో పంజాబ్, హర్యానా హైకోర్టుకు మారారు. 2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రెండు దశాబ్దాలుగా వివిధ ధర్మాసనాల్లో పని చేసిన జస్టిస్ సూర్యకాంత్ పలు కీలక తీర్పుల్లో భాగమయ్యారు.



భారతదేశ 53వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ సూర్యకాంత్‌కి హృదయపూర్వక అభినందనలు. న్యాయం, రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడంలో ఆయన పదవీకాలం విజయవంతం కావాలని కోరుకుంటున్నాను.

– సీఎం చంద్రబాబు నాయుడు



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ సూర్యకాంత్‌కి మన:పూర్వక అభినందనలు. న్యాయరంగానికి విశిష్ట సేవలు అందించిన, రాజ్యాంగ విలువల పట్ల లోతైన నిబద్ధతతో, నిష్కళంకమైన చరిత్ర కలిగిన జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో అందరికీ న్యాయం అందించడంలో సుప్రీంకోర్టుకు మరిన్ని కొత్త ఎత్తులను అధిరోహిస్తుందని విశ్వసిస్తున్నాను.

– మంత్రి నారా లోకేష్

### సమాజోద్ధరణకు విద్య ఉపయోగపడాలి



- అమ్మకు చెప్పలేని పని జీవితంలో ఎప్పుడూ చేయకూడదు
- తల్లిదండ్రుల మాట వింటే నైతిక విలువలు అలవాటవుతాయి
- విద్యార్థులు వృద్ధిలోకి వస్తే సంతోషపడే వ్యక్తి గురువు
- 'విలువల విద్యాసదస్సు'లో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దిశానిర్దేశం

5

### నైతిక విలువలతో కూడిన విద్యతో..

## సమాజంలో మార్పు లక్ష్యం



- మహిళలను గౌరవించేలా పాఠ్యపుస్తకాల్లో మార్పులు
- పెట్టుబడులతోపాటు నైతిక విలువల్లోనూ ఏపీని అగ్రగామిగా నిలుపుతాం
- తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత విద్యార్థులదే
- నైతిక విలువలపై రాష్ట్రస్థాయి విద్యాసదస్సులో మంత్రి లోకేష్

4



## కూత.. బ్రహ్మాండం!

- మహిళల కబడ్డీ ప్రపంచ కప్ విజేతగా భారత్
- ఫైనల్లో 35-28తో చైనీస్ తైపీపై విజయం
- వరుసగా రెండోసారి టైటిల్ కైవసం

3

దేశానికి గర్వకారణమైన క్షణం! భారత మహిళల కబడ్డీ జట్టుకు అభినందనలు. రెండోసారి ప్రపంచకప్ టైటిల్ సొంతం చేసుకున్నారు. భారత యువతుల బలం, పట్టుదల, తపన దేశానికి గర్వకారణం. మన ఆడబిడ్డల ధైర్యం, సంకల్పం మరోసారి ప్రపంచ వేదికపై చాటారు

– సీఎం చంద్రబాబు నాయుడు

మహిళల కబడ్డీ ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత్ జట్టుకు అభినందనలు. వరుసగా రెండోసారి ప్రపంచకప్ గెలుచుకుని రికార్డ్ సృష్టించారు. అద్భుతమైన ఆటతీరుతో ఫైనల్లో చైనీస్ తైపీ జట్టును 35–28 తేడాతో ఓడించిన భారత్ మహిళా కబడ్డీ జట్టు మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

– మంత్రి నారా లోకేష్

### ఆరోగ్యాంధ్ర సాకారానికి ఉన్నత స్థాయి కమిటీ

9

- 10 మంది అంతర్జాతీయ నిపుణుల నియామకం
- మంత్రి సత్యకుమార్ ప్రతిపాదనకు సీఎం ఆమోదం
- సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనే లక్ష్యం
- డిసెంబరులో సీఎం అధ్యక్షతన మొదటి సమావేశం

### అన్నదాత అభివృద్ధికి పంచసూత్రాలు

- నీటి భద్రత, ప్రకృతి సేద్యం, టెక్నాలజీ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ సహాయం
- రైతన్నా.. మీకోసం కార్యక్రమం ప్రారంభోత్సవంలో మంత్రి అచ్చెన్నాయుడు

7

### విలువల విద్యాసదస్సు'లో..

### ఆద్యంతం పండుగ వాతావరణం

- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన మంత్రి లోకేష్, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు
- చాగంటికి ఘనంగా సత్కారం

6

## ప్లాస్టిక్ వ్యర్థాల డిస్పోజల్‌కు..

# త్వరలో విధాన నిర్ణయం



- సర్క్యులర్ ఎకానమీ విధానాలను ప్రమోట్ చేయాలి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి తగ్గట్టుగా అనుమతులు
- నెట్ జీరో స్థాయికి కాలుష్యం
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డుపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): అన్ని రకాల ప్లాస్టిక్ వ్యర్థాలను డిస్పోజ్ చేసేందుకు ఓ విధాన నిర్ణయం తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో సహా వివిధ శాఖల అధికారులతో సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కాలుష్యాన్ని నెట్ జీరో స్థాయికి తగ్గించాలన్నారు. గాలి, నీరు, ఇండస్ట్రీయల్ వేస్ట్, బయో వేస్ట్, ప్లాస్టిక్ వేస్ట్ వంటి వాటిల్లో వివిధ రకాల అధ్యయనం చేయాలి. ఇందు కోసం టెక్నాలజీని వినియోగించాలి. ఎవరైనా నియమాలను అతిక్రమిస్తే... సదరు సంస్థలు.. వ్యక్తులకు ముందుగా హెచ్చరికలు జారీ చేసి ఆ తర్వాత చర్యలు తీసుకోవాలి. ఇక ప్రత్యేకంగా ప్లాస్టిక్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. వివిధ వ్యర్థాలను సర్క్యులర్ పాలసీకి అనుసంధానం చేయాలి. ఇక ప్రత్యేకంగా బయో వేస్ట్ డిస్పోజల్స్ విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించవద్దు. మొత్తంగా 15,526 హెల్త్ కేర్ ఫెసిలిటీస్ ఉన్నాయి... వీటి ద్వారా వచ్చే బయో వ్యర్థాలను 48 గంటల్లోగా డిస్పోజ్ చేయాల్సిందే. దీన్ని కచ్చితంగా పాటించాలి. పర్యవేక్షణకు టెక్నాలజీని... సీసీ టీవీలను వినియోగించాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.


### ఎయిర్ క్వాలిటీని విశ్లేషించండి

ఎయిర్ క్వాలిటీని అన్ని కోణాల్లో విశ్లేషించాలి. ఎయిర్ క్వాలిటీ సిస్టం మానిటరింగ్ కోసం లేటేస్ట్ టెక్నాలజీని వినియోగించుకోవాలి. ఆ డేటాను అవేర్ – 2.0కు లింక్ చేయాలి. దీన్ని అవేర్–2.0 వ్యవస్థకు అనుసంధానం చేయాలి. ఇక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ మేరకు అనుమతులిచ్చేందుకు అవసరమైన మార్పులు చేపట్టాలి. రెడ్ జోన్ పరిధిలో ఉన్న పరిశ్రమలకు 12 రోజులు, ఆరెంజ్ జోన్ పరిధిలో ఉన్న పరిశ్రమలకు 10 రోజులు, గ్రీన్ జోన్‌లో ఉన్న పరిశ్రమలకు 3 రోజుల్లో అనుమతులు ఇవ్వాలి. సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్లు అన్నింటినీ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి. మైనింగ్ పొలూష్యన్ విషయంలోనూ ఫోకస్ పెట్టి చర్యలు చేపట్టాలి. రాబోయే రోజుల్లో కాలుష్యాన్ని కూడా అవేర్ లోకి తీసుకువస్తాం. మైక్రో ఇరిగేషన్‌లోనూ పంటపొలాల్లో ప్లాస్టిక్ షీట్స్ వినియోగం వల్ల దీర్ఘ కాలంలో రైతులకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. దీని కోసం బయో షీట్స్ వేసేలా రైతుల్లో అవగాహన కల్పించాలి. పొల్యూషన్ కంట్రోల్, పర్యావరణ రక్షణ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వాలి. దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అవసరమైన సిబ్బంది కావాలని ముఖ్యమంత్రిని ఆ సంస్థ ఛైర్మన్ కృష్ణయ్య కోరగా దీనికి సీఎం అంగీకరం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కుటుంబ సమగ్ర సమాచారంతో..

# జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు

- రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్ ద్వారా కుటుంబం, వ్యక్తుల వివరాల సేకరణ
- ప్రభుత్వ పథకాలు, పౌర సేవల పర్యవేక్షణకు ఒకటే కార్డ్
- ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంను అమలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సోమవారం సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం (ఎఫ్‌బీఎంఎస్)పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అందిస్తున్న పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలని అధికారులకు సీఎం సూచించారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలని సీఎం అన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ముఖ్యమంత్రి మార్గదర్శకాలు జారీ చేశారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ అయ్యేలా చూడాలని సీఎం సూచంచారు. ఫ్యామిలీ కార్డును స్మార్ట్ కార్డుగా జారీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒకే కార్డు ద్వారా పౌరులు అన్ని ప్రభుత్వ సేవల్ని, పథకాలను అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఆధార్ సహా అన్ని వివరాలూ ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి జూన్‌లోగా కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమీక్షకు సీఎస్ కె. విజయానంద్, ఆర్థిక, వైద్యారోగ్య, గ్రామవార్డు సచివాలయ, పురపాలక, ప్లానింగ్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మరింత మెరుగ్గా పౌరసేవలు

- గ్రామసభల ఆమోదంతోనే పనులు... నరేగాకూ ఇదే నిబంధన
- ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థంగా ప్రజల్లోకి వెళ్లాలి
- వాతావరణం సహా 42 అంశాలతో త్వరలో అవేర్ యాప్ విడుదల
- రియల్ టైమ్ గవర్నెన్స్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు





అమరావతి (చైతన్యరథం): వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా పౌర సేవలు మరింత మెరుగ్గా అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు సమర్థంగా ప్రజల్లోకి వెళ్లాలని స్పష్టం చేశారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రంలో వివిధ అంశాలపై అధికారులతో సోమవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రజామోదం మేరకే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పనులు చేపట్టేలా చూడాలని.. అటు గ్రామీణ ప్రాంతాల్లోనూ గ్రామ సభల అనుమతి లేకుండా పనులు చేపట్టవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. నరేగా పనులకూ ఇదే నిబంధన వర్తించేలా చూడాలని స్పష్టం చేశారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ అంశాలను సమర్థవంతంగా ప్రజల ముందు ఉంచాలని సీఎం సూచించారు. ప్రభుత్వ విభాగాలు సాంకేతికతను మరింతగా అందిపుచ్చుకోవటంతో పాటు సామర్థ్యాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సుపరిపాలన లాంటి మోడల్ ఆఫ్ గవర్నెన్స్ ద్వారానే ప్రజల్లో సంతృప్త స్థాయి పెరుగుతుందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు మంచి సేవలు అందించటం ద్వారానే దీనిని సాధించవచ్చున్నారు. ప్రభుత్వ పథకాల అమలు, పౌరసేవలకు సంబంధించి ప్రతీ అంశంలోనూ జవాబుదారీతనం అనేది కీలకమైన అంశంగా పరిగణించాలని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి 175 నియోజకవర్గాల్లోనూ కెపాసిటీ బిల్డింగ్ కూడా జరగాలన్నారు. ప్రజల్లో సానుకూలత పెరిగేలా సూక్ష్మ స్థాయి వరకూ విశ్లేషణ జరగాలన్నారు. ఇటీవల రాష్ట్రంలో ఉత్పన్నమైన మొక్క జొన్న, పత్తి, అరటి పంటల సమస్యను పరిష్కరించి రైతులకు మంచి ధర దక్కేలా చేస్తున్నామన్నారు. ప్రభుత్వ శాఖలు ఆర్థిక, ఆర్థికేతర అంశాల పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని, తద్వారా ప్రజల్లో సానుకూల ధోరణి పెరిగేందుకు వీలుగా కార్యాచరణ ఉండాలని స్పష్టం చేశారు. నిరంతరం డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకునేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. పౌర సేవల్ని అందించటంలో నిర్లక్ష్యంగా ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

### త్వరలో ప్రజలకు అందుబాటులోకి అవేర్ యాప్


వాతావరణ హెచ్చరికలు సహా 42 అంశాల్లో నిరంతర సమాచారం కోసం అవేర్ యాప్‌ను ప్రజల వినియోగం కోసం విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనిని త్వరలో అందుబాటులోకి తేవాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలూ డేటా లేక్ కు అనుసంధానం కావాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో బ్యాండ్ విడ్త్ కనెక్టివిటీని పెంచాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలోని తాగు నీరు, పరిశుభ్రత తదితర అంశాలపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. దీనిపై ఓ యాప్ రూపొందించి రోజువారీగా తనిఖీ చేస్తున్నామని సీఎంకు అధికారులు వివరించారు. తిరుమలలో టీటీడీ భక్తులకు అందించే సేవలు, క్రౌడ్ మేనేజ్మెంట్, సెక్యూరిటీ లాంటి అంశాలను అధ్యయనం చేసి ఇతర దేవాలయాల్లో అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. కాలుష్య నియంత్రణ మండలితో కలిసి ఎయిర్ క్వాలిటీ సెన్సార్లు ఏర్పాటు చేసి ఆ వివరాలను కూడా ప్రజలకు అందించాలని పేర్కొన్నారు. సుపరిపాలనా అంశాలపై డిసెంబరులో ఎమ్మెల్యేలు, ఎంపీలతో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్టు సీఎం స్పష్టం చేశారు. అధికారుల్లోనూ పాలనా సామర్థ్యాలు పెరిగేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం సూచించారు.

# భారతీయ సినిమాకు తీరని లోటు

**- ధర్మేంద్ర మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం**



అమరావతి (చైతన్యరథం): బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర మృతి పట్ల సీఎం చంద్రబాబు సంతాపం తెలియజేశారు. ధర్మేంద్ర మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఆయన దిగ్గజ నటుడు, తన మరపురాని నటనతో లక్షలాది మంది హృదయాలను గెలుచుకున్నారు. భారతీయ సినిమాకు ఆయన చేసిన కృషి తరతరాలుగా గుర్తుండిపోతుంది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నానన్నారు.



### హీ మ్యాన్ అంటే ధర్మేంద్ర: డిప్యూటీ సీఎం పవన్

ధర్మేంద్ర మృతిపట్ల ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతాపం తెలియజేశారు. ధర్మేంద్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాన న్నారు. హిందీ చిత్రసీమలో తొలి తరం యాక్షన్ హీరోగా ధర్మేంద్ర అలరించారు. యాక్షన్ కింగ్, హీ మ్యాన్ అని అభిమానంగా పిలుచుకునేవారు. షోలే వంటి హిట్ చిత్రాలతో నటనలో తనదైన శైలి కనబరిచారు. ధర్మేంద్ర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానన్నారు.



### భారతీయ సినిమాకు ఐకాన్: మంత్రి లోకేష్

బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మరణం తీవ్ర దుఃఖాన్ని కలిగించిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం వెలిబుచ్చారు. భారతీయ సినిమాకు ఒక ఐకాన్‌గా నిలిచిన ఆయన 1960లో తన అరంగేట్రం నుండి షోలే వంటి మరపురాని క్లాసిక్‌ల వరకు అన్ని తరాల మనసులను గెలుచుకున్నారన్నారు. 300కి పైగా చిత్రాల్లో చూపిన అసమాన ప్రతిభ.. ఆయనకు పద్మభూషణ్ పురస్కారంతో పాటు, లక్షలాది మంది హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించి పెట్టాయన్నారు.



### సినీ చరిత్రలో ఆయన స్థానం శాశ్వతం: బాలకృష్ణ

భారతీయ సినిమా చరిత్రలో దిగ్గజం, కాలాతీత ఐకాన్, గొప్ప స్క్రీన్ ప్రెజెన్స్ ఉన్న ధర్మేంద్ర మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని అగ్రనటుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విచారం వ్యక్తం చేశారు. భారత సినీ పరిశ్రమకు స్ఫూర్తిగా నిలిచిన నటుడు ధర్మేంద్ర అన్నారు. అభినయంలో ఓ శిఖరం.. ఎంతో ఎత్తుకు ఎదిగినా వినయానికి నిదర్శనం.. లక్షలాది మంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానటుడు.. బాలీవుడ్ హీ-మ్యాన్ మాత్రమే కాదు.. బంగారు మనసున్న వ్యక్తి ధర్మేంద్ర. లెజెండ్స్ ఎప్పుడూ ప్రజల హృదయాల్లో శాశ్వతంగా జీవిస్తారు. ఆయన కుటుంబం, స్నేహితులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి. ఆయన వంటి దిగ్గజాలు మన హృదయాల్లో శాశ్వతంగా జీవిస్తారని బాలకృష్ణ పేర్కొన్నారు.



# కూత.. బ్రహ్మాండం!

- మహిళల కబడ్డీ ప్రపంచ కప్ విజేతగా భారత్
- ఫైనల్లో 35-28తో చైనీస్ తైపీపై విజయం
- వరుసగా రెండోసారి టైటిల్ కైవసం



ఢాకా: ఆట ఏదైనా.. ప్రపంచ వేదికలపై మన అమ్మాయిలు అదరగొడుతున్నారు. ఈక్రమంలో భారత మహిళలు మరో ప్రపంచకప్ అందుకున్నారు. రీతూ నేకి కెప్టెన్సీలో భారత మహిళా కబడ్డీ టీమ్ రికార్డు సృష్టించింది. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో సోమవారం జరిగిన ఫైనల్లో గెలిచి మహిళల కబడ్డీ ప్రపంచ కప్ విజేతగా భారత్ నిలిచింది. గ్రూప్ ఏ నుంచి టేబుల్ టాపర్‌గా సెమీ ఫైనల్స్‌చేరిన భారత్.. అక్కడ ఇరాన్‌పై 33-21తేడాతో విజయం సాధించింది. అజేయంగా ఫైనల్‌చేరి సగర్వంగా ట్రోఫీని ముద్దాడింది. ఫైనల్లో 35-28తో చైనీస్ తైపీపై గెలుపొందింది. ఈ మ్యాచ్ ఆరంభం నుంచి హెూరాహెూరీగా సాగింది. తొలి అర్ధ భాగం ముగిసేసరికి భారత్ 20-16తో ఆధిక్యంలో నిలిచింది. తర్వాత కూడా ప్రత్యర్థి జట్టు గట్టి పోటీ ఇచ్చింది. మరో ఐదు నిమిషాల్లో ఆట ముగుస్తుందనగా భారత్ 29-24తో నిలిచింది. చివరకు ఏడు పాయింట్ల తేడాతో గెలిచిన భారత్ వరుసగా రెండో టైటిల్‌ను దక్కించుకుంది.

ఈ టోర్నీని తొలిసారిగా 2012లో నిర్వహించగా అప్పుడు కూడా భారత జట్టే ఛాంపియన్‌గా నిలిచింది. ఈ ఏడాది నిర్వహించిన పోటీల్లో భారత్, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, ఉగాండా, జర్మనీ, చైనీస్ తైపీ, ఇరాన్, నేపాల్, కెన్యా, జాంజిబార్ (టాంజానియా), పోలాండ్ తలపడ్డాయి. అర్జెంటీనా కూడా పాల్గొనాల్సి ఉండగా.. టోర్నీ ప్రారంభానికి ముందు పోటీల నుంచి వైదొలిగింది.

### వరుసగా...

ఇటీవలే భారత మహిళల క్రికెట్ జట్టు ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెర దింపుతూ వన్డే ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆ సంబరాలు ఇంకా ముగియక ముందే అంధుల విభాగంలో అమ్మాయిలు టీ20 ప్రపంచ కప్ అందుకున్నారు. ఈ క్రమంలోనే కబడ్డీ జట్టు కూడా ప్రపంచ కప్ కైవసం చేసుకోవటం విశేషం.






# నైతిక విలువలతో కూడిన విద్యతో..

# సమాజంలో మార్పు లక్ష్యం



- మహిళలను గౌరవించేలా పాఠ్యపుస్తకాల్లో మార్పులు
- పెట్టుబడులతోపాటు నైతిక విలువల్లోనూ ఏపీని అగ్రగామిగా నిలుపుతాం
- తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత విద్యార్థులదే
- నైతిక విలువలపై రాష్ట్రస్థాయి విద్యాసదస్సులో మంత్రి లోకేష్

విజయవాడ (చైతన్యరథం): నైతిక విలువల ద్వారా సమాజంలో మార్పు తేవాలనేది సీఎం చంద్రబాబు ఆలోచనగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నన్ను పిలిచి సమాజంలో నైతిక విలువలు తీసుకురావాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. తదనంతరం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును కేబినెట్ ర్యాంకుతో నైతిక విలువల సలహాదారుగా నియమించారు. ఇది ఒక పవిత్రమైన బాధ్యత అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నైతిక విలువలపై సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి 'విలువల విద్యా' సదస్సులో పాల్గొన్న మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద తాను జీవిత కాలం నేర్చుకునే విద్యార్థిలాంటి వాడిని అన్నారు. రాజకీయాల్లో అనేక మంది వ్యక్తులను కలిసినపుడు అంతా కేబినెట్‌ర్యాంకు హోదాకావాలని కోరుకునేవారు, అలాంటిది చాగంటికి కేబినెట్ ర్యాంకు ఇచ్చినా కనీసం కప్పు కాఫీ కూడా తాగలేదు. ప్రభుత్వ వాహనం ఉపయోగించలేదు. ఆయన సెల్ ఫోన్ బిల్లు కూడా ఆయనే చెల్లిస్తున్నారు. అలాంటి గొప్ప వ్యక్తిద్వారా ఈరోజు నైతిక విలువలపై పుస్తకాలు రూపొందించి విద్యార్థుల భవిష్యత్తు కోసం అందిస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## నైతిక విలువల ద్వారానే ఉత్తమ పౌరులు

మట్టి.. కుండలా మారుతుంది, శిల.. శిల్పంలా తయారవుతుంది. చిన్న విత్తనం.. పెద్ద చెట్టుగా ఎదుగుతుంది. అలాగే బడిలో పిల్లలకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పితే సమాజంలో మనం ఆశిస్తున్న మార్పును సాధించగలుగుతాం. అణుశక్తిని బాబులా వాడటం వల్ల హిరోషిమా, నాగసాకీ నగరాల్లో ఎంత వినాశనం జరిగిందో అందరంచూశాం. అదే అణుశక్తిని విద్యుత్ తయారీకివాడితే దేశానికి వెలుగు, అభివృద్ధి లభిస్తుంది.అలాగే పిల్లలను సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపైనా ఉందని మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

## మహిళలను గౌరవించాలి

మహిళలను, పెద్దలను గౌరవించాలి. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా నాకు మా తల్లి భువనమ్మ ఈ నైతిక విలువలు నేర్పారు. నా చిన్ననాటి నుంచీ ఆమె నాకు క్రమశిక్షణ నేర్పించారు. ఆమె ఎప్పుడూ.. కష్టపడాలి, నీ వంతుగా ప్రజలకు సేవచేయాలని మాత్రమే చెప్పారు. ప్రభుత్వంగా చేయాల్సింది మేం చేస్తాం. చాగంటి లాంటి గొప్ప వ్యక్తులతో పుస్తకాలు రూపొందిస్తాం. కానీ అది సరిపోదు. మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి. తల్లిదండ్రులుగా మనపై ఉన్న పెద్ద బాధ్యత ఇది. తెలుగుభాషలో కొన్ని వాడుక పదాలు ఉన్నాయి. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా, అడపిల్లలా ఏడవొద్దు అని ఎవరైనా తక్కువగా మాట్లాడితే నాకు చాలా బాధ కలిగేది. అలాంటి మాటలకు పూర్తిగా ఫుల్‌స్టాప్ పెట్టాలి. అలాంటి మాటలు ఎవరు మాట్లాడినా మా లోకేష్ అన్నకు చెబుతామని చెప్పండి. మహిళలను గౌరవించినపుడే సమాజం బాగుపడుతుంది. సినిమాల్లో, వెబ్ సిరీస్‌ల్లో మహిళలను అవమానించే డైలాగులు, సన్నివేశాలు ఉండకూడదనే విషయమై సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో చర్చించానని మంత్రి లోకేష్ తెలిపారు.

## సమాజంలో మార్పు కోరుకుంటున్నా

నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యత చేపట్టిన తర్వాత పాఠ్య పుస్తకాలు పరిశీలించాను. అందులో ఇంటి పనులు చేస్తున్న ఫొటోలన్నీ మహిళలవే కనిపించాయి. వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి, వాటిని మహిళలు, పురుషులకు చెరిసగం ఉండేలా మార్పు చేశాము. పనులు చేస్తున్న మగవారి ఫొటోలు కూడా 50శాతం పెట్టాం. ఇంటిపనుల కూడా ఇద్దరూ సమానంగా చేయాల్సిఉంది.నేను అమెరికాలో చదుకునేటప్పుడు నా భార్య బ్రహ్మణి, నేను ఇంటి పనులు చెరోసగం చేసేవాళ్లం. మాకు ఎలాంటి భేషజం లేదు. అలాంటి మార్పు సమాజంలో రావాలని బలంగా నమ్ముతున్నా. యువగళం పాదయాత్రలో ఒక చిన్న పిల్లవాడు పసుపు రంగు టీ షర్ట్ వేసుకుని వస్తే నాకు బాధ కలిగింది. చిన్నవయసులో పార్టీరంగులు వద్దని వారించాను. పిల్లల్లో నాకు దేవుడు కన్పిస్తాడు. చంద్రగిరి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర చేస్తున్నపుడు ఒక తల్లి నన్ను కలిసి తన బాధ చెప్పుకుంది. ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఆమె పెద్ద కుమార్తెను గంజాయికి బానిస చేసి 30 రోజులు శారీరకంగా వాడుకున్నారు. రాయవెల్లూరు సీఎంసీలోని డీఅడిక్షన్ కేంద్రానికి పంపడానికి మీరు సహాయం చేయండి అని అడిగింది. అందుకే ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించాం. దీనిని సీరియస్‌గా తీసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## విద్యాశాఖను ఛాలెంజ్‌గా స్వీకరించా

నేను విద్యాశాఖ బాధ్యత తీసుకుంటున్నానని అన్న వెంటనే చాలామంది కఠినమైన శాఖ నీకు ఈ చాలెంజ్ అవసరమా? టీచర్ యూనియన్లు, స్టూడెంట్ యూనియన్లు ఉంటాయి అన్నారు. కానీ జీవితమే ఒక ఛాలెంజ్. మార్కులు తక్కువ వచ్చాయని, తల్లిదండ్రులు మందలించారని పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధ కలిగిస్తోంది. 2019 ఎన్నికల్లో నేను మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసి 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఒక్కరోజు బాధ, ఆవేదన కలిగింది. రెండోరోజు నుంచి ఆ అపజయం నాలో కసి పెంచింది. అయిదేళ్లు కష్టపడి వారి మనసు గెలవాలని నిర్ణయించుకుని ప్రజల్లోకి వెళ్లాను. అనేకమంది అవమానించినా వెనుకడుగు వేయలేదు. ఒక లక్ష్యం పెట్టుకుని పనిచేస్తే సాధించే శక్తి దేవుడు మనకు ఇస్తాడు. 2024 ఎన్నికల్లో తిరిగి అదే నియోజకవర్గంలో నేను 91వేల మెజారిటీతో గెలుపొందాను. అదే స్ఫూర్తితో విద్యాశాఖ మంత్రిగా బాధ్యత స్వీకరించాను. తరతరాలుగా టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించా. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తెచ్చాను. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్- వన్ టీచర్ విధానాన్ని తీసుకువచ్చాను. ఒక్క లిటిగేషన్ లేకుండా కేవలం 150రోజుల్లో మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను భర్తీచేశామని మంత్రి లోకేష్ వివరించారు.

## తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టండి

కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ ప్రక్షాళన చేస్తున్నాం. అందులో ఇప్పటికే తొలి అడుగు వేశాం. పిల్లలకు అందించే బ్యాగులు, పుస్తకాలు, బెల్ట్ లపై రాజకీయపరమైన ఆనవాళ్లు లేకుండా చేశాం. వాటిపై ఎక్కడా మంత్రి, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ఫోటోలు లేవు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థులకు కిట్స్ అందించాం. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ప్రతి శనివారాన్ని నో బ్యాగ్ డే గా ప్రకటించాం. మేము బాధ్యత గల ప్రభుత్వంగా పనిచేస్తున్నాం. ఎంతోమంది మహనీయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నతస్థానాలకు చేరుకున్నారు. మీ అందరిలో ఆ శక్తి ఉంది. తల్లిదండ్రులు ఎంతో త్యాగం చేసి ప్రతిరూపాయి మీకోసం ఖర్చుపెడుతున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది. సమాజంలో నైతిక విలువలు చాలా అవసరం. పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సహా ఎంతోమంది ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమం పూర్తయ్యాక అక్కడి విద్యార్థులంతా నిలబడి ఎవరి బాటిల్, గ్లాస్ తీసుకుని చిన్న పేపర్ కూడా లేకుండా చెత్తబుట్టలో వేశారు. అలాంటి మార్పు మనందరిలో రావాలి. అప్పుడే ఆశించిన సమాజాన్ని సాధించుకోగలమని మంత్రి లోకేష్ అన్నారు.

## మాకు చాగంటి దిశానిర్దేశం చేయాలి

మాకు మార్గదర్శకత్వం ఇచ్చి నడిపించాల్సిన బాధ్యత చాగంటిపై ఉంది. 42ఏళ్ల వయసులో నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాను. దీనిని ప్రజలు నాపై పెట్టిన పవిత్రమైన బాధ్యతగా భావిస్తున్నా. చాగంటి మార్గదర్శకత్వంలో పనిచేయడానికి విద్యాశాఖ యంత్రాంగం యావత్తు సిద్ధంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలను అన్ని జిల్లాలు, పార్లమెంటు నియోజకవర్గాలు, అసెంబ్లీ కేంద్రాల్లో నిర్వహించాలన్నది నా ఆలోచన. కేవలం ఉపాధ్యాయులు, పిల్లలతోనే కాకుండా ప్రజలను కూడా భాగస్వాములను చేసి చైతన్యం తీసుకురావాలి.. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల సాధనలో నెం.1గా చేయాలని మేమంతా తపనతో పనిచేస్తున్నాం. నైతిక విలువలు కూడా ఉన్నపుడు ఏపీ అన్నిరంగాల్లో అగ్రగామిగా తయారవుతుంది, అందుకు మాకు మార్గదర్శకత్వం వహించాలని చాగంటికి మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# సమాజోద్ధరణకు విద్య ఉపయోగపడాలి

- కుటుంబం అనేది భగవంతుడు మనకు ఇచ్చిన గొప్ప వరం
- అందరూ అమ్మను గౌరవించడం నేర్చుకోవాలి
- అమ్మకు చెప్పలేని పని జీవితంలో ఎప్పుడూ చేయకూడదు
- తల్లిదండ్రుల మాట వింటే నైతిక విలువలు అలవాటవుతాయి
- విద్యార్థులు వృద్ధిలోకి వస్తే సంతోషపడే వ్యక్తి గురువు
- 'విలువల విద్యాసదస్సు'లో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దిశానిర్దేశం





విజయవాడ (చైతన్యరథం): సమాజాన్ని ఉద్ధరించడానికి విద్య ఉపయోగపడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సోమవారం నిర్వహించిన 'విలువల విద్యాసదస్సు'లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. విలువల విద్య గురించి ప్రవచిస్తూ నాకు ఈ కర్తవ్యాన్ని అప్పగించినప్పుడూ సీఎం చంద్రబాబు నాతో ఒక మాట అన్నారు. నైతికత అనేది కుటుంబంలో ప్రారంభం కావాలన్నారు. తల్లి మాట వినడం, తండ్రి మాట వినడం, అన్నదమ్ములను ప్రేమించడం ప్రారంభమైతే.. సమాజాన్ని ప్రేమించడం తనంత తానుగా అలవాటవుతుంది. ఇవాళ కుటుంబాల్లో విలువలు తగ్గిపోతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, అవగాహన తగ్గిపోతోంది. కాబట్టి మీరు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగాలు చేసినా, ఆధ్యాత్మిక ప్రవచనాలు చేసినా కుటుంబ విలువలను దృష్టిలో పెట్టుకుని కుటుంబ విలువలు పెరగడానికి దోహదపడే విధంగా మీ ప్రవచనాలు, ప్రసంగాలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించినట్టు చాగంటి తెలిపారు.

## కుటుంబం.. భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం

ఇది ప్రభుత్వ పక్షాన జరుగుతున్న మొదటి సమ్మేళనం కాబట్టి నాకు ఎవరు ఈ కర్తవ్యాన్ని అప్పజెప్పారో వారి చేసిన సూచనతోటే నా ప్రసంగాన్ని ప్రారంభించాలనుకున్నాను. కుటుంబం అనేది భగవంతుడు మనకు ఇచ్చిన గొప్ప వరం. తల్లి కడుపున పుడతాం. నిజానికి ఈ తల్లి కడుపున పుట్టాలి అని ఎవరూ నిర్ణయించుకోరు. తల్లి కడుపులో 9 నెలలు పెరుగుతాం. కంటికి రెప్పలా తల్లి తన పిల్లలను కాపాడుకుంటుంది. తండ్రి గొప్ప ధనవంతుడు కావొచ్చు, గొప్ప అధికారి కావొచ్చు.. కానీ పుట్టినటువంటి పసిబిడ్డ ఆకలితో ఏడుస్తుంటే.. ఆ పసిబిడ్డకు పాలు పట్టగలిగే శక్తి అమ్మకు మాత్రమే ఉంటుంది. బిడ్డను రక్షించుకోవాలనే తాపత్రయం, తిరుగులేని ప్రేమ తల్లికి మాత్రమే ఉంటుంది. అది కేవలం మనిషిలోనే కాదు.. ప్రతి ప్రాణిలో ఉంటుంది. స్త్రీ ప్రాణి ఎక్కడున్నా బిడ్డలను కడుపులో పెంచుకోవడం, కడుపును గర్భాలయం చేయడం, కన్నబిడ్డలకు పాలిచ్చి పెద్దచేస్తుంది. అంత ప్రేమతో స్త్రీ చేసే త్యాగం లేకపోతే సమాజం లేదు. శంకరాచార్యుల వారు అమ్మ మీద మాత్రమే ఐదు శ్లోకాలు చెప్పారు. అమ్మలాంటి ప్రాణి లోకంలో లేదని చాగంటి అన్నారు.

## అమ్మను గౌరవించడం నేర్చుకోవాలి

అమ్మ అంటే ప్రేమైక మూర్తి. అమ్మలాంటి వ్యక్తి జీవితంలో ఇక దొరకదు. జీవితంలో అన్నిటికన్నా పెద్ద నేరం ఏమిటంటే.. అమ్మకు చెప్పలేము అనుకునే పని మనం చేయడమే. ఏం పని మనం చేస్తామో ఆ పని అమ్మకు చెప్పగలగాలి. అమ్మకు చెప్పలేని పని జీవితంలో మీరు ఎప్పుడూ చేయకూడదు. భగవంతుడు ఎంతో అమ్మ కూడా అంతే. మహాత్ముల జీవిత చరిత్ర ఎవరిది పరిశీలించినా అమ్మకు నమస్కారం చేయకుండా, అమ్మ గొప్పతనం చెప్పకుండా ఎవరూ లేరు. ప్రకాశం పంతులు, ఏపీజే అబ్దుల్ కలాం, ప్రధాని నరేంద్ర మోదీ అమ్మ గొప్పదనం గురించి చెప్పారు. ఈ జాతి మొదటి లక్షణం అమ్మను గౌరవించడం. మాతృదేవో భవ. అందరూ అమ్మను గౌరవించడం నేర్చుకోవాలి, అమ్మకు నమస్కారం చేయాలి. పాఠశాలకు వచ్చేప్పుడు తప్పనిసరిగా అమ్మకు నమస్కారం చేయాలని చాగంటి ఉద్బోధించారు.

మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి మాతృమూర్తి అమ్మణ్ణమ్మ కష్టపడి పనిచేయాలని ఆయనకు చెప్పారు. కష్టపడినవారు జీవితంలో వెనుతిరిగి చూడరు, కష్టపడటం నేర్చుకోవాలని చంద్రబాబుకి చెప్పారు. కష్టపడటం గురించి మా అమ్మ చెప్పిన కథ నా జీవితానికి దిశానిర్దేశం చేసిందని చంద్రబాబు చెప్పారు. కష్టపడటం మా అమ్మ దగ్గరి నుంచి నేర్చుకున్నానని చంద్రబాబు రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. మీరు ఏది చేసినా మీ అమ్మకు చెప్పగలగాలి. అమ్మకు చెప్పలేని పని చేయవద్దు. మీరు ఒకవేళ తప్పుచేస్తే క్షమించడానికి సిద్ధంగా ఉండే మొదటివ్యక్తి ఎవరన్నా ఉన్నారంటే ప్రపంచంలో అది అమ్మ మాత్రమే. కుటుంబం దగ్గరే నైతిక విలువలు మొదలవుతాయని చాగంటి అన్నారు.

## తల్లిదండ్రుల మాట వింటే..

తల్లి ఎంత గొప్పదో తండ్రి కూడా అంతే గొప్పవాడు. జీవితాంతం దైవంతో సమానంగా చూడాలి. భగవంతుడే తండ్రి రూపంలో ఉన్నాడు. మన కంటికి కనపడని భగవంతుడు తండ్రి రూపంలో ఉన్నాడు. బిడ్డలు వృద్ధిలోకి రావాలని అహరహం కోరుకునే వ్యక్తి తండ్రి. పిల్లల కోసం ఏ త్యాగం చేయడానికైనా తండ్రి సిద్ధంగా ఉంటాడు. అమెరికా అధ్యక్షులుగా పనిచేసిన అబ్రహం లింకన్, ప్రసిద్ధ గాయని లతా మంగేష్కర్ తండ్రి గొప్పదనం గురించి ఎన్నో సందర్భాల్లో చెప్పారు. తండ్రి మాటను పెడచెవిన పెట్టవద్దు. తల్లిదండ్రుల మాట వినడం నేర్చుకుంటే మీకు నైతిక విలువలు చాలా అలవాటవుతాయి. తోబుట్టువులను ప్రేమించాలి. తన సోదరుడి గురించి ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఎన్నో సందర్భాల్లో చెప్పారు. తల్లి, తండ్రి, గురువు ఎంత గొప్పవారో తోడబుట్టిన వారు అంత గొప్పవారు. అక్కరకు వస్తారు. వారిని ప్రేమించాలి, గౌరవించాలి. పెద్దలను, గురువులను గౌరవించాలి. తరగతి గది కేవలం పాఠాలు చదువుకోవడానికే కాదు. సమాజాన్ని ఉద్ధరించడానికి విద్య ఉపయోగపడాలి. తల్లి, తండ్రి తర్వాత మన మంచి కోసం అంత తపనపడే వ్యక్తి గురువు ఒక్కరే. విద్యార్థులు వృద్ధిలోకి వస్తే సంతోషపడే వ్యక్తి గురువు అని విద్యార్థులకు చాగంటి కోటేశ్వరరావు దిశానిర్దేశం చేశారు.










చైతన్యరథం

# 'విలువల విద్యాసదస్సు'లో..

# ఆద్యంతం పండుగ వాతావరణం







- పెద్దఎత్తున పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన మంత్రి లోకేష్, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు
- చాగంటికి ఘనంగా సత్కారం

విజయవాడ (చైతన్యరథం): విద్యాశాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన 'విలువల విద్యాసదస్సు' ఆద్యంతం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, ప్రవచన వాచస్పతి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ముందుగా తుమ్మలపల్లి కళాక్షేత్రానికి చేరుకున్న మంత్రి లోకేష్, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు కాళ్లకు నమస్కారం చేసి పెద్దలు, గురువుల పట్ల తన గౌరవ భావాన్ని మంత్రి లోకేష్ చాటుకున్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పండితులతో అతిథులకు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

### చాగంటికి ఘనంగా సత్కారం

"విలువల విద్యాసదస్సు"లో చాగంటి ప్రవచనం అనంతరం విద్యార్థుల ప్రశ్నలకు మంత్రి లోకేష్, చాగంటి సమాధానాలు ఇచ్చారు. అనంతరం చాగంటి కోటేశ్వరరావు ను మంత్రి లోకేష్, సభాధ్యక్షులు, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు ప్రత్యేక జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో పెద్దఎత్తున విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.









## మహిళల ప్రతిభ దేశానికి గర్వకారణం

### - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి (చైతన్యరథం): వరుసగా రెండోసారి కబడ్డీ ప్రపంచకప్ టైటిల్ దక్కించుకున్న భారత మహిళల జట్టుకు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందనలు తెలిపారు. క్రీడారంగంలో మహిళలు కనబరుస్తున్న ప్రతిభ దేశ మహిళలకు గర్వకారణంగా నిలుస్తోందన్నారు. మొన్న క్రికెట్ వన్డే వరల్డ్ కప్, నిన్న అంధుల క్రికెట్ టీ 20 వరల్డ్ కప్, నేడు కబడ్డీ ప్రపంచ కప్.. వరుస విజయాలతో భారత మహిళలు స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటుతున్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి రంగంలో మహిళల దూసుకుపోతున్నారు. భారత మహిళలు భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించాలని మంత్రి మండిపల్లి ఆకాంక్షించారు.



### దేశ ఖ్యాతిని ఇనుమడింపచేశారు

#### - మంత్రి అనగాని సత్యప్రసాద్

వరుసగా రెండోసారి మహిళల కబడ్డీ ప్రపంచ విజేతగా నిలిచిన భారత జట్టుకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఢాకాలో జరిగిన ఫైనల్లో చైనీస్ తైపీ జట్టును 35-28 పాయింట్ల తేడాతో ఓడించిన భారత మహిళల కబడ్డీ జట్టు దేశ ఖ్యాతిని ఇనుమడించడమే కాదు, వర్ధమాన క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపిందన్నారు. సరైన ప్రోత్సాహాన్నిస్తే అమ్మాయిలు ఏ రంగంలోనైనా జగజ్జేతలుగా నిలుస్తారనేందుకు ఈ విజయమే నిదర్శనం.. భారత మహిళల కబడ్డీ జట్టు సభ్యులందరికీ పేరుపేరునా అభినందనలు తెలుపుతున్నానన్నారు.






### దేశానికి స్ఫూర్తిదాయకం

#### - మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

భారత మహిళల కబడ్డీ టీమ్ ప్రపంచ కప్ సాధించడం పట్ల ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రెండోసారి విశ్వ విజేతగా నిలిచిన భారత్ మహిళా కబడ్డీ టీమ్‌కు అభినందనలు తెలిపారు. నేడు ప్రతి రంగంలో పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్న తీరు.. దేశంలో మహిళా సాధికారతకు నిదర్శనం అన్నారు. మహిళలకు సరైన అవకాశాలు కల్పిస్తే.. ప్రపంచ ఛాంపియన్ లుగా నిలుస్తారనేదానికి ఈ గెలుపు ప్రత్యక్ష నిదర్శనం. భారతీయ మహిళా క్రీడాకారిణులు వరుసగా సాధిస్తున్న విజయాలు.. దేశంలోని చిన్నారులు, యువత, మహిళలకు ఆదర్శప్రాయం అన్నారు.



# అన్నదాత అభివృద్ధికి పంచసూత్రాలు

- నీటి భద్రత, ప్రకృతి సేద్యం, టెక్నాలజీ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ సహాయం
- ఈ పంచ సూత్రాలతో రైతును రాజుగా చేస్తాం
- ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలి
- ఆర్థిక ఇబ్బందులున్నా.. ఆగని రైతు సంక్షేమం
- సీఎం చంద్రబాబు విజన్ వల్లే పదేళ్లుగా కృష్ణా డెల్టాకు పుష్కలంగా నీరు
- రైతన్నా.. మీకోసం కార్యక్రమం ప్రారంభోత్సవంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు



ఘంటశాల/కృష్ణాజిల్లా (చైతన్యరథం): రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పటిష్టమైన పంచసూత్ర ప్రణాళికతో ముందుకు వెళుతోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సోమవారం కృష్ణాజిల్లా, ఆవనిగడ్డ నియోజకవర్గంలోని ఘంటశాల గ్రామంలో 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే డా.మండలి బుద్ధప్రసాద్‌తో కలసి మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఘంటశాల గ్రామంలో రైతులకు పంచసూత్ర ప్రణాళిక ఉద్దేశాన్ని, ఉపయోగాలను మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ముఖ్యంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టామన్నారు.

వ్యవసాయ రంగంలో పెనుమార్పులు తీసుకురావడం ద్వారా రైతుల సాగును లాభసాటి చేయటంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి 29 వరకూ "రైతన్నా మీకోసం" పేరుతో కార్యక్రమాలు చేపడతున్నామని, డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు నిర్వహిస్తామని తెలిపారు. ఎప్పుడు ఏ కష్టం వచ్చినా రైతు నిలబడేలా, వ్యవసాయం కొనసాగించేలా ఒక వ్యవస్థ ఉండాలి.. రైతుకి భరోసా ఇవ్వగల శాశ్వత పరిష్కారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకు వస్తున్నారు. అదే 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందాలి

రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందటమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా ఉండటంతో, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. రైతు బలపడితేనే గ్రామం బలపడుతుంది. గ్రామం బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది. అందుకే ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని తెలిపారు. రైతు ఆదాయం పెంపు, పెట్టుబడి వ్యయాల తగ్గింపు, పంటలకు గిట్టుబాటు ధర, ప్రకృతి విపత్తుల్లో రక్షణ, మార్కెట్ స్థిరీకరణ, శిక్షణ, సాంకేతిక మార్గదర్శకత వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం వేగంగా అమలు చేస్తున్నట్టు మంత్రి వివరించారు. అందుబాటు లోన్లు, పంట బీమా, నీటి వనరుల మెరుగుదల, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం, రైతు సేవా కేంద్రాల బలోపేతం వంటి చర్యలు.. రైతు కుటుంబాల అభివృద్ధి వైపు స్పష్టమైన అడుగులని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు స్వయం సమృద్ధి సాధించే పరిస్థితులను క్రమబద్ధంగా తీసుకువస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## ప్రతి రైతు ఇంటికి పంచసూత్రాల ప్రచారం

పంచసూత్రాలను ప్రతి రైతు ఇంటికి వెళ్లి, కనీసం 20 నిమిషాల పాటు వివరించేందుకు ఈ భారీ కార్యక్రమం చేపట్టామని మంత్రి వెల్లడించారు. ఈ పంచసూత్రాలు ఏమిటి.. రైతుకి ఎలా మేలు జరుగుతుంది.. భవిష్యత్తులో ఎలా స్థిర ఆదాయం వస్తుంది.. ఏ ఇబ్బందులు లేకుండా వ్యవసాయం ఎలా ముందుకు సాగుతుంది.. అనే విషయాలు ప్రతి రైతుకు స్పష్టంగా చెప్పడం తమ లక్ష్యమని తెలిపారు. నీటి పారుదల, రైతు అభివృద్ధికి మొదటి అస్త్రం. వ్యవసాయం చేయాలంటే ముందుగా నీరు అవసరం. నీరు లేకపోతే రైతుకు కష్టమే. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు సాగు నీటి రంగాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. సీఎం చంద్రబాబు ముందుచూపు వల్లే పదేళ్లుగా కృష్ణా డెల్టాకు పుష్కలంగా నీరందుతోందన్నారు. నందమూరి తారక రామారావు, సీఎం చంద్రబాబుల హయాంలో నీటిప్రాజెక్టుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని, వారి కృషి వల్లనే అనేక ప్రాజెక్టులు పూర్తయ్యాయని, మిగిలినవన్నీ వేగంగా సాగుతున్నాయని, రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడమే ప్రభుత్వలక్ష్యం అన్నారు. పంటలు పండించేటప్పుడు డిమాండ్ ఆలోచించ కుండా పక్క రైతులను అనుసరించటం, గత సంవత్సరం ధర వచ్చిన పంటను మళ్లీ సాగు చేయటం వల్ల నష్టం వస్తోందని మంత్రి చెప్పారు. ప్రజల ఆహార అలవాట్లు పూర్తిగా మారాయన్నారు. రాగులు, సజ్జలు, జొన్నలు మళ్లీ డిమాండ్ పెరుగుతున్న ఆరోగ్యకర ధాన్యాలని, ఈ మార్పును రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతన్నా.. మీకోసం కార్యక్రమాలను రైతు సేవా కేంద్రాల సిబ్బంది ముందుండి నడిపించాలి, ప్రతి రైతు సేవా కేంద్రంలో కార్యాచరణ ప్రణాళిక అమలుచేయాలని మంత్రి ఆదేశించారు.

## యాంత్రీకరణ తప్పనిసరి

వ్యవసాయంలో కూలీల ఖర్చులు పెరుగుతున్నాయని, అందుకే యాంత్రీకరణ తప్పనిసరి అని మంత్రి తెలిపారు. ఒకప్పుడు ట్రాక్టర్ కనిపించినా ఆశ్చర్యపోయేవాళ్లం, ఇప్పుడు ప్రతి గ్రామంలో యాంత్రీకరణే ఆధారం. కోత నుండి మోత వరకు యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతు సేవా కేంద్రాలలో అన్ని యాంత్రీకరణ పరికరాలు అందుబాటులో ఉంచేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని, రైతులు వీటిని వినియోగిస్తేనే లాభాలు ఎక్కువగా వస్తాయన్నారు. డ్రోన్ల ద్వారా మందు పిచికారీ చేయడమే కాకుండా, భవిష్యత్తులో డ్రోన్ ద్వారా ఏ ఎకరాలో ఏ వ్యాధి వచ్చిందో గుర్తించి, అదే ప్రాంతంలో అవసరమైన మందును మాత్రమే పిచికారీ చేసేలా శాస్త్రవేత్తలు కృషిచేస్తున్నారని, ఇది రైతు ఖర్చులు తగ్గించి, దిగుబడిని పెంచే విధానం అన్నారు. పంట పండిస్తే సరిపోదు. స్థానికంగా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఉంటేనే రైతుకి లాభం వస్తుందని మంత్రి చెప్పారు.

## రాజకీయ దురుద్దేశంతోనే జగన్ విమర్శలు

రైతన్నా మీకోసం కార్యక్రమం రైతులను రోడ్డు మీద పడేస్తుందని పులివెందుల ఎమ్మెల్యే జగన్ అనడం సిగ్గుచేటని మంత్రి మండిపడ్డారు. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి వ్యవసాయాన్ని గాలికి వదిలేసిన వ్యక్తి ఈ రోజు కూటమి ప్రభుత్వంపై అర్థంలేని మాటలు మాట్లాడటం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని రంగాలను ఛిన్నాభిన్నం చేసిన జగన్ అభివృద్ధి గురించి ప్రశ్నించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా రైతుపై భారం మోపలేదని, 18 మాసాల్లో రైతు పక్షాన అనేక కార్యక్రమాలు చేపట్టినా కూడా జగన్ కళ్లకు కనపడటం లేదా అని ప్రశ్నించారు. అధిక దిగుబడులు వచ్చినా ధరలు రాక రైతులకి ఎదురైన ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. బడ్జెట్‌లో రూ.300 కోట్లు పెట్టినా, అవసరాన్ని బట్టి దాదాపు రూ.1000 కోట్లు ఖర్చు చేసి రైతు పంటలు కొనుగోలు చేశామన్న విషయాన్ని జగన్ గుర్తించాలన్నారు. వ్యవసాయశాఖ అభివృద్ధిపై జగన్ బహిరంగ చర్చకు రావాలని, లేదా అసెంబ్లీకి వస్తే చర్చించుకుందామని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.

ఈ కార్యక్రమంలో ఆవనిగడ్డ ఎమ్మెల్యే డా. మండలి బుద్ధప్రసాద్, వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటర్ బీ.రాజశేఖర్ (ఎక్స్ అఫీషియో), వ్యవసాయ శాఖ కమిషనర్ మంజీర్ జిలానీ సామూన్, కృష్ణా జిల్లా జేసీ ఎం. నవీన్, ఆర్టీస్ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, ఆంగ్రూ ప్రతినిధులు డా.శివన్నారాయణ, డా. దుర్గా ప్రసాద్, విజ్ఞాన్ కృషి కేంద్ర సీనియర్ సైంటిస్ట్ డా.డి. సుధారాణి, ఘంటశాల గ్రామస్తులు, కూటమి ప్రభుత్వ శ్రేణులు పాల్గొన్నారు.





# రైతన్న సేవలో కూటమి ప్రభుత్వం

- వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తుంది
- అర్హులైన ప్రతి ఒక్కరికీ అన్నదాత సుఖీభవ
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి (చైతన్యరథం): వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులకు వ్యవసాయం లాభసా టిగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. సంతమాగులూరు మండలం కొమ్మలపాడు గ్రామంలో సోమవారం నిర్వహించిన రైతన్న సేవలో మన ప్రభుత్వం కార్యక్ర మంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఇందులో భాగంగా అద్దంకి నియోజకవర్గంలోని రైతులతో సమావేశం అయ్యారు. అన్నదాత సుఖీభవ పథకం నిధులు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించా రు. అర్హులైన ప్రతీ రైతుకు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయాలని ఆదేశించారు.

### విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ..కమ్యూనిటీ హాలు ప్రారంభం

అద్దంకి మండలం నాగులపాడులో నిర్వహించిన వివిధ అభివృ ద్ధి కార్యక్రమాల్లో మంత్రి గొట్టిపాట పాల్గొన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 37 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. NREDCAP, Ass ist అనే సంస్థల సహకారంతో ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం నాగులపాడు గ్రామంలో రూ.30 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు.



# మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం

- గత ఐదేళ్లు రోడ్ల నిర్మాణాన్ని గాలికి వదిలేశారు
- వైసీపీ నిర్లక్ష్యంతో వందలాది మంది ప్రాణాలొదిలారు
- అభివృద్ధి సంక్షేమం ఉపాధి కల్పన దిశగా అడుగులేస్తున్నాం
- గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర
- మచిలీపట్నంలో రోడ్ల పనులకు శంకుస్థాపన



మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యమిస్తోందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొ న్నారు. ఈ మేరకు మచిలీపట్నం సుల్తానగరం నుంచి ఎస్.ఎన్.గొల్లపాలెం వరకు, ఘంటలమ్మపాలెంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గత ఐదేళ్లు ప్రజలు ఎలా పోయి నా మాకెందుకు అన్నట్లు పాలన సాగిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన రోజు నుంచి ప్రజల ఆశయాలకు అనుగుణంగా నడచుకుంటున్నామన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా గుంతలు లేని రోడ్లు సాకారం చేసే దిశగా అడుగులు వేశాం. మచిలీపట్నం నియోజకవర్గంలో సుమారు రూ.50 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణాలు చేపట్టాం. మరిన్ని పనులకు ప్రతిపా దనలు సిద్ధం చేస్తున్నామన్నారు. మన నియోజకవర్గంలో రూ.5.17 కోట్ల నాబార్డు నిధులతో నాలుగు రోడ్లు, రూ.41 కోట్ల పీఎంజేవై నిధులతో ఐదు రోడ్లు ఏర్పాటు చేసుకుంటు న్నాం. గతంలో రోడ్లు ఎలా ఉన్నాయో, ఇప్పుడు ఎలా చేశామో చూడండి. రూ.75 లక్షల నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తు న్నాం. రోడ్ల నిర్మాణం ప్రభుత్వ బాధ్యత, కానీ వాటిని కాపాడు కోవాల్సింది ప్రజలే అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో దమ్ము చక్రాల ట్రాక్టర్ల కారణంగానే ఎక్కువగా రోడ్లు దెబ్బతింటున్నాయ న్నారు. విద్యుత్ స్తంభాలు కూడా కొత్తవి ఏర్పాటు చేయబోతు న్నాం. ఉపాధి హామీ నిధులతో మురుగు నీటి కాలువల నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటున్నాం. అదే సమయంలో ప్రతి ఇంటికి మంచినీటి సదుపాయం కల్పించేలా జల్ జీవన్ మిషన్ నిధులను సద్వినియోగం చేసుకుంటాం. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఇళ్ల పట్టాల పేరుతో గత ఐదు సంవత్సరాలు దగా చేశారు. ఇళ్లు నిర్మించకుండా అవస్థలకు గురి చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేడు ప్రతి ఒక్క పేదకూ సొంతింటి కలను సాకారం చేసేలా గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం కేటాయిస్తాం. రాష్ట్ర అభి వృద్ధితో పాటు సంక్షేమానికీ అధిక ప్రాధాన్యమిస్తున్నాం.

ప్రభుత్వ ఆదాయం పెంచాలి. దాన్ని ప్రజలకు పంచాలనేదే కూటమి లక్ష్యం. విశాఖ పెట్టుబడిదారుల సదస్సులో ఏకంగా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయి. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్త లక్ష్యంతో పెట్టుబడులనుఆకర్షిస్తున్నాం. బందరులో రూ.6 వేల కోట్లతో షిప్ బిల్డింగ్ ఏర్పాటుకు గోవా షిపింగ్ కంపెనీ ముందుకొచ్చింది. రూ.40 కోట్లతో చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయ బోతున్నాం. విజయవాడ - మచిలీపట్నం ఆరు లైన్ల రోడ్డు ఏర్పాటు చేయబోతున్నాం. బందరు పోర్టు నుంచి హైదరాబాద్‌కు 12 లైన్ల రహదారి కావాలని ప్రధాన మంత్రికి తెలంగాణ సీఎం కోరారు. అన్నీ సరిగ్గా జరిగితే బందరును గేట్ వే ఆఫ్ అమరా వతిగా మారుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కుంచె నాని, గొర్రెపాటి గోపీచంద్, కాగిత వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సమగ్ర గృహ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

- ఆవాస్ యాప్ ద్వారా పారదర్శకంగా దరఖాస్తుల స్వీకరణ
- జగన్ పెండింగ్‌లో పెట్టిన ఇళ్ల పూర్తికి చర్యలు చేపట్టాం
- ఆయన 25 లక్షల ఇళ్లు కట్టిస్తానని ప్యాలెస్‌లు కట్టుకున్నాడు
- తాము 3 లక్షల ఇళ్లను పూర్తి చేసి తాళాలు ఇచ్చాం
- మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ పీతల సుజాత



మంగళగిరి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమంగా సొంతవారికే ఇళ్ల కేటాయింపులు చేస్తే ఇప్పుడు ఎటువంటి అక్రమాలు, అవినీతి లేకుండా అత్యంత పారదర్శకంగా ఆవాస్ం యాప్ ద్వారా నూతన ఇళ్లకు దరఖాస్తులు, కేటాయింపులు జరు గుతున్నాయని మాజీ మంత్రి, ఏపీ మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ పీతల సుజాత అన్నారు. సోమవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన సుజాత గ్రామీణ ప్రాంతాల్లో నూతన గృహాల కోసం దరఖాస్తులు సమయం మరో 6 రోజులో ఉన్నందున అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదల సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో కేంద్ర-రాష్ట్ర కూటమి ప్రభుత్వం కలిసి పీఎంఏవై-ఎన్టీఆర్ హౌసింగ్ పథకం అమలు చేస్తోంది. పేదల స్వప్నాలను సాకారం చేయడానికి కూటమి ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటుందని తెలియజేయడం చాలా సంతోషంగా ఉంది. 2029 నాటికి ప్రతి పేదవారికి సొంత ఇల్లు ఉండాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రభుత్వ సేవలు ప్రజల ఇళ్లకే చేరాలనే ఉద్దేశంతో, మధ్యవర్తుల అవినీతికి తావు లేకుండా ఆవాస్ం యాప్ ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు ఇంట్లో నుంచే మొబైల్‌లో ఇళ్లు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. అత్యంత పారదర్శకంగా ఈ యాప్ ద్వారా కేటాయింపులు ఉంటాయి. ఎవరు మధ్యవర్తిత్వం, అవినీతి, అక్రమాలకు తావులేకుండా పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. ఈ విధంగా ఆవాస్ం యాప్ ప్రజలు పారదర్శకంగా సేవలు అందిస్తుంది. ఇప్పటివరకు 3.47 లక్షల మంది పేదవాళ్లు ఇళ్లు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ యాప్‌కు ప్రజల వద్ద నుండి మంచి స్పందన వస్తుంది" అని హర్షం వ్యక్తం చేశారు.

### *పేదల సొంతింటి కలను ఛిద్రం చేసిన జగన్*

పేదవాళ్లు సౌకర్యవంతమైన ఇంటిలో జీవించేందుకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు భూములను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సొంత స్థలం ఉన్నా ఇల్లు కట్టుకోలేని వారికి రూ.2.50 లక్షల ఆర్థికసాయాన్ని ప్రభుత్వం అందిస్తుంది. అందులో కేంద్రం వాటా రూ.1.50 లక్షలు కాగా రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.1 లక్ష. 2014-19 మధ్య కూడా ఇదే రీతిలో కేంద్ర ఆర్థిక సాయానికి తోడు గ్రామీణ ప్రాంతాల్లోని లబ్ధిదారుడికి రూ.50 వేలు, పట్టణ ప్రాంతాల్లోని లబ్ధిదారుడికి రూ.1 లక్ష అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున సాయం అందించేది. కానీ జగన్‌రెడ్డి మాత్రం కేంద్రం సాయం తప్పించి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్క రూపాయి కూడా పేదల ఇళ్లపై ఖర్చు పెట్టలేదని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో వదిలేసిన పెండింగ్ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడం మా ప్రభుత్వం బాధ్యత. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం ఏర్పడిన మొదటి కాబినెట్ భేటీలోనే ఇళ్ల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుంది. అత్యంత వేగంగా పేదల ఇళ్ల నిర్మాణాలు సాగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి వల్ల కేవలం 17 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదల సొంతింటి కలను సాకారం చేశాం. పేదల సంక్షేమం, సమగ్ర గృహనిర్మాణం, యువత భవిష్యత్తు, రాష్ట్ర వేగవంతమైన అభివృద్ధి.. ఇవే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలు. ఇది వైసీపీ ప్రభుత్వంలోని దారుణ వైఖరికి పూర్తి భిన్నం. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన తొలి పని ప్రజావేదిక కూల్చడం. పేదల సంక్షేమం కాదు, ప్రతీకార రాజకీయాలు, విలాసవంతమైన ప్యాలెస్‌ల నిర్మాణమే మొట్ట మొదటి అజెండాగా పెట్టుకుని విధ్వంస రాజకీ యాలకు తెరలేపాడు. పేదలకు ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి ఒక్క శాతం కూడా నెరవేర్చలేదు. 5 దేశాల్లో ప్యాలెస్‌లు కట్టుకున్నాడు తప్పించి పేదల ఇళ్ల నిర్మాణాలపై శ్రద్ధే పెట్టలేదు. కనీసం 2014-19 టీడీపీ హయాంలో కట్టిన ఇళ్లకు కూడా తాళాలు ఇవ్వకుండా అడ్డుకున్నారు. కేంద్రం ఇళ్లు ఇస్తామని చెప్పినా "మాకు వద్దు" అని తిరస్కరించి పేదలను అడుగడుగునా మోసం చేశారు. పేదలకు ఇళ్ల పేరుతో ఇసుక మాఫియా, ఓటీఎస్ దందాలు, వాలంటీర్ల దౌర్జన్యం, పేదల బెదిరింపుల్లో ఆసక్తి చూపారు. కానీ నేడు అవినీతి, అక్రమాలు, కక్ష రాజకీయాలు ఏమీ లేవు. పూర్తిగా పారదర్శకమైన వ్యవస్థలోనే ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. పేదవారి సొంతింటి కలను నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం ఒక లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ప్రతి పేద కుటుంబం సంతోషంగా కుటుంబంతో సొంతింటిలో జీవించాలన్నది ప్రభుత్వ సంకల్పం. ప్రజలందరూ పీఎంఏవై 2.0-ఎన్టీఆర్ హౌసింగ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆరోగ్యాంధ్ర సాకారానికి ఉన్నత స్థాయి కమిటీ

- 10 మంది అంతర్జాతీయ నిపుణుల నియామకం
- వైద్య మంత్రి ప్రతిపాదనకు సీఎం ఆమోదం
- సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనే లక్ష్యం
- డిసెంబరులో సీఎం అధ్యక్షతన మొదటి సమావేశం

అమరావతి (చైతన్యరథం): బహుముఖ వ్యూహాలతో ఆరో గ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా జరుగుతున్న ప్రయత్నాలను సమీక్షించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం 10 మంది ప్రముఖ అంతర్జాతీయ నిపుణులతో ఉన్నతస్థాయి సలహా మండలిని నియమించింది. ఈ మేరకు తగు చర్యల అనంతరం వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆమో దించారు. రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ లక్ష్యంగా 2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు ముఖ్యమంత్రి విజన్ డాక్యుమెంట్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ దిశగా ఇప్పటికే ప్రయత్నాలు మొదలయ్యాయి. అత్యధికంగా ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్న 10 వ్యాధులకు సంబంధించి ఒక్కో వ్యాధికి అడ్వయిజరీ గ్రూపు ఏర్పాటు చేశారు. వ్యాధుల వారీగా ప్రణాళికలను రూపొందించి ఆయా వ్యాధుల భారాన్ని తగ్గించడానికి కృషి జరుగుతోంది. ఆధునిక సాంకేతికతో మెరు గైన వైద్య సేవలు అందించడానికి గేట్స్ ఫౌండేషన్, టాటా ఎండీ, ఐఐటీ చెన్నై, స్వస్తి వంటి సంస్థల భాగస్వామ్యంతో పలు ప్రణాళికలు అమలవుతున్నాయి. వీటితో పాటు పలు ఇతర కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత ఆరోగ్య పథకాలు నడుస్తున్నాయి. ఈ ప్రణాళికల అమలు, ఫలితాలను సమీక్షిస్తూ ఆరోగ్యాంధ్ర సాధన దిశగా ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చడానికి 10 మందితో కూడిన ఉన్నతస్థాయి నిపుణుల సలహా మండలి ఏర్పాటుకు ముఖ్యమంత్రి అంగీకరించారు.

***నిపుణుల సలహా మండలి బాధ్యతలు***

ప్రపంచ వ్యాప్త విధానాలు మరియు అనుభవాలు, సాంకేతిక నైపుణ్యం, వ్యూహ రచనల మేళవింపుతో రాష్ట్రాన్ని ఆరోగ్య రంగంలో అగ్ర స్థానంలో నిలపడానికి సలహా మండలి చేపట్టా ల్సిన బాధ్యతలను ప్రభుత్వం ఈ కింది విధంగా స్పష్టంగా పేర్కొంది:

1) స్వర్ణాంధ్ర విజన్-2047 మేరకు రాష్ట్ర ప్రజలకు పూర్తి ఆరోగ్యం మరియు ఆహ్లాదం కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక రూపకల్పన
2) మాతాశిశు ఆరోగ్య పరిరక్షణ, అసంక్రమిక (ఎన్సీడీ) వ్యాధుల నిర్మూలనకు అవసరమైన సృజనాత్మకత(ఇన్నొవేషన్)తో కూడిన, విస్తృత స్థాయిలో అమలు చేయగలిగిన మార్గాలను సూచించడం
3) వివిధ పథకాల పటిష్ట సమన్వయం కోసం సాంకేతికత ఆధారంగా లక్ష్యంగా చేపట్టాల్సిన చర్యలను సూచించడం
4) రాష్ట్రాన్ని జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ హెల్త్ హబ్‌గా రూపొందించడం



**వచ్చే నెలలో మొదటి సమావేశం**

డిసెంబరు మధ్యలో ఈ ఉన్నత స్థాయి అంతర్జాతీయ నిపు ణుల సలహా మండలి మొదటి సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో జరుగనుంది. ఈ సమావేశంలో ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యానికి సంబంధించి వివిధ అంశాలపై విస్తృత చర్చలు జరుగుతాయి. సలహా మండలి ఏడాదిలో కనీ సం రెండు సార్లు సమావేశం కావాల్సి ఉంటుంది. అవసరాల మేరకు అదనపు సమావేశాలు నిర్వహించుకోవచ్చు.

***సలహా మండలి సభ్యులు వీరే***

1. సర్ పీటర్ పయట్, యూఎన్ ఎయిడ్స్ వ్యవస్థాపక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
2. డాక్టర్ సౌమ్య స్వామినాధన్, డబ్ల్యూహెచ్‌వో మాజీ ప్రధాన శాస్త్రవేత్త
3. ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టేవ్, డీన్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, సింగపూర్ విశ్వవిద్యాలయం
4. డాక్టర్ గగన్‌దీప్ ఖాన్, డైరెక్టర్, బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్
5. డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, చైర్మన్, ఏఐజీ హాస్పిటల్, హైదరాబాద్
6. ప్రొఫెసర్ మార్గరెట్ ఎలిజిబెత్ క్రుక్, హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్
7. డాక్టర్ నిఖిల్ టాండన్, ప్రొఫెసర్ ఎయిమ్స్ న్యూఢిల్లీ
8. రిజ్వాన్ కొయిట, చైర్మన్ నేషన్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పటల్స్(ఎన్ఏబీహెచ్)
9. శ్రీకాంత్ నాదముని, ఖోస్ల ల్యాబ్స్ వ్యవస్థాపకులు
10. మిస్ ఆర్తి అహుజా, ఐఏఎస్, కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి

## 5000 మినీ కేంద్రాలు అంగన్వాడీలుగా మార్పు

- పార్వతీపురంలో 217 మందికి టీచర్లుగా పదోన్నతి
- స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



పార్వతీపురం (చైతన్యరథం): రాష్ట్రంలో 5000 మినీ కేంద్రాలను అంగన్వాడీల కేంద్రాలుగా చేస్తున్నట్లు స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 217 మందికి అంగ న్వాడీ టీచర్లుగా పదోన్నతి కల్పించినట్లు తెలిపారు. సోమవారం జిల్లాలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మంత్రి కలిసి అంగన్వాడీల కళ్లల్లో ఆనందం నింపిన సీఎం చంద్ర బాబు, మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన అందరూ కృషి చేయాలని మంత్రి తెలిపారు. పిల్లల పోషణ, ఆరోగ్యం, ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్ సేవలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ సేవలను మరింత విస్తృతం చేయాలని కీలక నిర్ణయం తీసుకు న్నట్లు తెలిపారు. ఒకప్పుడు రూ.250 మాత్రమే ఉన్న అంగన్వాడీ టీచర్ల వేతనం..మూడు సార్లు పెంచి రూ.11,500 చేసి..గ్రాట్యుటీ కూడా ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని తెలిపారు. చిన్నారులకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. అంగనవాడీ కేంద్రాలను పిల్లలకు పూర్తిగా సురక్షితమైన ప్రదే శంగా తల్లిదండ్రులు నమ్ము తున్నారు. వారికి సరైన పోషకాహారం అందించడంలో ఎటువంటి రాజీ పడకూడదని తలెలెపారు. పిల్లలు ఆరోగ్యంగా, క్షేమంగా ఇంటికి పంపే బాధ్యత అంగ న్వాడీలదే అని స్పష్టం చేశారు.

## మాక్ అసెంబ్లీకి విద్యార్థుల ఎంపిక

అమరావతి(చైతన్యరథం): ఏపీ అసెంబ్లీలో గురువారం విద్యార్థులతో నిర్వహించనున్న మాక్ అసెంబ్లీకి 175 నియోజక వర్గాల నుంచి విద్యార్థులను ఎంపిక చేశారు. రాజ్యాంగం ఆమో దం పొంది 76 ఏళ్ల అయిన సందర్భంగా అసెంబ్లీ తరహాలోనే మాక్ అసెంబ్లీ నిర్వహించనున్నారు. అసెంబ్లీ గేట్ బయట పార్కింగ్ ప్రాంతంలో అసెంబ్లీ నమూనా ఏర్పాటు చేశారు. 26న జరిగే మాక్ అసెంబ్లీలో ముందుగా ప్రొటెం స్పీకర్ ఎన్నిక.. ఆ తర్వాత స్పీకర్ ఎన్నిక, తర్వాత మాక్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తారు. అసెంబ్లీపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

## రైతు బాగుపడితే జగనరెడ్డికి కడుపుమంట

**పంచ సూత్రాలపై పడి పడి ఏడుస్తున్నారు : రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్**

అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డికి కుట్రలు, కుతంత్రాలతో పాటు కుళ్లు, ఈర్ష్య, అసూయలు బాగా పెరిగిపోతున్నాయని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగా ఉంటే ఓర్వలేక పోతు న్నారు. పంచ సూత్రాల పేరుతో రైతులను సాధికారులను చేస్తుంటే అసూయతో రగిలిపోతున్నారు. జగన్‌రెడ్డి పాలనలో రైతులకు ఆత్మహత్యలే శరణ్యమయ్యాయి. గత ప్రభుత్వంలో ఏడాదికి సగటున 700 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కానీ గత 11 నెలల చంద్రబాబు పాలనలో రైతుల ఆత్మహత్యలు 55 మాత్రమే. చంద్రబాబు తన విజనరీతో రైతులకు పంచ సూత్రాల ను అందిస్తున్నారు. వీటి ద్వారా రైతులు తమ ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌తో పోటీ పడతారు. నీటి భద్రత, డిమాండ్ ఆధా రిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా రైతులు రారా జులుగా మారతారు. దీన్ని తట్టుకోలేకే జగన్‌రెడ్డి పంచ సూత్రాలపై పడి పడి ఏడుస్తున్నారని మండిపడ్డారు.



## ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలి

- మంత్రులు నాదెండ్ల మనోహర్, దుర్గేష్ ఆదేశం
- చాగల్లు, కొవ్వూరులో కొనుగోలు కేంద్రాల పరిశీలన



కొవ్వూరు (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా చాగల్లు- కొవ్వూరు మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ తనిఖీ చేశారు. అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. సోమవారం వారు చాగల్లు, దొమ్మేరు ప్రాంతాల్లో పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల పంట పరిస్థితులు, ధాన్యం తూకం పరికరాలు, గోనె సంచుల లభ్యత, కొనుగోలు విధానాలను పరిశీలించారు. రైతుల పొలాల వద్దకే వెళ్లి ధాన్యం నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం రైతులు, అధి కారులు, పీపీసీ సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ధాన్యం సేకరణ జరిగిన వెంటనే రైతుల ఖాతాల్లో నగ దు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిం చారు.

రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పర్యవేక్షిం చాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్‌లైన్ లో అప్‌లోడ్ చేయాలని, ఏ రోజుకు ఆరోజు మధ్యాహ్నం ఒంటి గంటలోగా ధాన్యం కొనుగోలు వివరాలు నమోదు చేయగలిగితే సాయంత్రం 4 గంటలకు రైతుల ఖాతాలకు జమ చేయడం జరు గుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రైతుల కోసం మాత్రమే పనిచేయాలని పేర్కొన్నారు. రైతులకు ఉచిత టార్పాలిన్లు రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నామని మంత్రులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం 17 దాటితే కొనుగోలులో ఇబ్బందులు రావచ్చని, అయితే రైతులకు ఇబ్బంది కలగకుండా రైస్ మిల్లర్లను ప్రోత్సహిస్తున్నా మని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన అల్పపీడనం నేపథ్యంలో ముందస్తుగా భారీ స్థాయిలో కూలీలను సమీకరించామని, ధాన్యం సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అండగా ఉంటామని మంత్రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, ఆర్డీవో రాణి సుస్మిత, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, డీఎస్వో వి.పార్వతి, డీఎం బి.గణేష్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జగన్నాథపురం ఆలయ అభివృద్ధికి శ్రీకారం

- మాట నిలబెట్టుకున్న పవన్‌కళ్యాణ్
- విస్తరణకు 30 ఎకరాల భూమి కేటాయింపు
- పత్రాలు ఆలయ అధికారులకు అందజేత
- మంత్రి మనోహర్‌తో మ్యాజిక్ డ్రైన్ పరిశీలన



అమరావతి (చైతన్యరథం): ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గత పర్యటనలో ఏలూరు జిల్లా, ఐ.ఎస్.జగన్నాథపురం లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంలో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ఆలయ ప్రదక్షిణ మండప నిర్మాణంతోపాటు గ్రామం నుంచి కొండ పైకి వెళ్లేందుకు రోడ్డు నిర్మించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి అంశాన్ని మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయించాలని సీఎం చంద్రబాబు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కోరారు. ఇందుకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి రూ.8.7 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. ఆలయానికి అనుబం ధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు 30 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి ఇప్పించారు. భూ కేటాయింపునకు సంబంధించి న పత్రాలు ఆలయ అధికారులకు అందజేశారు. సోమవారం ఐ.ఎస్.జగన్నాథపురం పర్యటనలో భాగంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. తొలుత పవన్ కళ్యాణ్‌కు చైర్మన్ రాజబహదూర్ నివృతరావు, ఈఓ వి.ఎస్.ఎన్.మూర్తి ఆధ్వర్యంలో వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ స్థల పురాణం పుస్తకాన్ని పవన్‌కళ్యాణ్ ఆవిష్కరించారు.

అనంతరం రూ.3.5 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న ప్రదక్షణ మండపానికి, రూ.3.7 కోట్ల పంచాయతీరాజ్ రోడ్ అసెట్స్ నిధులతో ఐ.ఎస్.జగన్నాథపురం గ్రామం నుంచి ఆలయానికి వెళ్లేందుకు నూతన రహదారి నిర్మాణా నికి శంకుస్థాపన చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. దీంతో పాటు ఇప్పటికే ఆర్ అండ్ బీ శాఖ సహాయంతో పొంగుటూరు, లక్క వరం మధ్య గోతుల మయంగా ఉన్న రహదారికి రూ.1.5 కోట్లతో 6.5 కిలోమీటర్ల మేర మరమ్మతులు చేయించారు.

ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఈ రహదారిని పరిశీలించా రు. ఆయన వెంట శాసనసభలో ప్రభుత్వ విప్‌లు బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, ఎమ్మెల్యేలు మద్దిపాటి వెంకటరాజు, చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణ, పత్సమట్ల ధర్మరాజు, పులపర్తి రామాంజనేయులు, జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ తదితరులు ఉన్నారు.

### మ్యాజిక్ డ్రైన్ పరిశీలన

అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మ్యాజిక్ డ్రైన్‌ను పవన్‌కళ్యాణ్ పరిశీలించారు. డ్రయిన్ నిర్మాణంలో ఎన్ని పొరలు ఉంటాయి? ఎంత లోతులో నిర్మించారు? తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైన్‌ను ఆనుకుని ఉన్న ఇంటి నుంచి ఒక బిందె నీటిని వంపి పని తీరును పరిశీలించారు. రూ.77,173 నిర్మాణ వ్యయంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కేవలం మూడు రోజు ల్లో ఈ డ్రైన్ నిర్మాణం పూర్తి చేసినట్లు అధికారులు తెలియజేశారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో మురుగు నీటి నిర్వహణ మెరుగుపర్చేందుకు ఈ మ్యాజిక్ డ్రెయిన్ వ్యవస్థను తీసుకువచ్చారు. మలి విడత పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఐ.ఎస్.జగన్నాథపురంలో నిర్మించిన మ్యాజిక్ డ్రైన్‌ను పవన్ పరి శీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మిగతా గ్రామాల్లో కూడా దశలవారీగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### మ్యాజిక్ డ్రైన్ ముఖ్యాంశాలు

మురుగునీటి సమస్యలకు తక్కువ ఖర్చుతో మెరుగైన పరిష్కా రం లభిస్తుంది. దుర్వాసనలు, దోమల పెరుగుదల, కాలుష్యం, రోడ్లపై నీరు నిల్వ.. ఇవన్నీ తగ్గిస్తుంది. సిమెంట్ డ్రైన్ ఒక కి.మీ. ఖర్చు: రూ.50 లక్షలుబీ మ్యాజిక్ డ్రైన్ ఒక కి.మీ ఖర్చు రూ.7.5 లక్షలు మాత్రమే. మూడు పొరల ఫిల్టర్ వ్యవస్థ ఉంది. ప్రతి 50 మీటర్లకు ఒక సోక్ పిట్ ఏర్పాటు చేశారు. మురుగునీరు భూమిలో ఇంకిపోయి భూగర్భ జలాల మట్టం పెరుగుతుంది. రోడ్లపై వర్షపు నీరు నిల్వ కాకుండా రక్షణ కల్పిస్తుంది. నందిగామ (సోమవరం) పైలెట్ ప్రాజెక్ట్ విజయం సాధించింది. ఫలితాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 106 గ్రామాల్లో అమలు చేస్తున్నారు. పుణ్యక్షేత్రం కావడంతో ఐ.ఎస్.జగన్నాథపురంలో పనులు ప్రాధాన్యంగా చేపట్ట దం జరిగింది. ద్వారక తిరుమల మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా అమలు జరుగుతోంది.

# వక్ఫ్ ఆస్తుల నమోదుకు గడువు పెంచాలి

**కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు లేఖ**

**కృతజ్ఞతలు తెలిపిన న్యాయ మంత్రి ఫరూక్**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల వివరాలను సెంట్రల్ పోర్టల్‌లో నమోదు కోసం గడువు పొడిగించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుకు లేఖ రాశారు. వక్ఫ్ ఆస్తి వివరాలను సెంట్రల్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడానికి గడువు డిసెంబర్ 5వ తేదీతో ముగియనుంది. రాష్ట్రంలో దాదాపు 4,748 రిజిస్టర్డ్, 10,000 దాకా అన్ రిజిస్టర్డ్ వక్ఫ్ ఆస్తులు ఉన్నాయని, ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 3,100 ఆస్తులకు వివరాలను విజ యవంతంగా అప్‌లోడ్ చేసినప్పటికీ సాంకేతిక సమస్యలు, స్టేక్ హోల్డర్ల సమస్యల కారణంగా పురోగతికి క్షేత్రస్థాయిలో ఇబ్బం దులు కలుగుతున్నాయని లేఖలో సీఎం చంద్రబాబు వివరించారు. ఆస్తుల నమోదు ప్రక్రియ వేగం పుంజుకున్నప్పటికీ డిసెంబర్ 5వ తేదీ నాటికి అన్ని రిజిస్టర్డ్, రిజిస్టర్ కాని ఆస్తులకు సంబంధించిన మిగిలిన అప్‌లోడ్ పనిని పూర్తి చేయడం కోసం గడువు సరిపోదని వెల్లడించారు. ఈ గడువును దాటితే ఇది వక్ఫ్ ఆస్తుల చట్టపరమైన అంశాలపై ప్రభావం చూపుతుందనే ఆందోళన వాటాదారులలో ఉందని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తుల రక్షణకు 100 శాతం చర్యల కోసం, ఖచ్చితమైన డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడానికి ప్రస్తుత గడువును 12 నెలలు పొడిగించాలని కోరారు. వక్ఫ్ ఆస్తు ల రక్షణను దృష్టిలో పెట్టుకుని మరో ఏడాది పాటు గడువు పెంపు కోసం లేఖ రాసిన సీఎం చంద్రబాబుకు మైనారిటీ మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు.

### హైకోర్టు న్యాయమూర్తుల గ్రాట్యుటీ పరిమితి పెంపు

భారత ప్రభుత్వ కేంద్ర న్యాయ శాఖ లేఖను అనుసరించి ఏపీ హైకోర్టు న్యాయమూర్తులకు గ్రాట్యుటీ పరిమితిని పెంచుతూ రాష్ట్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1.1.2024 నుంచి గ్రాట్యుటీ మొత్తాన్ని రూ.20 లక్షలు నుంచి రూ.25 లక్షలకు పెంచుతున్నట్లు తలిపారు.

# సభ్యసమాజం తలదించుకునేలా వైసీపీ నేతల భాష

- చిల్లర బ్యాచ్‌తో శాంతిభద్రతలకు విఘాతం
- న్యాయవ్యవస్థపై జగన్‌రెడ్డి తీరు ఆక్షేపణీయం
- గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు



మంగళగిరి (చైతన్యరథం): సభ్యసమాజం తలదించుకునేలా వైసీపీ నేతల భాష ఉందని ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేఖ రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వా మ్యంలో ప్రతిఒక్కరికీ ఒకే న్యాయం ఉంటుంది. సంపన్నుడైనా, నిరుపేదైనా చట్టం ముందు అందరూ సమానమే. గతంలో భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు, అలాగే లాలూ ప్రసాద్ యాదవ్, జయలలిత, అరవింద్ కేజ్రీవాల్ వంటి ప్రముఖ నాయకులు ఎటువంటి హడావుడి లేకుండా తమ మీద వచ్చిన కేసులపై సామాన్యుల మాదిరి కోర్టులకు హాజరయ్యారు. కానీ నేడు జగన్మోహన్ రెడ్డి చట్టాలకు అతీతుడిలా వ్యవహరించాడు. 11 సీబీఐ ఛార్జిషీట్లు, 9 ఈడీ ఛార్జిషీట్లలో తీవ్రమైన ఆర్థిక నేరంలో ఏ1గా ఉండి రూ.43 వేల కోట్లకు పైగా అవినీతి నిర్ధా రించబడి 6 సంవత్సరాల తర్వాత కోర్టుకు హాజరవుతూ జగన్ రెడ్డి వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. బేగంపేట విమానాశ్రయం నుంచి నాంపల్లి కోర్టు వరకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం, రప్పా.. రప్పా స్లోగన్స్‌తో ఫ్లెక్సీలు కట్టడం దేనికి సంకేతం? క్రిమినల్ కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తులు ఎవరైనా హోదాలతో సంబంధం లేకుండా న్యాయస్థానాల డైరెక్షన్ ప్రకారం విచారణకు హాజరవ్వాలి. కానీ జగన్‌రెడ్డి అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడు. ఆర్థిక నేరాల్లో ప్రధాన నిందితుడిగా ఉండి గత 6సంవత్సరాలుగా ట్రయల్ కోర్టుకు కూడా హాజరు కాకుండా కేసుల విచారణను ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారు. కోర్టుకు తప్పనిసరిగా హాజరవ్వాలని ఉత్తర్వులు ఇస్తే.. పశ్చాత్తాపం లేకుండా న్యాయ వ్యవస్థకే సవాల్ విసిరేలా జగన్ రెడ్డి వ్యవహరించడం సిగ్గు చేటు. గతంలో కోర్టుకు హాజరవ్వమని ఆదేశాలు ఇస్తే తాను విజయవాడ నుంచి హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు రావడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని చెప్పిన జగన్‌రెడ్డి ఇప్పుడు బెంగుళూరు నుంచి ప్రత్యేక చార్టెర్డ్ విమానంలో ఎలా వచ్చారు? జగన్మోహన్ రెడ్డి కేసులు న్యాయవ్యవస్థకి పెద్ద సవాలుగా మారాయి. అక్రమంగా సంపాదించిన వారికి ఒక న్యాయం, సామాన్య ప్రజలకు ఒక న్యాయమా అని ప్రజలు భావిస్తున్నారు. న్యాయవ్యవస్థపై జగన్ వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయం. 2019-24 మధ్య న్యాయ స్థానాలపై, జడ్జిలను దూషించడం, బెదిరిస్తూ అసభ్య పదజాలంతో పోస్టింగులు పెట్టించారు. ఇప్పుడు న్యాయవాదులను, కోర్టులను సవాల్ చేసేలా భారీ ర్యాలీతో హాజరవడం జరిగింది. 2004-09 మధ్య తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని క్విడ్ ప్రోకో 1లో లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారు. తాడేపల్లిలో జగన్ రెడ్డి ఉంటున్న ఇంటి దగ్గర నుంచి లోటస్ పాండ్, బెంగుళూరులోని ఎలహంక ప్యాలెస్, సాక్షి టీవీ, సాక్షి పేపర్, భారతి సిమెంట్స్, సరస్వతి పవర్.. అన్నీ క్విడ్ ప్రోకోలో భాగంగా వచ్చినవే. జగన్ సొంతంగా సంపాదించి పెట్టిన కంపెనీ కానీ, కొన్న ఆస్తి కానీ ఒక్కటైనా ఉందా? జగన్ కంపెనీల్లో పెట్టిన పెట్టుబడులన్నీ మోసపూరితమే. పారిశ్రామికవేత్తలను బెదిరించి పెట్టుబడులు పెట్టించుకున్న జగన్ రెడ్డి ఇప్పుడు కూడా అదే బెదిరింపు ధోరణితో అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నారు. 2019-24 మధ్య రూ.3 లక్షల కోట్ల అవినీతికి పాల్పడి నేడు బల ప్రదర్శనలు చేస్తూ రప్ప రప్ప అని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. పెళ్ళికి వెళ్లిన, పరామర్శకు వెళ్లిన, దేవుడి దర్శనానికి వెళ్లిన జగన్మోహన్ రెడ్డి ముఠా అరాచకం సృష్టిస్తున్నారు... జగన్‌రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇచ్చి తప్పు చేశామని ప్రజలు భావిస్తున్నారు, ఇక జగన్‌రెడ్డి అధికా రంలోకి రావటం జరగదు. ఆయన ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలను ఇబ్బంది పెట్టారు. ఎక్కడికి వెళ్లినా చిల్లర బ్యాచ్‌తో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడు. ఆరేళ్ళు కోర్టుకి వెళ్లే దమ్ములేక డిశ్చార్జ్ పిటిషన్స్ వేస్తూ కాలం వెల్లబుచుతున్న 2029లో 88 మ్యాజిక్ ఫిగర్ దాటితే రప్పా రప్పా నరుకుతామని జగన్మోహన్ రెడ్డి ముఠా బెదిరి స్తున్నారు...2029లో 11 సీట్లు కూడా రావని జగన్మోహన్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలి...మొన్న స్థానిక సంస్థల ఎన్నికలలో పులివెందులలో కూడా జగన్‌రెడ్డి డిపాజిట్లు కూడా తెచ్చుకోలేకపోయాడు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అసెం బ్లీలో వెకిలి చేష్టలు చేశాడు, ఇప్పుడు కనీసం అసెంబ్లీకి వెళ్లటం లేదు. జగన్‌రెడ్డి ఐదేళ్ల అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు అభివృద్ధికి పట్టం కడుతూ అఖండ మెజారిటీతో చంద్రబా బును గెలిపించారు. యువతకు ఉద్యోగ కల్పనకు లోకేష్ చేస్తున్న కృషి ప్రజలు గమనిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అన్ని వర్గాల వారు చాలా సంతోషంగా ఉన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోంది. ఎప్పుడు ఎన్ని కలు జరిగిన కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావటం ఖాయమని జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. సొంత బాబాయిని చంపిన ఆయన 2029లో కనీసం పులివెందులలో కూడా గెలవలేరని వ్యాఖ్యానించారు.

# దళిత రైతుల జీవితాల్లో వెలుగు

- రైతన్నా మీ కోసంలో పట్టాదారు పాస్ పుస్తకాలు
- పంపిణీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం(చైతన్యరథం): ఏళ్ల తరబడి అపరిష్కృతంగా నెలకొన్న పట్టాదారు పాస్ పుస్తకాల సమస్యను పరిష్కరించి దళిత రైతు కుటుంబాల్లో వెలుగులు నింపారు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర. మచిలీ పట్నం నియోజకవర్గం ఎస్ఎన్ గొల్లపాలెంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ పథకంతో రెండో విడత నగదు జమ అయిన పత్రాలను రైతులకు అందించారు. గత ఐదేళ్లుగా పరిష్కారం లేక ఇబ్బందులు పడుతున్న 60 దళిత రైతు కుటుంబాలకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించారు. గత ఐదేళ్లు పట్టా పుస్తకాలు అందించకుండా ఇబ్బందులు పెట్టారని, రైతులకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం నిధులు అందించ డంతో పాటుగా.. పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించి మా జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటామని రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, కుంచె దుర్గాప్రసాద్, కాగిత వెం కటేశ్వరరావు, గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ నేత అక్రమాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- గ్రామ కంఠం చెరువును మింగేస్తున్న పార్టీ నాయకులు
- జగనన్న కాలనీ ల్యాండ్ పూలింగ్ పేరుతో దోపిడీ
- శ్మశానం కబ్జా.. కాటికాపరికి బెదిరింపులు





మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజావేదికలో ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్ర మల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ అర్బన్ ఫైనాన్స్, ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనా రాయణ అర్జీలు స్వీకరించారు. బాపట్ల జిల్లా మార్టూరు మండలం డేగరమూడి గ్రామానికి చెందిన జాగర్లమూడి సాంబయ్య నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకర ణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామం లో 2020లో పేదలకు ప్రభుత్వ భూమిపై ఏర్పాటు చేసిన లే అవుట్‌లో భారీ అవకతవకలు జరిగాయి. వైఎస్సార్‌సీపీ నాయకు డు జంపని వీరయ్య లేఅవుట్‌లోని ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేసుకుని తన కోడలు పేరిట ఇల్లు నిర్మించుకున్నట్లు తెలిపారు. అంతేకాదు, లేఅవుట్ కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ మోటారు పంపును స్వంత ఇంటికి మళ్లించి వాడుకోవడంతో పాటు,ఇళ్లు నిర్మించుకుంటున్న పేద లబ్దిదారుల మెటీరియల్‌ను బలవంతంగా తీసుకోవడం వల్ల పలువురు ఇళ్లు నిర్మించుకోలేక పోయారు. అదే విధంగా కొంతమందికి సొమ్ము ఆశ చూపి భూములు లాక్కోవడం, స్థల ధృవీకరణ పత్రాలపై వైటనర్‌తో పేర్లు మార్చి ఖాళీ స్థలాలను అమ్మడం వంటి అక్రమాలు కూడా జరిగాయి. మంజూరైన స్థలాల పక్కనున్న భూములను కూడా కలుపుకుని అనధికారికంగా ఇళ్లు నిర్మించుకున్నారు. వారిపై చర్యలు తీసుకుని లేఅవుట్ స్థలాలపై తక్షణ సర్వే చేపట్టి అక్రమంగా ఆక్రమించిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని నిధుల దుర్వినియోగంపై రికవరీ చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు.

### దారిలో నడవకుండా వైసీపీ నేతల బెదిరింపులు

కృష్ణా జిల్లా నాయలంక మండలం బిల్ గ్రామ్ గ్రామానికి చెందిన పోతురాజు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తమ అన్నయ్యతో కలిసి సర్వే నంబర్ 95-1లో 0-9 సెంట్లు ఇండ్లు స్థలాలు కలిగి ఉన్నాము. అందులో చెరోసగం 0-4 1/2 సెంట్లు భాగంగా ఉన్నది. తమ స్థలానికి ఆనుకొని ఉన్న గ్రామ కంఠం చెరువు ఉంది. అయితే వైయస్ఆర్ పార్టీ నాయకు లు చాట్రగడ్డ ఏసుబాబు, చేబ్రోలు నాగరాజు కలసి ఆ చెరువును అక్రమంగా ఆక్రమించి పూడ్చుకుంటూ ఉన్నారు. వారి అక్రమ కార్యకలాపాల వలన చెరువు నశించడమే కాకుండా ప్రజల ఆస్తులకు కూడా నష్టం కలుగుతోంది. తమ స్థలంలో సర్వే ప్రకా రం 12 అడుగుల నడక దారి ఉంది సంవత్సరాలుగా తాము వాడుకుంటూ వస్తున్నాం. అయితే వైసీపీ నాయకులు ఆ దారిలో నడవకుండా అడ్డంకులు సృష్టిస్తూ, బెదిరింపులు చేస్తూ తమని తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### ల్యాండ్ పూలింగ్ పేరుతో భూమి తీసుకున్నారు

విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం వేములవలస గ్రామానికి చెందిన సింహచలం గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్ 305, 306ల్లో గత 37 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమి (గట్టు భూమి) సుమారు య. 3-50 సెంట్లు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తు న్నాను. 2021 సంవత్సరంలో జగనన్న కాలనీ ల్యాండ్ పూలింగ్ పేరుతో తమ భూమి మొత్తాన్ని ప్రభుత్వం తీసుకుంది. అయితే రేషియో ప్రకారం స్థలం ఇవ్వాల్సిన తమకు ఒక్క సెంటు కూడా ఇవ్వలేదు. తహసీల్దార్, స్థానిక వైసీపీ నాయకులు తమకు భూమి రావలసిన ప్లాట్లను ఇతరులకు అమ్మి నాయకులకు పంచి కొంతమందికి కేటాయించారు. ఇంకా 2 ఎకరాల ఖాళీ స్థలాన్ని కూడా ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### శ్మశానంలో పనిచేయకుండా అడ్డుకుంటున్నారు

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన కలపాల దత్తు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..గుణదల ఈఎస్ఐ దగ్గర హిందూ శ్మశాన దహన వాటికలో తాను 2009 నుంచి గత పదహారు (16) సంవత్సరాలుగా కాటికాపరిగా క్రమం తప్పకుండా పని చేస్తూ శ్మశాన కార్యక్రమాలు పూర్తి బాధ్యతగా నిర్వహిస్తూ వచ్చాను. ప్రారంభంలో కలపాల ఐజాక్, కలపాల వినయ్ కూడా తమతో పాటు శ్మశానంలో పని చేసేవారు. కానీ కొన్నేళ్ల క్రితం వారు మేము ఇక ఇక్కడ పని చేయము.. నువ్వే మొత్తం చూసుకో అని స్పష్టంగా చెప్పి వైదొలిగిన తర్వాత శ్మశాన కార్యకలాపాలన్నీ తాను ఒక్కడినే నిర్వహిస్తూ వచ్చాను. శ్మశాన స్థలానికి సంబం ధించిన వాటాల వివాదాన్ని కారణంగా చూపుతూ ఐజాక్, కలపా ల వినయ్, గొల్లపల్లి సైమన్ అను వ్యక్తులు తనని శ్మశా నంలో పని చేయనీయకుండా అడ్డుకున్నారు. శ్మశానం దగ్గరకు వస్తే ఇక్కడే పాతేస్తామని బెదిరించారు. స్థానిక వైసీపీ నాయకుల అండతో శ్మశానాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

### భూమి సమస్యను పరిష్కరించాలి

వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల మండలం ఉలిమెళ్ల గ్రామానికి చెందిన పూల ప్రసాద్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 408లో 313 సెంట్ల భూమి 1989 సంవత్సరంలో ప్రభుత్వం నుండి పట్టా మంజూరయ్యింది. అప్పటి నుండి ఆ భూమిలో సాగు చేసుకుంటూ తమ కుటుంబం జీవనం సాగిస్తుంది. కానీ 1997 సంవత్సరం నుంచి తమ పొరుగువారు దాదాపు 120 సెంట్ల భూమిని అక్రమించుకుని తమను అన్యాయంగా వేధించడం ప్రారంభించారు. తమ హక్కు భూమిలోకి దౌర్జన్యంగా ప్రవేశించి మోటారు పైపులు వేసుకుని, సాగునీటి ప్రవాహాన్ని అడ్డుపెట్టి ఇబ్బందులు కలిగిస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### పాసుపుస్తకాలు ఇప్పించాలి

విజయనగరం జిల్లా లక్కవరపుకోట మండలం గౌరమ్మపేట గ్రామానికి చెందిన రామకృష్ణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ పూర్వీకుల నుంచి వస్తున్న వంశపారంపర్య ఆస్తులు మార్లపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్నప్పటికీ ఆన్‌లైన్ 1(బీ) రికార్డుల్లో తప్పుగా ఇతరుల పేర్లకు ఎక్కించడంతో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయి. సర్వే నం. 233-14 / 0.51 సెంట్లు తమ భూమి బదులుగా తుంపాల కన్నయ్య, సర్వే నం. 232-8పీ/ 0.19 సెంట్లు తమ భూమి బదులుగా తుం పాల రాముడు, సర్వే నం. 233-8పీ/ 0.08 సెంట్లు గోకాడ చిన్న రాములు, సర్వే నం.236-16పీ/ 0.25 సెంట్లు అప్పల నాయుడు, సర్వే నం.236-17పీ/ 0.05 సెంట్లు పినిశెట్టి అప్పన్న పేర్లతో నమోదు అయింది. ఈ తప్పిదాల కారణంగా పాస్‌బుక్కులు ఇవ్వడం లేదు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని తెలిపారు.

### భూమికి పట్టా ఇప్పించాలి

కర్నూలు జిల్లా భూపాల్ నగర్‌కు చెందిన దేవమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..రుద్రవరం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 722/1లో ఉన్న ఎకరాలు 4.09 కెనాల్ పోరంబోకు భూమిని కంపచెట్లు, మొద్దులను తొలగించి 50 సంవత్సరాలు గా సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాను. తమకు ఈ భూమి తప్ప ఎక్కడ సెంటు భూమి కూడా లేదు. తనకు పట్టా ఇవ్వమని పలుమార్లు రెవెన్యూ అధికారులను కోరినా కెనాల్ పోరంబోకు కాబట్టి పట్టా ఇవ్వలేం అని నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అయితే అదే భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎం.జిలాని భాష పేరుతో ఆన్లైన్ చేసుకున్నారు. తహసీల్దార్ వెంకటేష్ నాయక్ పాస్ బుక్ నం. 1992 జారీ చేశారు. లేఅవుట్‌కి కన్వర్షన్ కూడా ఇచ్చారు. 50 ఏళ్లుగా సాగుచేసే తమకు న్యాయం చేయ కుండా కానీ రియల్ ఎస్టేట్ వారికి రికార్డులు మార్చి భూమి ఇచ్చారు. వారిపై చర్యలు తీసుకుని ఆ భూమికి తమ పేరుపై పట్టా ఇవ్వాలని కోరారు.

### అన్ని ఆధారాలు సమర్పించినా..

తిరుపతి జిల్లా పానకం గ్రామానికి చెందిన విజయ సారథి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తండ్రి లేటు జె. వెంకట్‌రెడ్డి 1987లో మరణించగా ఆయన పేరున సర్వే నెంబర్ 134/4లో 1.18 ఎకరాల భూమి ఉంది. పట్టా / ఖాతా నెంబర్ 35 గా నమోదు అయ్యి పాస్‌బుక్ కూడా అదే పేరుపై నమోదు అయింది. ఆర్టీఐ ద్వారా తీసుకున్న అడంగల్, ఈసీ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, నో అబ్జెక్షన్ అఫిడవిట్లు, తల్లి దండ్రుల మరణ ధృవీకరణ పత్రాలు వంటి అన్ని రికార్డులను సమర్పించినప్పటికీ తమ పేరున పాస్‌బుక్ జారీ చేయడం లేదు. సర్వే రికార్డులు భూమి తమ హక్కును నిరూపిస్తున్నాయి. అయి నప్పటికీ ఇప్పటివరకు పాస్‌బుక్ జారీ చేయకపోవడంతో భూమికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు, ప్రభుత్వ ప్రయో జనాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమిని రికార్డుల్లో నమోదు చేయాలి

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన రామారావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తాను 2011లో కొనుగోలు చేసిన య.2.36 సెంట్ల భూమిపై అప్పటి నుంచి సాగు చేస్తూ.. క్రాప్ లోన్ తీసుకుని ప్రతి సంవత్సరం రెన్యువల్ చేస్తూ వస్తున్నాను. ఇప్పటికీ రూ. 23,000 వడ్డీ చెల్లించి రెన్యువల్ చేయడానికి మీసేవా కేంద్రా నికి వెళ్లగా 1-బీ అడంగల్‌లో తన పేరు కనిపించకపోవడం వల్ల రెన్యువల్ ఆమోదం జరగలేదు. దీనిపై మండల రెవెన్యూ కార్యాలయంలో పలు మార్లు వేడుకున్నప్పటికీ పేరు రికార్డుల్లో చేర్చడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సమస్యను పరి ష్కరించాలని కోరాడు.

### భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా బెదిరింపులు

వైఎస్ఆర్ కడప జిల్లా వేములకు చెందిన దేవభూషణం గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో 17 సెంట్ల ఇల్లు, 49 సెంట్ల స్థలం కొనుగోలు వ్యవహారంలో రూ.67 లక్షలు పూర్తిగా చెల్లించినప్పటికీ పెద్దపార్థసారథిండ్డి అనే వ్యక్తి తమ పేరున రిజిస్ట్రేషన్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ బెదిరింపు లకు గురిచేస్తున్నాడు. తమకున్న భూమిని సైతం అమ్ముకుని అతనికి డబ్బులు చెల్లించాం.. ఇప్పుడు ఇళ్లు, భూమి లేక రోడ్డుపడ్డాం.. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్క రించాలని కోరాడు.

### భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం కారుచోల గ్రామానికి చెందిన వెంకటశివప్రసాద్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నంబర్ 438లోని య.1.60 సెంట్ల భూమిని 1998లో తమ తండ్రి పుల్లయ్య కొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తర్వాత 2016లో పాసుబుక్స్ తన పేరు మీద వచ్చాయి ఆ భూమిపై బ్యాంకు లోన్ కూడా తీసుకున్నాం. అయితే బ్యాంకులో లోన్ పెంపు కోసం వెళ్లగా మళ్లీ అడంగల్, 1-బీ తీసుకురమ్మని చెప్పడంతో మీసేవా కేంద్రానికి వెళ్లినప్పుడు చుక్కల భూమిగా చూపబడింది. ఈ విషయంపై మండల కార్యాలయానికి వెళ్లగా సర్వే 438 దేవాదాయ శాఖ భూమి అని తెలుపడంతో ఇప్పుడు ఆన్‌లైన్‌లో పేరు కనిపించక బ్యాంకు లోన్ కూడా కట్టలేని పరిస్థితి ఏర్పడింది. తమ భూమి ఆన్‌లైన్ లో తమ పేరు మీద నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరాడు.

# మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

- రబ్బరు డ్యాం ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు
- రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



*పార్వతీపురం(చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా, కొమరాడ మండలం జంఝావతి రబ్బరు డ్యాంలో పడి ముగ్గురు యువకులు గల్లంతైన సంఘటనపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆరా తీశారు. ఆసుపత్రికి వెళ్లి ప్రత్యక్షంగా సందర్శించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. గల్లంతైన యువకుల వివరా లను జిల్లా అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కోమరాడ మండలం సివిని గ్రామానికి చెందిన యువకులుగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన యువకులలో రెండు మృతదేహా లు లభ్యం అయ్యాయి. మరొకరి కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రబ్బరు డ్యాం పరిసర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, ఫెన్సింగ్ వంటి రక్షణ చర్యలు వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు.*

# డబ్బా కొట్టుకోకు..ఇప్పుడైనా బుద్ధి మార్చుకో

**జగన్‌రెడ్డికి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హితవు**

నెల్లూరు(చైతన్యరథం): జగన్‌రెడ్డి ఇప్పుడైనా బుద్ధి మార్చుకో వాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి హితవుపలికారు. 2024 ఎన్నికల ముందు కూడా సిద్ధం..సిద్ధం అని జగన్ ఇలాగే ఫొటోలు, వీడియోలు పెట్టి ఒకటే హడావుడి చేశాడు. లక్షల మంది జనం అన్నాడు.. వై నాట్ 175 అన్నాడు. జరిగింది ఏమి టో జనమంతా చూశారు. ఏపీ ప్రజలు సాధారణ ఎన్నికల్లో అవ గాహనతో, చైతన్యంతో వ్యవహరించి ఓట్లేశారు. 11 సీట్లు తెచ్చు కున్నా జగన్ మారలేదు. ఇంకా భ్రమల్లో ఉండి అవుట్ డేటెడ్ పాలిటిక్స్ చేస్తున్నాడు. ఎన్నికల ముందు వాడి పడేసిన పాత స్ట్రాటజీ అమలు చేసి ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తు న్నాడు. కోర్టుకు, పెళ్లికి, చావుకు వెళితే కూడా జనం వచ్చారని చెప్పుకుంటూ..తనపై ప్రజా వ్యతిరేకత తగ్గిందని డబ్బా కొట్టుకు నేందుకు కిందా మీదా పడుతున్నాడు. ఇవన్నీ ఇప్పటికే వాడేసిన అవుట్ డేటెడ్ స్ట్రాటజీస్ అని జనం గుర్తించారు. ఇప్పటికైనా జగన్ గుర్తించాలి. సొంత మీడియా ఎలివేషన్లు, డ్రోన్ కెమేరా ట్రిక్కులు, సోషల్ మీడియా విజువల్ ఎఫెక్ట్‌లు ఇకనైనా వదిలేసి నిజాయితీగా ఉండడానికి ప్రయత్నించాలని హితవుపలికారు.



**బాపట్ల పార్లమెంటు క్యాడర్‌తో**

# ప్రభుత్వ విప్ డా. వేపాడ చిరంజీవిరావు భేటీ

బాపట్ల (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్, తెలుగుదేశం పార్టీ జోన్-3 కో-ఆర్డినేటర్ డా. వేపాడ చిరంజీవిరావు సోమవారం బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ క్యాడర్‌తో వివిధ అంశాలపై చర్చించారు. బాపట్ల పార్లమెంటు కార్యాలయానికి విచ్చేసిన ఆయనను, బాపట్ల, చీరాల నియోజకవర్గాలకు చెందిన పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలోని వివిధ అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటమి లక్ష్యం "డ్రగ్స్-ఫ్రీ ఆంధ్ర"

ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 5.6 శాతం జనాభా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అంచనా. భారతదేశంలో 30 ఏళ్ల లోపు యువకుల్లో 190 మిలియన్ల మంది మాదకద్రవ్యాల వాడకానికి అలవాటు పడుతున్నారు. దీనివల్ల విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారు. ఒక్కసారి అలవాటు పడితే చదువు, ఉద్యోగం, కుటుంబం, ఆరోగ్యం.. సర్వం ధ్వంసం. డ్రగ్స్ కోసం దొంగతనాలు, హత్యలు కూడా చేసే స్థితి వస్తుంది.

**వైసీపీ పాలనలో.. గంజాయి ఆంధ్రప్రదేశ్**

వైసీపీ పాలనలో దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా ఆంధ్రప్రదేశ్ పేరే వినిపించేది. వైసీపీ పాలన 5 ఏళ్లలో పాఠశాలలు, కాలేజీలు, బడ్డీ కొట్లలో సైతం గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్మకాలు జరిగాయి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌ను గత వైసీపీ పాలనలో గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు. గంజాయి సరఫరాకు ఆంధ్రను దేశ రాజధానిగా వైసీపీ నిలిపింది. జగన్ రెడ్డి పాలనలో గంజాయి, మత్తు పదార్థాలు ఆన్ లైన్ షాపింగుల ద్వారా విదేశాలకు సైతం రవాణా జరిగింది. ఒక్క గంజాయే కాదు, హెరాయిన్, కొకైన్, గంజాయి వంటి భయంకర మత్తు పదార్థాల మాఫియా రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలరేగిపోయింది. గత వైసీపీ ప్రభుత్వంలో విశాఖ మన్యంలో వేలాది ఎకరాల్లో గంజాయి సాగయ్యేది. 2022 నాటికి మన్యంలో సుమారు 10 వేల నుంచి 15 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరుగుతుండేదని అంచనా. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు డ్రగ్స్ ఏరులై పారించారు... యువత జీవితాలతో ఆడుకున్నారు.

**"ఈగల్" డేగ కన్ను**

రాష్ట్రంలో ఎక్కడ నేరాలు జరిగినా గంజాయి మత్తు కారణమని, ఈ దుస్థితి నుంచి రాష్ట్రాన్ని, ఇక్కడి యువతను బయటికి తెస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. రాష్ట్రంలో గంజాయి సాగు, మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడానికి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్న గంజాయి, డ్రగ్స్‌పై కూటమి ప్రభుత్వం యుద్ధం ప్రకటించింది. రాష్ట్రానికి సమాజానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించిన ఈ డ్రగ్స్ ను అడ్డుకుంటూ, కఠినంగా వ్యవహరిస్తోంది. గంజాయి పంట నుంచి అది చేరే గమ్యం వరకూ అడ్డుకునేందుకు అడుగడుగునా 'ఈగల్' సైన్యాన్ని వేటకు దించింది. అధికారంలోకి రాగానే మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో నార్కోటిక్ పోలీసు స్టేషన్.. విశాఖ, పాడేరు, అమరావతిలో స్టేట్ టాస్క్‌ఫోర్స్ విభాగాలు.. 26 జిల్లాల్లో ఈగల్ సెల్స్.. ఐదు ప్రధాన నగరాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటు చేసింది.

**గంజాయి సాగుపై ఉక్కుపాదం**

గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగు, రవాణా అడ్డుకునేందుకు ఈగల్ బృందాలు, పోలీసులు వివిధ చర్యలు చేపట్టారు. మారుమూల ప్రాంతాల్లో గంజాయి తోటలను డ్రోన్‌ల ద్వారా గుర్తించి, ప్రత్యేక పోలీస్ బృందాలతో వాటిని ధ్వంసం చేశారు. అల్లూరి జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలను కఠినంగా నిర్వహించి, గంజాయి రవాణాను అడ్డుకున్నారు. బాధ్యులపై కేసులు నమోదు చేయడంతో పాటు, గంజాయి సాగు, రవాణా వల్ల కలిగే నష్టాలపై గిరిజన రైతులు, స్థానికులు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గంజాయి సాగు, రవాణా జోలికి వెళ్లకుండా భయం కలిగించే వాతావరణాన్ని సృష్టించారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులతో "పరివర్తన" పేరిట సమావేశాలు నిర్వహించి గంజాయి సాగు, రవాణా చట్టవ్యతిరేకమని చెబుతూ ప్రత్యామ్నాయ పంటల సాగును చేపట్టాలని సూచించారు. గిరిజన రైతులకు సిల్వర్ ఓక్, సీతాఫలం, జీడిమామిడి, అవకాడో, మెరింగా, డ్రాగన్ ఫ్రూట్, మామిడి వంటి 3,86,772 మొక్కలు పంపిణీ చేశారు. వాటిని పెంచుకునేందుకు జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిదినాలు కల్పిస్తున్నారు. మైదాన ప్రాంతాల్లో గంజాయి రవాణాను అరికట్టేందుకు తనిఖీలను మరింత కఠినంగా నిర్వహించారు. ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1972 ద్వారా ఫిర్యాదులు అందించే అవకాశం కల్పించారు. గంజాయి, మత్తు పదార్థాల కేసుల సత్వర పరిష్కారానికి విశాఖ, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, తిరుపతిలో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయనుంది. మత్తు పదార్థాల అక్రమ రవాణాను నివారించడానికి ఒడిశా నుండి వచ్చే రైళ్లను లక్ష్యంగా చేసుకుని వారానికి మూడుసార్లు ఉమ్మడి ఆపరేషన్‌ను నిర్వహించింది. సాగుదారులు, స్మగ్లర్లు, అమ్మేవారు, చివరికి వినియోగదారుల్ని కూడా వదలకుండా కేసులు నమోదు చేసి జైల్లో పెట్టే ఈగల్ విభాగం రాష్ట్రంలో గంజాయి మొక్కేకాదు వాసన కూడా లేకుండా చేసేందుకు నడుం బిగించింది.

**విద్య సంస్థలపై ప్రత్యేక దృష్టి**

ప్రభుత్వం మాదకద్రవ్యాల నివారణకు దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తోంది. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల సరఫరా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, విద్యాసంస్థల్లోనూ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించేందుకు, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో ఈగిల్ క్లబ్స్‌ను ఏర్పాటు చేసింది. 4,786 స్కూళ్లు, కళాశాలల్లో వీటిని ఏర్పాటు చేసి, 'మహా సంకల్పం' సమావేశాలు జరుపుతున్నారు.

**ఆపరేషన్ గరుడ**

కూటమి ప్రభుత్వం మత్తు మందుల అక్రమ అమ్మకాలపై కూడా కఠినంగా వ్యవహరిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోని మెడికల్ షాపులపై దాడులు నిర్వహించి, ప్రిస్క్రిప్షన్ లేకుండా NRX/RX మత్తు మందులు అమ్ముతున్నవారిని, గడువు ముగిసిన మందులపై తేదీలు మార్చి అమ్ముతున్నవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటోంది. ఔషధ నిబంధనల ఉల్లంఘనపై కూడా ఎటువంటి సడలింపు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**డీ-అడిక్షన్ కేంద్రాలు**

కూటమి ప్రభుత్వం మత్తుకి బానిసైన వారిని కూడా కాపాడుకుంటూ ముందుకు సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 56 డీ-అడిక్షన్ సెంటర్లతో పాటు మూడు ప్రపంచ నాణ్యతా ప్రమాణాలతో కూడిన వరల్డ్-క్లాస్ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, వ్యసన బారిన పడినవారికి కొత్త జీవితాన్ని అందిస్తోంది. ఈ కేంద్రాల్లో పూర్తిగా ఉచితంగా అత్యాధునిక వైద్య చికిత్స, మనోవైద్య నిపుణుల కౌన్సెలింగ్, దీర్ఘకాలిక పునరావాస సహాయం, కుటుంబ సభ్యులకు ప్రత్యేక మార్గదర్శకత్వం అందుతున్నాయి. పాఠశాలలు, పోలీసు వ్యవస్థ, ఎన్జీఓలతో జతకట్టి మత్తు పదార్థాల దుష్ప రిణామాలపై భారీ స్థాయిలో జాగృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాబోయే రోజుల్లో సెలబ్రిటీలతో కలిసి మరింత శక్తివంతమైన ప్రచారం, అంతర్రాష్ట్ర కార్మికులపై ప్రత్యేక నిఘా వంటి కార్యక్రమాలు కూడా అమలులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

**యువతను నాశనం చేస్తున్న వైసీపీ**

ప్రభుత్వం "డ్రగ్స్ వద్దు బ్రో" అంటుంటే "డ్రగ్స్ తీసుకో బ్రో" ని యువతను వైసీపీ నాశనం చేస్తోంది. వైసీపీ విద్యార్థి విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు పులగం కొండారెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులను టార్గెట్ చేసి డ్రగ్స్ దందా నడిపిస్తూ అడ్డంగా "ఈగిల్" టీంకి దొరికిపోయాడు. వైసీపీలో కొందరు ముఖ్య నేతలకు కొండారెడ్డి సన్నిహితంగా ఉంటూ, వారి పార్టీలకు డ్రగ్స్ సరఫరా చేస్తూ, ఆ పలుకుబడితో పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడి పదవి దక్కించుకున్నాడు. కొండారెడ్డి వైసీపీలో ముఖ్యనేతలకు దగ్గరి వ్యక్తి... ఇలాంటి వాళ్లతో రాష్ట్రంలో గంజాయిని పెంచి పోషిస్తున్నారు... డ్రగ్స్ దందా నడిపిస్తూ యువత భవిత నాశనం చేసిన కొండారెడ్డి డ్రగ్స్‌తో "ఈగల్" టీంకి అడ్డంగా దొరికిపోయినా ఈ రోజు వరకు పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా చంకన వేసుకుని తిరుగుతూ డ్రగ్స్ పట్ల, యువత భవిత పట్ల జగన్మోహన్ రెడ్డి తన వైఖరి చాటుకున్నాడు. అందరూ కలిసి పోరాడాలి

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో "గంజాయి మత్తు" మాట వినిపించకూడదు అని కంకణం కట్టుకుంది. రాజకీయ ముసుగులో దాక్కుని రాష్ట్రాన్ని నాశనం చేస్తున్న "మత్తుగాళ్లను" వదిలే ప్రసక్తి లేదు. వైసీపీ పాలనలో పెరిగిన గంజాయి మహమ్మారిని కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అరికట్టుతోంది. టోల్‌ఫ్రీ నంబర్ 1972, వాట్సాప్ 8977781972 ద్వారా సమాచారం అందించమని కూటమి ప్రభుత్వం ప్రజలకు పిలుపునిస్తోంది. "డ్రగ్స్-ఫ్రీ ఆంధ్ర" కోసం అందరూ కలిసి ముందుకు సాగితే, యువత భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది.

**- స్వరూప, అనలిస్ట్**

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

## ఉపాధ్యాయుల ప్రతిభకు కొండంత ప్రోత్సాహం - లోకేష్‌కు విద్యారంగ నిపుణుల ప్రశంసలు

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం.. మరీ ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు చేస్తున్న అపారమైన కృషిని విద్యారంగ నిపుణులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు, పాఠశాలల్లో అవసరమైన సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు, టీచర్లు అందిస్తున్న సేవలకు గుర్తింపు, ప్రశంసలు, విద్యార్థుల ప్రతిభకు అవసరమైన ప్రోత్సాహకాలు వంటి మార్పులతో విద్యారంగం అగ్రపథంలో దూసుకుపోతోందని చెప్పక తప్పదు. 2019 -2024 మధ్య ఉన్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యా రంగాన్ని ఒక ప్రచార అస్త్రంగా, ప్రచారం చేసుకునే ఒక ముఖ్య మైన వనరుగా వాడుకుందని చెప్పక తప్పదు. జగన్ ఐదేళ్ల పాలనలో టీచర్లకు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎలా పొగడాలి? జగన్మోహన్‌రెడ్డిని ఎలా మెప్పించాలి? జగన్మోహన్ రెడ్డికి ఎలా భజన చేయాలి? అనే అంశాలపైనే ఆలోచించేలా గత పాలకులు దిశానిర్ధేశం చేసేవారు. విద్యార్థులను ఆకట్టుకునేలా విద్యాబోధనలో నూతన సరళిని ఎలా తీసుకు రావాలి? ఆట, పాట లు, వినూత్న రీతిలో పాఠాలను విద్యార్థులకు గుర్తుండిపోయేలా ఎలా బోధించాలి? ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను ఎలా పెంచాలి? అనే మూలాలు బూతద్దం పెట్టి వెతికినా కనిపించే పరిస్థితి లేదంటే...విద్యారంగాన్ని ఏ విధంగా భ్రష్టు పట్టించారో ఇట్టే అర్థం అవుతుంది.

### ధనార్జనే ధ్యేయంగా విద్యారంగంలో వైసీపీ పథకాలు

విద్యారంగంపై ధనార్జన చేసేందుకు మాత్రమే వైసీపీ పాలకు లు పథకాలను రూపొందించారు. నాడు- నేడు అనే ఒక బూటకపు పథకంతో పాడైపోయిన పాఠశాలలకు రిపేర్లు చేయ కుండా రంగులద్ది, ఆ రంగులతో ప్రజల కళ్లు కప్పాలని జగన్మో హన్‌రెడ్డి, తన పార్టీ నాయకులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలం అయ్యాయి. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొం దించకుండా రంగులేస్తే మా బిడ్డల భవిష్యత్తు బాగుపడుతుందా? అని పేద, మధ్యతరగతి, బడుగు, బలహీనవర్గాలకు చెందిన తల్లిదండ్రులు ఆలోచించారు. రంగులతో తమ కళ్లు కప్పాలని చూసిన వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడి ప్రతిపక్ష హోదాకు కూడా నోచుకోలేని దుస్థితిలోకి నెట్టారంటే విద్యారంగంపై ప్రజల ఆశలు, తమ బిడ్డల భవిష్యత్తుపై వారి ఆకాంక్షలకు అద్దం పడుతోందని రుజువైంది.

### విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సంతృప్తి

వైసీపీ పాలనలో దెబ్బతిన్న విద్యారంగం ప్రమాణాలను పెంచేం దుకు 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేపడు తున్న చర్యలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పూర్తిస్థాయి సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా తమ ఆలోచనా సరళిని మార్చుకుని, వినూత్న రీతిలో విద్యాబోధన చేయడంపై దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. వారిలోని ప్రతిభా పాఠవాలతో విద్యార్థి లకు పాఠాలను బోధిస్తూ ప్రభుత్వ మన్ననలు పొందుతున్నారు. విద్యార్థులకు బంగారు బాటలు వేసేందుకు మాత్రమే ప్రాధాన్య తనిచ్చే కూటమి ప్రభుత్వ తీరుపై అత్యంత సంతృప్తి స్థాయిలో టీచర్లు పనిచేస్తున్నారంటే కూటమి పాలనలో మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఉన్న విద్యాశాఖ, యంత్రాంగం పనితీరు ఏ విధంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు.

### ఉపాధ్యాయుల పనితీరుకు ప్రోత్సాహం

ఏ ఉపాధ్యాయుడు అయినా తాము పిల్లలకు అందించే ఉత్తమ మైన బోధనా తీరును ప్రభుత్వం గుర్తిస్తే చాలు...తమకు అదే పెద్ద అవార్డు అని భావిస్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో బోధనపైనే దృష్టిని కేంద్రీ కరించారని అనేక సందర్భాలు అద్దంపడుతున్నాయి. అంతే కాదు...ఉపాధ్యాయుల వినూత్నరీతిలోని బోధనా పద్ధతులను విద్యాశాఖ మంత్రి లోకేష్ కూడా గుర్తించడం, వారిని అభినం దించడం, ప్రతిభను ప్రోత్సహించడం, సత్కరించడం వంటి చర్యలు చేపట్టడంతో ఉపాధ్యాయులు మరింత రెట్టింపు ఉత్సాహంతో విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. గతంలో ఇలా ఉపాధ్యాయుల ప్రతిభను ప్రోత్సహించిన ఘటనలు అరుదు. విద్యార్థులకు తమదైన శైలిలో, తమ యొక్క పూర్తిస్థాయి నైపుణ్యాన్ని ఉపయో గించి అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పడానికి ఉపాధ్యాయులు రాష్ట్రవ్యాప్తంగా పోటీపడుతున్నారు. తమ పనితీరును ప్రభుత్వం మెచ్చుకోవాలని, తమకు మరింత గుర్తింపు రావాలని ఉపాధ్యా యుల్లో కసి, పట్టుదల పెరిగాయంటే దానికి కారణం మంత్రి లోకేష్ అని చెప్పక తప్పదు..ఎవరైనా ఒప్పుకోక తప్పదు. ఎందు కంటే గతంలో పనిచేసిన విద్యాశాఖ మంత్రులు ఉపాధ్యాయుల టాలెంట్‌ను గుర్తించడం, వారిని ప్రోత్సహించడం వంటి చర్యలు చేపట్టిన ఘటనలు నామమాత్రం. నేడు లోకేష్ టాలెంట్ ఉన్న ప్రతి ఉపాధ్యాయుడి ప్రోత్సహిస్తూ వారిలో మరింత ఉత్సాహాన్ని పెంచుతున్నారు. దీనిద్వారా విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందుతోంది. ఇటీవలి కాలంలో మంత్రి నారా లోకేష్ గుర్తిం చిన కొంతమంది ఉపాధ్యాయుల ప్రతిభ, ఇతర ఘటనలు క్లుప్తంగా పరిశీలిస్తే..

### టీచర్ వెంకట చంద్ర, కోటకందుకూరు గ్రామం

ఆళ్లగడ్డ మండలం, కోటకందుకూరు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూలు టీజీటీ మ్యాథ్స్ టీచర్‌గా పనిచేస్తున్న వెంకటచంద్ర అనే ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఆటపాటల రూపంలో గణితం సబ్జె క్టును బోధిస్తూ వారిలో గణితం సబ్జెక్టు అంటే భయాన్ని పోగొట్టే ప్రయత్నాన్ని చేశారు. అంతేకాదు బోర్డుపైన మాత్రమే కాకుండా పాఠశాల క్రీడాప్రాంగణంలోనూ గణితం సబ్జెక్టును బోధిస్తున్నారు. అక్కడితో ఆగకుండా విద్యార్థులకు కోలాటం, చెక్కభజన, కర్ర సాము నేర్పడం, వివిధ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడం వంటి పనులు చేస్తున్నారు. ఈ టీచర్ ప్రతిభను, వృత్తిపట్ల, విద్యా ర్థుల భవిష్యత్తుకు బంగారుబాటలు వేయడం పట్ల ఉన్న అంకిత భావాన్ని మంత్రి లోకేష్ ఎక్స్ ఖాతాలో అభినందించారు.

### సీతంపేట ట్రైబల్ వెల్ఫేర్ స్కూలు సిబ్బందికి అభినందనలు

స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని దేశమంతా వ్యాప్తి చేసిన వందే మాతరం గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా, సీతంపేటలోని, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో విద్యార్థులతో భారతదేశం మ్యాప్, వందేమాతరం/150 ఏళ్లు రూపంలో విద్యార్థులతో ప్రదర్శన ఇచ్చారు. ఇది సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతూ మంత్రి నారా లోకేష్ దృష్టికి వచ్చింది. వెంటనే సదరు పాఠశాల సిబ్బందిని మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా ప్రశంసించారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిచేలా వినూత్న రీతిలో చేసిన ప్రయత్నాన్ని కొనియాడారు.

### ఫిరోజ్ బాషా అంకితభావానికి హ్యాట్సాఫ్

భావిపౌరుల తలరాత మార్చేలా విద్యను బోధిస్తూ, అం దమై న అక్షరాలు పొందికగా రాయడం నేర్పిస్తూ, ఆదర్శంగా నిలు స్తున్న పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు మెయిన్ పాఠశా లలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్న షేక్ ఫిరోజ్ బాషాను మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా అభినందించారు. ప్రతి రోజూ ఉదయం ముందుగా స్కూలుకు వెళ్లి.. సాయంత్రం అదన పు సమయం స్కూలులోనే ఉంటూ విద్యార్థులకు క్లాసులు తీసుకునే అంకితభావానికి హ్యాట్సాఫ్ చెప్పారు. పిల్లలకు నేర్పిన తెలుగు, ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ డిజిటల్ ప్రింటింగ్‌లా అం దంగా ఉందని, పిల్లలకు వివిధ సబ్జెక్టుల్లో ఉన్న భయాలను పోగొట్టేందుకు, వారిలో ఒకరిగా కలిసిపోతూ ఆటపాటలతో విద్యా బోధన చేస్తున్న ఫిరోజ్ బాషా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. స్కూల్లో ప్రస్తుతం 200 మంది పిల్లలు చదవుతున్నారంటే ఇలాంటి టీచర్ల అంకితభావమే నిదర్శనమని ప్రశంసించారు. ఇందుకు సహకరిస్తున్న తోటి టీచర్లు, సిబ్బం దికి ధన్యవాదాలు తెలిపారు.

### రమణారెడ్డి..ఎంతోమందికి మీరు స్ఫూర్తి

కరణంవారిపల్లి (కలశపాడు మండలం, వైఎస్సార్ కడప జిల్లా) బడిని గ్రామస్తుల సహకారంతో అందంగా తీర్చిదిద్దిన సెకండరీ గ్రేడ్ టీచర్ గానుగపెంట రమణారెడ్డి ఎంతో మంది లో స్ఫూర్తినినింపుతున్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. సింగిల్ టీచర్‌గా అడుగుపెట్టే నాటికి నలుగురు విద్యార్థులున్న పాఠశా లలో సంఖ్య నేడు 26 మందికి చేరడం అభినందనీయ మన్నారు. పూర్వవిద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారంతో బడిని అందమైన గుడిలా మార్చారని...ప్రతి బడి ఇలాగే అందరి సహకారంతో కార్పొరేటుకి ధీటుగా తయారు కావాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. దాతల సహకారంతో పాఠశాలకు స్మార్ట్ టీవీ, ప్రింటర్, కంప్యూటర్, సౌండ్ సిస్టం, లక్ష రూపాయలతో లైబ్రరీ పుస్తకాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సమకూర్చడం మామూలు విషయం కాదని పేర్కొ న్నారు. బడిని బాగుచేసి పిల్లలకు బంగారు భవిష్యత్తును చూపే సమగ్ర విద్యను అందిస్తున్న టీచర్ గానుగపెంట రమణారెడ్డి కృషిని మంత్రి లోకేష్ ప్రశంసించారు.

### వినూత్న బోధన.. కావేరీకి అభినందన

ప్రయత్నమే తొలి విజయం అని భావించిన మండపేట శారదా మున్సిపల్ పాఠశాలలో ఎస్‌జీటీ (సింగిల్ టీచర్)గా పనిచేస్తున్న అమలదాసు కావేరిని మంత్రి లోకేష్ ఎక్స్ వేదికగా అభినందించారు. అసలు విద్యార్థులే లేని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 11కు పెంచిన టీచర్ కావేరీ ప్రయత్నాలను ప్రశం సించారు. పిల్లల వయసు, ఆలోచనలకు తగ్గట్లు వినూత్నమైన బోధనా పద్ధతులతో పాఠాలు చెబుతున్నారని, ఆటపాటలతో చదువు నేర్పిస్తూ, నైతిక విలువలు, సంస్కృతి సంప్రదాయాలు, దేశభక్తిని బోధించడం చాలా సంతోషకరమైన అంశమని తెలిపా రు. ఎఫ్ఎల్ఎన్, టీఎల్ఎమ్, రీల్స్ తయారు చేసి సోషల్ మీడి యా ద్వారా ప్రచారం చేయడం ప్రశంసనీయమని, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేసిన టీచర్ కావేరీ కృషి చాలామందికి స్ఫూర్తినిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

### ఆడుతూ పాడుతూ గంగాధర్ పాఠాలు

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడానికి, వారితో ఆడుతూ పాడుతూ, పునాది అభ్యసనాల ద్వారా విద్యా వికాసానికి పాటు పడుతున్న అనకాపల్లి జిల్లా..పరవాడ మండలం బాపడుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సింగిల్ టీచర్ కొరుపోలు గంగాధర్‌ను లోకేష్ ప్రశంసించారు. పురాతన వస్తువులు సేక రించి GR.Antiques పేరుతో బడిలో ప్రదర్శించి.. వాటి చరిత్రను, ఉపయోగాన్ని పిల్లలకు వివరించిన తీరు బాగుందని పేర్కొన్నారు. వినూత్న బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యసనా లను లక్షలాది ఫాలోవర్లు ఉన్న మీ GR. Antiques సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా ప్రచారం చేయడం సంతోషదా యకమని తెలిపారు. గంగాధర్ టీచర్ చేస్తున్న కృషి మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు.

### టీచర్ సౌజన్యకు ప్రశంసలు

బాపట్ల పట్టణం, వృక్షనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వర్తిస్తున్న యాతం సౌజన్య వినూత్న విద్యాబోధన పిల్లల సమగ్ర విద్యా, విజ్ఞాన వికాసానికి దోహదపడుతోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అంతేకాదు సౌజన్య సేవలకు అభినందనలు తెలిపారు. DIKSHA ప్లాట్ ఫాంలో ఈ-కంటెంట్ తయారు చేయడం, టీచర్ HAND BOOK రాయడం, ప్రశ్నాపత్రాల తయారీ, ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్‌గా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ మిషన్‌లో భాగం కావడం చాలా సంతోషని పేర్కొన్నారు. FLN, జాదూయి పిఠరా కిట్లను ఉపయోగిస్తూ పిల్లలకి అర్థమయ్యేలా పాఠాలు చెబుతున్న తీరు స్ఫూర్తిగా నిలుస్తోందని, వినూత్న విద్యా బోధన, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఎలా తయారు చేయాలి? కిట్లు ఎలా ఉపయోగించుకోవాలి? అనే అంశాలపై చేసిన వీడియోలను SOWJANYATLM అనే యూట్యూబ్ ఛానెల్‌లో పోస్ట్ చేసి కోట్లాదిమందికి చేరుస్తున్న సౌజన్య టీచర్‌కు మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలి పారు.

### మీ బోధన ఆకట్టుకుంటోంది..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మం డలం, చింతలూరు గ్రామం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఉడతా వెంకటేశ్వరరావుకు లోకేష్ ఎక్స్ వేదికగా అభినందించారు. మీరు బోధిస్తున్న Activity Based Learning పద్ధతులు చాలా బాగున్నాయని, పిల్లలకు TaRL(Teaching at Right Level) కిట్, క్షేత్ర పర్యటనలు, ప్రయోగాల ద్వారా బోధిస్తున్న తీరు ఆకట్టుకునేలా ఉందని పేర్కొన్నారు. మీ పాప ఉడతా వైష్ణవిని ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తూ, ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచిన మీకు అభినందనలు అని తెలిపారు. బడి ఆవరణలో కిచెన్ గార్డెన్ ద్వారా కూరగాయలు, న్యూట్రీ గార్డెన్ ద్వారా పండ్లు పండిస్తూ.. పిల్లలకు సేంద్రియ వ్యవసాయం, పోషక విలువల గల ఆహారం, పర్యావరణ పరిరక్షణ గురించి బోధిస్తున్న తీరు స్ఫూర్తిగా నిలుస్తోందని పేర్కొన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సామాజిక అంశాలు, వినూత్న బోధనా పద్ధతుల గురించి విద్యార్థుల్లో చైతన్యం నింపే వీడియోలు చాలా బాగున్నాయని మంత్రి కొనియాడారు.

### సామెతలు, సూక్తులు..కౌసల్య బోధన

అనంతపురం జిల్లా, గుమ్మఘట్ట మండలం, పైదొడ్డి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న బుకెరామిరెడ్డిపల్లి కౌసల్య బోధనా పద్ధతిని లోకేష్ అభినందించారు. విద్యార్థులలో ఒకరిగా మారి ఆటపాటలతో అల రిస్తూ సామెతలు, సూక్తులతో పాఠాలు బోధిస్తున్న కౌసల్య టీచర్‌కు అభినందనలు అని పేర్కొన్నారు. English made easy, Lets learn with techniques అనే విధానంలో విద్యార్థులకు ఇంగ్లీష్, మ్యాథ్స్ సులువుగా నేర్పించడం ప్రశంసనీయని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా మీరు చేస్తున్న ఎడ్యుటైన్ మెంట్ కంటెంట్ చాలా బాగుందని ప్రశంసించారు.

### విద్యార్థి నాగవైష్ణవికి మంత్రి భరోసా

నా పేరు నాగవైష్ణవి, నేను జెడ్పీహెచ్ స్కూల్, ఎన్.పి.కుంట కదిరిలో 10వ తరగతి చదువుతున్నాను. నేను మాక్ అసెంబ్లీకి సెలెక్ట్ అయ్యాను. ఇప్పుడు లిస్టులో నా పేరు రాలేదు సార్. ఎంతో కష్టపడి చదివాను, పోటీల్లో నెగ్గాను. సార్ దయచేసి నాకు న్యాయం చేయండి...అని ట్విట్టర్ ద్వారా అడిగితే మంత్రి లోకేష్ తక్షణమే స్పందించి.. తల్లీ నువ్వేమీ అధైర్యపడకు. నేను మాట ఇస్తున్నాను. మాక్ అసెంబ్లీలో నువ్వు తప్పకుండా పాల్గొంటావు అని భరోసా ఇచ్చారు. సంబంధిత అధికారులకు కూడా ట్విట్టర్ వేదికగా ఆదేశాలు ఇచ్చారు.

ఇలా మంత్రి లోకేష్ ప్రతి విషయంలోనూ టీచర్లను ప్రోత్సహిస్తూ, అభినందిస్తూ, ప్రశంసిస్తూ చేస్తున్న ప్రోత్సాహం విద్యారంగాన్ని అగ్రపథంలోకి దూసుకెళ్లేలా చేస్తోంది. విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు, గత వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిన కీలకమైన విద్యా రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు ఒక విద్యార్థిలా నిరంతరం అహర్నిశలు శ్రమిస్తున్నారు. విద్యారంగంలోని కీలకమైన యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ముందుకు సాగుతున్నారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ మంత్రి లోకేష్ చేస్తున్న కృషి ఫలితంగా భావిపౌరుల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని...ప్రపంచాన్ని శాసించే స్థాయికి తెలుగువారు వెళతారని నమ్మకాన్ని ఈ రాష్ట్రానికి కల్పిస్తున్నారు.

*- కొడాలి మునీంద్ర, సీనియర్ జర్నలిస్ట్, పొలిటికల్ అనలిస్ట్*

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆమదాలవలస (చైతన్యరథం): నియోజకవర్గంలోని పొందూరు మండలంలో రాపాక గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ఎప్పటికప్పుడు మద్దతుగా నిలిచే విధంగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. రైతులకు కనీస సహాయక ధర లభించేలా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ధాన్యంలో తేమ శాతం ఉన్న ఇటీవల కాలంలో సంభవించిన తుఫాన్ వలన ధాన్యం రంగు మారినప్పటికీ ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మరియు తూకం, రవాణా, చెల్లింపుల విషయంలో ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని సూచించారు. రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరేలా చర్యలు కొనసాగుతాయని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, కొనుగోలు కేంద్ర సిబ్బంది, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతన్నా ! మీకోసం.. దొన్నుదొర

**• అరకువేలిలో అన్నదాత మీ కోసం కార్యక్రమం**



అరకువేలి (చైతన్యరథం): అనంతగిరి మండలం కొత్తూరు పంచాయితీ పలు గ్రామాల్లో నాయకులు, సచివాలయం సిబ్బందితో కలిసి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర పర్యటించారు. అన్నదాత సుఖీభవ.. అన్నదాత మీ కోసం.. కార్యక్రమం చేస్తూ లబ్ధి పొందిన రైతులకు అన్నదాత సుఖీభవ ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం దొన్నుదొర మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం కర్షకులకు ఎప్పుడూ అండగా ఉంటుందని, మన ముఖ్యమంత్రి రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి అని, ఎప్పుడూ రైతులకు అండగా ఉంటారని అన్నారు. గత ప్రభుత్వం లాగా కాకుండా ఏడాదికి రూ.20,000 అర్హులైన ప్రతి రైతుకి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. వారం రోజులు సచివాలయం సిబ్బందితో కలిసి అన్నదాత సుఖీభవ... వారోత్సవాలు జరపాలని.. అలాగే క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు తమ పై టీడీపీ యాప్‌లో మీరు తీసుకున్న ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సారా సీతయ్య మండల అధ్యక్షులు సోవేరి సుబ్బారావు ఉపాధ్యక్షులు మజ్జి భీమరాజు కాశీపట్నం సన్యాసి రావు క్లస్టర్ బిడ్డ మహేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ, పల్లి సింహాచలం ప్రధాన కార్యదర్శులు సారా సీతయ్య సన్నిబాబు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# హాకీకి పూర్వవైభవం తీసుకురావాలి : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖ (చైతన్యరథం): హైదరాబాద్ గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్ తరహాలో కొమ్మాది క్రీడా ప్రాంగణంలో టర్ఫ్ మైదానాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. తమిళనాడులోని చెన్నై, మధురైలో ఈనెల 28 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు జరగనున్న హాకీ మెన్స్ (జూనియర్) వరల్డ్ కప్ పోటీల ట్రోఫీని జిల్లా పరిషత్ సమీపంలోని అంకోసా భవనంలో ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, పి. విష్ణుకుమార్ రాజు, సీ. హెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్‌తో కలిసి సోమవారం గంటా ఆవిష్కరించారు. గంటా మాట్లాడుతూ.. టర్ఫ్ మైదానాల ఏర్పాటుతో దేశీయ ఆటగాళ్లకు అంతర్జాతీయ స్థాయి ఆట తీరు.. మెళకువలు నేర్చుకోవచ్చని చెప్పారు. కూటమి ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. హాకీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చాణక్యరాజు మాట్లాడుతూ.. ఒడిశాలో 24 టర్ఫ్ మైదానాలు, పంజాబ్లో 14 ఉంటే.. ఏపీలో కేవలం 3 టర్ఫ్ మైదానాలు మాత్రమే ఉన్నాయన్నారు. మరిన్ని మైదానాలను క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# జగన్మోహన్‌రెడ్డికి ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్ట్రాంగ్ కౌంటర్



విజయనగరం (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి తెలుగుదేశం పార్టీ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో రైతుల కోసం చేసిన మంచి పనులు ఏమున్నాయని ప్రశ్నించారు. జగన్ పాలనలో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని ధ్వజమెత్తారు. అన్నదాతలు వైసీపీ హయాంలో చాలా నష్టపోయారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో రెండు విడతలుగా 'అన్నదాత సుఖీభవ' నిధులు విడుదల చేశామని స్పష్టం చేశారు. సోమవారం ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు. రైతులకు ఇప్పటికే రూ.14,000 ఇచ్చామని చెప్పుకొచ్చారు. త్వరలో మూడో విడతగా రూ.6,000 విడుదల చేస్తామని పేర్కొన్నారు. మొత్తం సంవత్సరానికి రూ.20,000 అన్నదాతలకు సహాయం చేశామని తెలిపారు. ప్రకృతి విపత్తుల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ఫీల్డ్‌లోకి వచ్చి చర్యలు చేపట్టారని గుర్తుచేశారు. రైతాంగం ఎన్డీఏ నాయకత్వానికి పూర్తిగా అనుకూలంగా ఉందని తెలిపారు. జగన్ నాంపల్లి కోర్టుకు హాజరు కావడాన్ని కూడా పూర్తిగా రాజకీయ ర్యాలీగా మార్చారని విమర్శలు చేశారు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు. ఏపీకి పెట్టుబడులు భారీగా వస్తున్నాయని.. ఇదంతా చంద్రబాబు నాయకత్వం వల్లే సాధ్యమవుతోందని వివరించారు. విశాఖపట్నంలో నిర్వహించిన సమ్మిట్‌లో రూ.12 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏపీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల ఆధ్వర్యంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని పేర్కొన్నారు. సీఎం సతీమణి నారా భువనేశ్వరి ప్రజల్లో మమేకమై వారి ప్రశంసలు అందుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను నెంబర్ వన్ రాష్ట్రంగా చేస్తామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

# నిర్లక్ష్యం వద్దు... పార్టీతోనే నాయకుల గుర్తింపు : మంత్రి అనిత



నక్కపల్లి (చైతన్యరథం): 'తెలుగుదేశం పార్టీ ఉంటేనే నాయకులుగా మనలాంటి వారికి గుర్తింపు ఉంటుందని' హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం సారిపల్లి పాలెంలోని తన క్యాంపు కార్యాలయం వద్ద పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన వివిధ టీడీపీ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. తొలుత జిల్లా అధ్యక్షుడు తాతయ్య బాబుతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, పార్టీ జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదుర్కొన్న కార్యకర్తలు, నాయకుల సమష్టి కృషితో ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారం వచ్చింది కదా అని ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు. పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు ఉంటుంది. కష్టపడి పనిచేసే వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుంది. స్థానిక ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. పదవులను అలంకరణగా కాకుండా బాధ్యతగా భావించాలి. నర్సీపట్నం అడ్డ రోడ్డు రహదారి అభివృద్ధి పనులు త్వరలోనే మొదలవుతాయి. రానున్న ఎన్నికల నాటికి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఉద్యోగం సమకూరేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి అనిత పిలుపునిచ్చారు.

# 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే ప్రభుత్వ లక్ష్యం

**• కొవ్వూరులో రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన మంత్రులు నాదెండ్ల, కందుల దుర్గేష్**



కొవ్వూరు (చైతన్యరథం): తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ చాగల్లులో పర్యటించారు. చాగల్లులోని రైతు సేవా కేంద్రాన్ని మంత్రులు పరిశీలించారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అమలు చేస్తోన్న సంస్కరణలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలవుతున్నాయనే అంశాలపై వారు పరిశీలించారు. అమలు తీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. "రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం అందించిన భరోసాతో అన్నపూర్ణ లాంటి తూర్పుగోదావరి జిల్లా రైతులు ఉత్సాహంగా పంటలు పండించడం అభినందనీయం. రైతులను ఆదుకునే దిశగా రైస్ మిల్లర్లు కృషి చేయాలి. రైతులకు కనీస మద్దతు ధర కల్పించేలా ప్రయత్నించాలి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 32 వేల లారీలు, ట్రాక్టర్లతో ధాన్యాలను మిల్లులకు చేర్చే ప్రయత్నం చేస్తున్నాం. 16వేల మంది సిబ్బందితో రైతు సేవా కేంద్రాలు రైతులకు సేవలందిస్తున్నాయి. రైతులు ఎక్కడ ఉన్నా తన వాట్సప్ నెంబర్‌తో ఉన్నచోటనే ధాన్యాన్ని అమ్ముకునే వినూత్న విధానాన్ని తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది. కొవ్వూరు నియోజకవర్గంలో ధాన్యం సేకరణ 80 శాతం పూర్తి అయింది" అని తెలిపారు.

## పాఠశాల చిన్నారుల సమక్షంలో ఎమ్మెల్యే అదితి జన్మదిన వేడుకలు

విజయనగరం (చైతన్యరథం): విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, అధికారులు స్థానిక ఉద్యోగులు ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయనగరం ప్రేమ సమాజం, పినవేమలి ఏబీసీబీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, ప్రత్యేక ప్రతిభావంతుల పాఠశాలలో చిన్నారులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీసీ కాలనీ బాలికల వసతి గృహానికి వెళ్లి విద్యార్థినులతో గడిపారు.

## రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట : కళా వెంకట్రావు

చీపురుపల్లి(చైతన్యరథం): రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. చీపురుపల్లి మండలం మెట్టపల్లిలో 'రైతన్న మీ కోసం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. మెట్టపల్లి గ్రామంలోని రైతులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, అధికారులతో మాట్లాడి త్వరితగతిన వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేద్దాం

**● టీడీపీ జోన్ 2 కోఆర్డినేటర్ వెంకట సుజయ్ కృష్ణరంగారావు అధ్యక్షతన కాకినాడ జిల్లా సమీక్షా సమావేశం**



కాకినాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ (టీడీపీ)ని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా, టీడీపీ జోన్ 2 కో-ఆర్డినేటర్, ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు సోమవారం కాకినాడ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా, జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి నేరుగా వారి అభిప్రాయాలు, సూచనలను ఆయన స్వీకరించారు.ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో నెలకొన్న రాజకీయ, సామాజిక పరిస్థితులను, ప్రజా సమస్యలను జోన్ కో-ఆర్డినేటర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా, నియోజకవర్గ స్థాయిలో పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీల పనితీరు, వాటిని మరింత క్రియాశీలం చేయడంపై చర్చించారు. అనంతరం, జిల్లా నాయకులు, కార్యకర్తలు తమ వ్యక్తిగత, పార్టీ సంబంధిత వినతులను కో-ఆర్డినేటర్‌కి సమర్పించారు. ఈ సందర్భంగా సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ... ప్రతి కార్యకర్తను కలుపుకొని పోతూ, జిల్లాలో టీడీపీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, వరుపుల సత్య ప్రభ, పిఠాపురం టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ,ఎమ్మెల్సీలు పేరబత్తుల రాజశేఖర్, కర్రీ పద్మ శ్రీ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ సిటీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, రూరల్ పార్టీ కో-ఆర్డినేటర్లు పిల్లి సత్యనారాయణ మూర్తి, కటకంశెట్టి ప్రభాకర్, తోట నవీన్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, నిమ్మకాయల రంగనాథ్, స్టేట్ సెక్రటరీ ఎస్.వి.ఎస్. అప్పలరాజు, కళా సత్తిబాబు, కాకినాడ రామారావు, మేక లక్ష్మణ మూర్తి, కొల్లా బత్తుల అప్పారావు, పోతుల మోహన్ రావు తదితరులు , నాయకులు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాలోకి సొమ్ము జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది

**●రాజవోలు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రైతులు వద్దనుండి ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాలకు సొమ్మును జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని, రైతు సంక్షేమమే ధ్యేయంగా కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం రాజవోలు గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ వ్యవసాయ సంక్షోభాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి కూటమి ప్రభుత్వం నూతన విధానాలతో ముందుకు వెళుతుందని, డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకునేందుకు రైతులకు సబ్సిడీలో అందిస్తుందని, బిందు సేద్యంతో ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని అన్నారు. రైతులందరూ ఒకే పంటను ఎంచుకోకుండా డిమాండ్ ఆధారిత పంటలను పెంచడం వలన రైతులకు లాభదాయకంగా ఉంటాయని, అధిక మోతాదులో రసాయనాలు వాడకుండా పంటను సాగుచేయాలని, రసాయనాలు తగ్గించి ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం వలన ఆరోగ్యకరమైన పంటలు పండుతాయని అన్నారు. డ్రోన్లు, యాంత్రీకరణ వినియోగం భూసార పరీక్షలు వంటి అధునాతమైన విధానాలను రైతులు అవగాహన చేసుకోవాలని కోరారు. అనంతరం రైతుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ నందు వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, సొసైటీ చైర్మన్ వల్లూరి చెంచురాజు, నిమ్మలపూడి రామకృష్ణ, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో సునీల్ ఆర్స్ స్ట్రాంగ్, గాలి వెంకటేశ్వరరావు, వ్యవసాయక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలి : ఎమ్మెల్యే వనమాడి

**● జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**



కాకినాడ (చైతన్యరథం): నగరంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను రక్షించాలని కోరుతూ కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలికి ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ చీడీలపోర నుండి అక్షర స్కూల్ మార్గంలో గోడారిగుంట వరకు ఉన్న రహదారికి ఇరువైపులా ప్రభుత్వ ఖాతాలో ఉన్న భూములను కొంత మంది ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, గతంలో చీడిలపోర ప్రాంతంలోని ప్రభుత్వ భూముల్లో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, సామాజిక భవనాలు, కుల సంఘాల భవనాల నిర్మాణాల కోసం కౌన్సిల్ తీర్మానాల ద్వారా సుమారు 20 ఎకరాలకు పైగా భూమి కేటాయించినట్లు గుర్తుచేశారు. ఇటీవలి కాలంలో కొంత మంది వ్యక్తులు ఆ స్థలాల్లో అడ్డదారుల్లో భూములను పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వ భూములను యథాతథంగా కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి. చైర్మన్ బచ్చు శేఖర్, తుమ్మల రమేష్, మాజీ కార్పొరేటర్లు పలివెల రవి అనంత కుమార్, ఒమ్మి బాలాజీ, గుమ్మళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

**●ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**



ఏలూరు (చైతన్యరథం): రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అన్నదాతల్లో అవగాహన కోసం "రైతన్నా.. మీకోసం" పేరుతో సోమవారం నుంచి డిసెంబర్ 2 వరకూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసిన ఏలూరు ఎంపీ.. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలనే లక్ష్యంతో పోలవరం సహా అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే అన్ని ప్రాజెక్టులకు సకాలంలో నీరు విడుదల చేస్తున్నామని చెప్పారు. చిన్న, పెద్ద నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణ పనులన్నీ వేగంగా చేపట్టడంతోపాటు, డ్రిప్, స్ప్రింక్లర్ సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని, బిందు సేద్యంపై 100% రాయితీ పథకాన్ని పునరుద్ధరించామని, తాజాగా రైతన్నల కోసం కిసాన్ డ్రోన్ సేవలు కూడా తీసుకొచ్చామని ఎంపీ చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20,000 ఇస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే రెండు విడతల్లో రాష్ట్రంలోని 46,86,838 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.14 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఇది దేశంలోనే రికార్డు అని, మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయి సహాయం రైతులకు అందించిన ప్రభుత్వం లేదన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. వరి, పెసర, మినుము వంటి పంటలతో పాటు తొలిసారిగా పొగాకును కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో పొగాకు రైతులు అదనంగా పండించిన వర్జీనియా పొగాకు కొనుగోలుకు తాను కేంద్రాన్ని ఒప్పించడం ద్వారా పొగాకు రైతులకు దాదాపు 150 కోట్ల లబ్ది చేకూరిన విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు గతంలో హెక్టారుకు 17వేల రూపాయలు మాత్రమే ఇస్తుండగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని 8000 పెంచి మొత్తం 25000 ఇస్తున్నామని చెప్పారు. రైతులకు అదనపు ఆదాయంగా ఉంటున్న పశుసంవర్ధక రంగాన్ని కూడా ప్రోత్సహిస్తూ పాలు, మాంసం ఉత్పత్తి పెంపుదలకు చర్యలు చేపట్టామని, మెరుగైన పౌల్ట్రీ పాలసీని తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల్లోనే సూపర్ సిక్స్ సహా హామీలన్నీ అమలు చేసి రికార్డు సృష్టించమన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో 7.92 లక్షల మంది రైతులకు 141.25 కోట్ల రాయితీతో 4.22 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేసామని, రబీలో 11.77 కోట్లతో 57,500 క్వింటాళ్ల విత్తనాలు ఇచ్చామని ఎంపీ చెప్పారు. ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50తో విద్యుత్ సరఫరా చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.

వీటితోపాటు రాష్ట్రంలో ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్) పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా 13 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే విధంగా ఇటీవల జరిగిన విశాఖ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా వరి, గోధుమ, మొక్కజొన్న, చెరకు, మామిడి, కోకో, పామాయిల్, కొబ్బరి, నిమ్మ, కూరగాయలు వంటి పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారని, ఈ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయటం రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. వీటి వలన రైతులు తమ ఉత్పత్తులను స్థానికంగానే విక్రయించుకునే వెసులుబాటు లభించడంతో పాటు గిట్టుబాటు ధర పొందడానికి వీలుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని స్థానికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పెరుగుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఈ విధంగా రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జిల్లాలో రైతులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి చేస్తున్న కృషిని వివరించే "రైతన్నా.. మీకోసం" కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారులను, రైతు సంఘాల నేతలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

# దుప్పలపూడిలో రైతన్నా... మీ కోసం కార్యక్రమం



అనపర్తి (చైతన్యరథం): రసాయన ఎరువులు ఎక్కువగా ఉపయోగించడం ద్వారా భూమిలోని సారం తగ్గి వాతావరణం కలుషితం కావడమే కాకుండా... పండి పంట సైతం విషపూరితమౌతుందని రైతులు ఇకపై సేంద్రీయ ఎరువులు ఉపయోగించి పంటలు పండించాలని నియోజకవర్గ టీడీపీ నాయకుడు నల్లమిల్లి మనోజ్‌రెడ్డి పిలుపునిచ్చారు. రైతన్నా... మీ కోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం కూటమి నాయకులు, రెవెన్యూ, అగ్రికల్చర్ అధికారులతో కలిసి నియోజకవర్గంలోని దొప్పలపూడిలో పర్యటించారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను రైతులకు వివరించి రైతులంతా రసాయన ఎరువులు మానేసి సేంద్రీయ ఎరువులు వాడి పంటలను విషపూరితం కాకుండా కాపాడుకోవాలన్నారు. రోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు రైతులంతా భాగస్వామం కావాలన్నారు.

## విజయవాడ మున్సిపల్ స్టేడియం అభివృద్ధిపై సమీక్షా

**●నమూనా చిత్రాలు పరిశీలించిన ఎంపీ కేశినేని శివనాథ్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు**




విజయవాడ (చైతన్యరథం): ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధి, పునరుద్ధరణ పనులపై సోమవారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలోని శాప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్, శాప్ ఎమ్.డి భరణితో పాటు శాప్, డైరెక్టర్లు, అధికారులు, ఆర్కిటెక్చర్లు పాల్గొన్నారు. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియం, బందర్ రోడ్‌లోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం, పశ్చిమ నియోజకవర్గం విద్యాధరపురం మున్సిపల్ క్రీడా ప్రాంగణాలను పూర్తిగా పరిశీలించినట్లు ఆర్కిటెక్చర్లు తెలిపారు. అలాగే ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం పునరుద్ధరణకు సంబంధించిన నమూనా చిత్రాలను ప్రదర్శించి వివరాలు తెలియజేశారు. ఎంపీ కేశినేని శివనాథ్, శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు అందుకు సంబంధించి పలు సలహాలు, సూచనలు చేయటంతో పాటు కొన్ని మార్పులు చేయాల్సిందిగా సూచించారు. ఇందిరాగాంధీ స్టేడియానికి సంబంధించి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆధునిక సదుపాయాల ఏర్పాటు, క్రీడాకారులకు అవసరమైన వసతుల విస్తరణ, స్థానిక క్రీడా కార్యకలాపాల ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశంలో నగరంలోని స్టేడియాలను అభివృద్ధి చేసేందుకు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఈ స్టేడియాల అభివృద్ధికి సంబంధించిన సమగ్ర నివేదికలు త్వరితగతిన సమర్పించాలన్నారు.

## మైలవరంలో ఘనంగా రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలు

**●ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో కలిసి ప్రారంభించిన మాజీ మంత్రి, కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం**



మైలవరం (చైతన్యరథం): పట్టణంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి క్రీడాప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలను మాజీ మంత్రి, కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం క్రీడాకారులతో పరిచయం చేసుకుని వారి క్రీడా నైపుణ్యాన్ని ప్రశంసించారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన జట్లను అభినందిస్తూ, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన వంటి విలువలు పెంపొందుతాయని నెట్టెం రఘురాం గారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత క్రీడల్లో ముందుకు రావడం రాష్ట్ర భవిష్యత్తుకు శు భ సూచకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మైలవరంలో రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణ యావత్ నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొంటూ, ఇలాంటి పోటీలు యువతను క్రీడల వైపుమరింత ప్రోత్సహిస్తామన్నారు.

## వ్యవసాయాన్ని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసింది

**●పంచసూత్రాల ద్వారా రైతులకు మేలు చేస్తాం : దేవినేని ఉమా**

విజయవాడ (చైతన్యరథం): వ్యవసాయాన్ని కూలదోసి, రైతులను దెబ్బతీసిన వైసీపీ ప్రభుత్వంపై టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతన్నా మీకోసం కార్యక్రమం'లో భాగంగా గొల్లపూడిలో రైతులతో సమావేశమై మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల్లో వైసీపీ పాలన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేసి రైతులను రోడ్డుపాలుచేసిందని ఆయన విమర్శించారు. వైసీపీ ప్రబుత్వం రైతుకు చేయాల్సిన మేలు చేయకపోగా, వరుస వైఫల్యాలతో వ్యవసాయం నష్టాల్లో కూరుకుపోయేలా చేసిందని అన్నారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయకత్వంలోని ప్రస్తుత కూటమి ప్రభుత్వం పంచసూత్రాల ద్వారా వ్యవసాయాన్ని పునర్నిర్మాణ దిశగా తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసి, రైతుకు స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలు అన్నదాతలకు కొత్త ఆశలు నింపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. వాతావరణ మార్పులకు తట్టుకునేలా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం అత్యవసరమని వివరించారు.


## భోగరాజు పట్టాభిసీతారామయ్య జీవితం ఆదర్శప్రాయం: మంత్రి కొల్లు



మచిలీపట్నం (చైతన్యరథం): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భోగరాజు పట్టాభిసీతారామయ్య జీవితం నవతరానికి ఆదర్శప్రాయమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పట్టాభిసీతారామయ్య 146వ జయంతి సందర్భంగా మచిలీపట్నంలో వారి విగ్రహానికి నివాళులర్పించారు. స్వతంత్ర్య పోరాటంలో సీతారామయ్య పోరాటం అచంచలం. స్వాతంత్ర్య అనంతరం జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పని చేశారు. భారత ప్రధాని పదవికి అత్యధిక ఓట్లు వచ్చినప్పటికీ గాంధీ కోరిక మేరకు ఆ పదవిని వదులుకున్నారు. ఆంధ్రా బ్యాంకు, కో-ఆపరేటివ్ సంస్థలను ఏర్పాటు చేసి పేదలకు తోడుగా నిలిచారు. అటువంటి మహనీయుని ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. అంతటి మహనీయునికి స్మారక భవనం నిర్మాణానికి యూనియన్ బ్యాంకు నిధులు సమకూర్చేందుకు ముందుకొచ్చినప్పటికీ.. స్థలం కేటాయింపుకు కౌన్సిల్లో తీర్మానం చేయనీయకుండా పేర్ని నాని అడ్డుకున్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, అడ్డుకున్నా స్మారక భవనాన్ని నిర్మించి తీరుతామని, పట్టాభి సీతారామయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గత పాలకులు సాగును నిర్లక్ష్యం చేసి తమ బాగుపై శ్రద్ధ పెట్టారు

**● రైతన్నా మీకోసం కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**



**రాష్ట్రాన్ని రైతు ఆత్మహత్యల్లో అగ్రస్థానంలో నిలిపింది..**

చిలకలూరిపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నందునే సకాలంలో రైతుల ఉత్పత్తుల కొనుగోళ్లు, మద్దతు ధరల అమలు సాధ్యమైందని, నూతన సాగు విధానాలతో రాష్ట్ర వ్యవసాయరంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలన్న గట్టి పట్టుదలతో సీఎం ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నాదెండ్ల మండలంలో కూటమిప్రభుత్వం నూతనంగా నిర్మించిన రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. ముఖ్యమంత్రి రైతాంగానికి రాసిన లేఖతో పాటు, ప్రభుత్వం అమలుచేయాలనుకుంటున్న నూతన సాగువిధానాలు.. అందించే సబ్సిడీలు, ప్రోత్సాహకాలను వారికి తెలియచేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో రైతులు, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**గత పాలకుల అసమర్థ పాలన**

వేరుకు.. కాడకు, ఆలుగడ్డకు ఉల్లిగడ్డకు తేడా తెలియని గత పాలకుల అసమర్థ పాలనతో రైతుఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, వారు తమ బాగోగులపై శ్రద్ధ పెట్టి, సాగును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్ర రైతులకు మేలు జరిగి.. రాష్ట్ర వ్యవసాయరంగం దేశానికే ఆదర్శంగా నిలవాలంటే చంద్రబాబు నాయకత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ఏ విధమైన వ్యాపారం చేస్తే లాభాలొస్తాయని ఆలోచించినట్టు.. వ్యవసాయంలో కూడా పరిస్థితులకు తగినట్టుగా ఏ పంట వేస్తే లాభాలు వస్తాయనే ఆలోచన రైతులు చేయాలన్నారు. పత్తి, మిరప, వంటి సాంప్రదాయ పంటల సాగుతో నష్టపోతున్న రైతాంగం, నూతన పైర్ల పెంపుపై ఆలోచన చేయాలన్నారు. గతంలో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ పద్ధతిని రాష్ట్రంలోని కరువు ప్రాంత రైతాంగానికి పరిచయం చేసింది చంద్రబాబేనన్న ప్రత్తిపాటి, కొత్తదనాన్ని ప్రజలకు చేరువచేయడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారన్నారు. 2019-24 మధ్య చంద్రబాబును వద్దనుకున్నందుకు రైతాంగం ఎంత నష్టపోయిందో చూశామన్నారు.

## లాభసాటి సాగుకు పంచసూత్రాలపై అవగాహన



గన్నవరం (చైతన్యరథం): పంచసూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకే "రైతన్నా.. మీకోసం" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశదిశ నిర్దేశం మేరకు గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో సోమవారం ఉదయం "రైతన్నా.. మీకోసం" కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, గ్రామ టీడీపీ అధ్యక్షులు పలగాని వీరాంజనేయులు, పి.ఎ.సి.ఎస్. చైర్మన్ కనకవల్లి శేషగిరిరావు, బోర్డు సభ్యులు సముద్రాల రామయ్య, వ్యవసాయ అధికారులతో కలిసి రైతుల ఇంటింటికి వెళ్ళి వ్యవసాయ శాఖ నుంచి వచ్చిన కరపత్రాలను అన్నదాతలకు అందించి కార్యక్రమంపై అవగాహన కల్పించారు.

## ప్రతి గడపకూ ప్రభుత్వ కార్యక్రమాలు తీసుకెళ్లండి : ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం): ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న పథకాలను ప్రజలకు చేరువయ్యేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూటమి నాయకులు, కార్యకర్తలదేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో పార్టీ నాయకులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... తాను సచివాలయాల ఆకస్మిక తనిఖీకి వెళ్ళినప్పుడు సిబ్బంది లేకపోవడం, ప్రజలకు ఎలాంటి పథకాలు అందుబాటులో ఉన్నాయో తెలియకపోవడాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఈ క్రమంలో పార్టీ కేడర్‌తో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం పథకాలను సంతృప్తికర స్థాయిలో అందిస్తోందని తెలిపారు. వీటిని ప్రజలకు అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్రంలో మూడు లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టిందని, దీని గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. భార్యాభర్తల్లో పింఛన్ తీసుకుంటూ ఒకరు మరణిస్తే మరొకరికి అందిస్తున్నామని చెప్పారు. దివ్యాంగులకు ఉచితంగా త్రీవీలర్స్ వాహనాలను పంపిణీ చేయబోతున్నామని, తల్లికి వందనం అర్హత కలిగిన వారికి లబ్ధి చేకూరుస్తున్నామని వెల్లడించారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి మండిపల్లి



రాయచోటి, (చైతన్యరథం): పట్టణంలోనే మదనపల్లి రోడ్ లోని ఏజీగార్డెన్ ప్రజలకు శాశ్వత త్రాగునీటి బోరును టీడీపీ నాయకులు మడితాటి శ్రీనివాసులు రెడ్డితో కలిసి రాష్ట్ర రవాణా,యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన మోటార్ బిగించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఏ జి గార్డెన్ ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని పట్టణ ప్రజల కోరిక మేరకు గ్రామంలో నూతన బోరు వేసి మోటార్ బిగించి గ్రామానికి నీరు విడుదల చేశామని చెప్పారు. త్వరలో ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మంత్రికి ఏజీ గార్డెన్ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయుడు కాలనీ టీడీపీ నాయకుడు రంజిత్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతికి వెన్నెలకంటి కృషి ఎనలేనిది

## సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



సర్వేపల్లి, (చైతన్యరథం): స్వరాజ్య సంఘం స్థాపకులు, స్వాతంత్ర పోరాటయోధులు వెన్నెలకంటి రాఘవయ్య వర్ధంతి సందర్భంగా వెంకటాచలం మండలం గొలగమూడిలోని గురుకులంలో నిర్వహించిన పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. వెన్నెలకంటి రాఘవయ్యను నెల్లూరు గాంధీగా పిలుచుకుంటారని సోమిరెడ్డి అన్నారు. మద్రాసు రాష్ట్ర విభజన జరిగి తెలుగు రాష్ట్రం ఏర్పడిన తర్వాత చట్టసభకు ప్రాతినిధ్యం వహించారని అప్పట్లో దొంగతనాలు జరిగితే గిరిజనులను నిందితులుగా చేర్చే చట్టం ఉండేదన్నారు. కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజనులను వేధించే ఆ చట్టాన్ని రద్దు చేయించిన మహానుభావుడు వెన్నెలకంటి రాఘవయ్య అన్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. తన తండ్రితో పాటు శ్రీనివాసమహల్ తోనూ రాఘవయ్యకు అనుబంధం ఉండేదన్నారు. విద్యార్థి రాజకీయాలతో పొలిటికల్ ఎంట్రీ చేసిన తనకు కూడా ఆయన సలహాలు, ఆశీస్సులు అందించేవారన్నారు. రాఘవయ్య వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి అభినందనలు తెలిపారు. గురుకుల పాఠశాలకు అదనంగా కేటాయించిన స్థలాన్ని లెవలింగ్ చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణాలను పూర్తి చేయడంతో పాటు డ్రైన సౌకర్యం కల్పిస్తామన్నారు. అమాయకత్వంతో పేదరికంలో మగ్గిపోతున్న గిరిజనుల అభ్యున్నతి కోసం అధికారులు, విద్యావంతులు, రాజకీయ నాయకులతో పాటు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రైతుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు పంచ సూత్రాలు

## కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వెల్లడి



కోవూరు, (చైతన్యరథం): రానున్న 5 సంవత్సరాల్లో రైతును రాజును చేసేలా సీఎం చంద్రబాబు పంచ సూత్రాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. నీటిభద్రత కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నారని చెప్పారు. డిమాండ్ ఆధారిత పంటలను పండిస్తే రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సాగుకు టెక్నాలజీ తోడైతే రైతులకు తిరుగుండదని, అందుకే అగ్రిటెక్ ను సీఎం ప్రోత్సహిస్తున్నారని అన్నారు. యువత టెక్నాలజీని అనుసంధానం చేసి వ్యవసాయం సులభతరం చేయాలన్నారు. అధికారులు కూడా రైతులకు టెక్నాలజీపై అవగాహన కల్పించాలన్నారు. కోవూరులో అధికారులు సమర్థవంతంగా పని చేస్తున్నారని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎంట్రప్రెన్యూర్లకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, సీఎం చంద్రబాబు ఆలోచనలతో యువత ముందుకు వచ్చి ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం నుంచి రైతులకు ఎల్లప్పుడూ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. రైతులకు ఎప్పుడు ఏం చేయాలో సీఎంకు బాగా తెలుసని వివరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, సర్పంచి వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటయ్య, ఆదర్శరైతు తుంగా సుజిత్ రెడ్డి, జొన్నవాడ ఛైర్మన్ అశోక్‌రెడ్డి, మండలపార్టీ మాజీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, నాగారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీపీ పార్వతమ్మ, ఎంపీటీసీ సునీల్‌రెడ్డి, అమరావతి ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఉగ్రవాది జగన్‌రెడ్డి

## టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి, (చైతన్యరథం): భారతదేశ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఒకే న్యాయం ఉంటుందని సంపన్నుడైనా, నిరుపేదైనా చట్టం ముందు అందరూ సమానమేనని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతి లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు, లాలూ ప్రసాద్ యాదవ్, జయలలిత, అరవింద్ కేజ్రీవాల్ వంటి ప్రముఖ నాయకులు ఎటువంటి హడావుడి లేకుండా కోర్టులకు హాజరయ్యారని, కానీ జగన్ రెడ్డి చట్టాలకు అతీతుడిలా వ్యవహరించాడని ధ్వజమెత్తారు. బేగంపేట విమానాశ్రయం నుంచి నాంపల్లి కోర్టు వరకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం, రప్పా.. రప్పా స్లోగన్స్ తో ఫ్లెక్సీలు కట్టడం దేనికి సంకేతం? క్రిమినల్ కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తులు ఎవరైనా హోదాలతో సంబంధం లేకుండా న్యాయస్థానాల డైరెక్షన్ ప్రకారం విచారణకు హాజరవ్వాలి. కానీ జగన్ రెడ్డి అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు కోర్టుకు తప్పనిసరిగా హాజరవ్వాలని ఉత్తర్వులు ఇస్తే. పశ్చాత్తాపం లేకుండా న్యాయ వ్యవస్థకే సవాల్ విసిరేలా జగన్ రెడ్డి వ్యవహరించాడన్నారు. గతంలో కోర్టుకు హాజరవ్వమని ఆదేశాలు ఇస్తే తాను విజయవాడ నుంచి నాంపల్లి కోర్టుకు రావడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని చెప్పిన జగన్ రెడ్డి ఇప్పుడు బెంగళూరు నుంచి ప్రత్యేక చార్టెడ్ విమానంలో ఎలా వచ్చారని ఆయన ప్రశ్నించారు. బల ప్రదర్శన చేయాలంటూ గత రెండు మూడు రోజులుగా సోషల్ మీడియాలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం ఇవ్వటం వెనుక తాడేపల్లి ప్యాలెస్ పెద్దల డైరెక్షన్ ఉందని ఆయన ఆరోపించారు



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

## అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర

కనిగిరి, (చైతన్యరథం): ప్రజల సమస్యలను త్వరితగతిన, సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ వేదికను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. నియోజకవర్గ ప్రజల ఫిర్యాదుల పరిష్కారం కోసం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో సోమవారం ప్రజా దర్బార్‌ను ఏర్పాటు చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి, మొత్తం 172 అర్జీలను ఆన్లైన్ నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించారు. ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు.ముఖ్యంగా రెవిన్యూ, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, విద్యుత్ సమస్యలకు సంబంధించిన అర్జీలు అధికంగా వచ్చినట్లు తెలిపారు. సంబంధిత శాఖల వారికి వెంటనే పంపించి, త్వరిత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.



# పెద్దపడియలో రైతన్నా నీకోసం

## పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల దంపతులు

వింజమూరు, (చైతన్యరథం): రైతన్న సేవలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు తరించారు. సోమవారం వింజమూరు మండల పరిధిలోని చంద్ర పడి య గ్రామంలో రైతన్న సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా, మాతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ అందిన రైతులతో మాట్లాడారు. గ్రామంలో నెలకొని ఉన్న చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్,క్లస్టర్ ఇంచార్జ్, చేబ్రోలు వసంతరావు, కో క్లస్టర్ ఇంచార్జ్ మాలేపాటి మాల్యాద్రి, ఉప సర్పంచ్ కాటం రమణారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, వెంగప నాయుడు,చెరువు అధ్యక్షులు వేమూరి దొరస్వామి నాయుడు, వెంకటనారాయణ, బి అంకయ్య, చిన్నబయ్య, తమి దల విజయ్, సర్పంచ్ దాట్ల రమణారెడ్డి, మాజీ సర్పంచ్ దాట్ల కృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు కోడూరు నాగిరెడ్డి, గని శ్రీనివాసులు, దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, గంగపట్ల హజరత్, బో రెడ్డి హజరత్ రెడ్డి, వేమూరి లక్ష్మీనారాయణ, అధికారులు, ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి,ఏడి శేషగిరి, ఏవో వాసు, హెచ్ ఓ షకీల్, ఆర్ ఐ, ఇమ్రాన్ ఖాన్, వీఆర్వో, మేరవలి,పంచాయతీ కార్యదర్శులు, రామారావు, జయలక్ష్మి, సచివాలయం సిబ్బంది. తదితరులు ఉన్నారు.





# టీడీపీలోకి భారీగా చేరికలు


## కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మోచర్ల పంచాయతీలోని తెట్టు ఎస్టీ కాలనీకి చెందిన 50 కుటుంబాల వారు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ముందుగా పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు..

# బాబా ఆశీస్సులతో శత జయంతి వేడుకలు విజయవంతం

## ముఖ్యమంత్రి చంద్రబాబు సహా అందరికీ పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీమంత్రి కృతజ్ఞతలు





పుట్టపర్తి, (చైతన్యరథం): భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతోనే శత జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించి దిగ్విజయంగా పూర్తి చేశామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి, సత్యసాయి ట్రస్ట్ సభ్యులకు మీడియా ప్రతినిధులకు సత్యసాయి కోట్లాదిమంది భక్తులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అనంతపురం పీవీ కేకే కళాశాల ప్రాంగణంలోని ప్రత్యేక కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. పుట్టపర్తి నియోజకవర్గం తొలి మహిళా ఎమ్మెల్యేగా సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు నిర్వహించుకోవడం తాను ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యుడు ఆర్జే రత్నాకర్‌తో పాటు ట్రస్ట్ సభ్యుడు, రాష్ట్ర యంత్రాంగానికి, జిల్లా యంత్రాంగానికి, సత్యసాయి భక్తులకు, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ శతజయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, భవిష్యత్తులో పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్ర అభివృద్ధిలో సత్యసాయి సాయి భక్తులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. శత జయంతి వేడుకలకు విచ్చేసిన దేశ విదేశాలకు చెందిన వీఐపీలు ప్రముఖులు, సత్య సాయి భక్తులకు సత్యసాయి సేవాదళ్ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పుట్టపర్తికి విచ్చేసిన మన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ గవాయ్, ఎన్వీ రమణ, సుబ్రమణియం, త్రిపుర ఒడిస్సా ఉత్తరప్రదేశ్ మేఘాలయ గవర్నర్లు, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డి, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, లోకనాథ్ మురుగన్, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి పడ్నవీస్, మాజీ సీఎం అశోక్ చౌహాన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు పుట్టపర్తికి విచ్చేసిన రాష్ట్ర మంత్రుల కమిటీ పయ్యావుల కేశవ్ అనగాని సత్యప్రసాద్ సత్య కుమార్ సవిత కందుల దుర్గేష్ ఆనం రామనారాయణ రెడ్డి తోపాటు బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర యంత్రాంగం తో పాటు జిల్లా యంత్రాంగం కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఆర్ డబ్లూ ఎస్, వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, పర్యాటక శాఖ ,సమాచార శాఖ, ఆర్టీసీ, ట్రాన్స్ పోర్టు,పోస్టల్, రైల్వేతో పాటు ఇతర శాఖల అధికారులు, సత్యసాయి ట్రస్ట్ సహకారంతో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్, నిమిష్ పాండే, చక్రపాణి, సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఈ వేడుకల్లో భాగస్వాములైన సత్యసాయి సేవాదళ్ సభ్యులకు, ప్రత్యేకంగా మీడియా ప్రతినిధులకు శతజయంతోత్సవాలు అత్యంత దిగ్విజయంగా పూర్తి కావడానికి సహకరించిన సత్యసాయి భక్తులకు, పుట్టపర్తి ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు ఎంత ఘనంగా ప్రారంభమై ఎంతో దిగ్విజయంగా ముగిశాయని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణమే స్పందించి సత్యసాయి శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించడానికి ఉత్తర్వులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సత్యసాయి ఆశీస్సులతో పుట్టపర్తిలో శతజయంతి వేడుకల్లో దేశ విదేశాల నుంచి వీవీఐపీలు వీఐపీలు ప్రముఖులు పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. ఇక్కడికి విచ్చేసిన సత్యసాయి భక్తులకు ప్రముఖులకు మీడియా ప్రతినిధులకు రాష్ట్ర యంత్రాంగానికి జిల్లా యంత్రాంగానికి, డీఐజీ సీమోషి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో అన్ని శాఖలు భాగస్వాములై అహర్నిశలు కృషిచేసిన సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్‌తో పాటు మిగతా సభ్యులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## నందిమండలంలో రైతన్నా మీకోసం

### ఇంటింటికీ టీడీపీ శ్రేణుల ప్రచారం

కమలాపురం, చైతన్యరథం): ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు నందిమండలం గ్రామ పంచాయతీలో" రైతన్నా! మీకోసం" కార్యక్రమంలో గ్రామంలోని ప్రతీ రైతును కలిసి కూటమి ప్రభుత్వం రానున్న 5 సంవత్సరాల్లో రైతును రాజును చేసేందుకు అమలు చేస్తున్న 5 విధానాలను వివరించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు వంటి అంశాలను తెలియచేశారు.



పెనుకొండలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం నారానాగేపల్లి, తురుకులపట్నం, చోలేమర్రి పంచాయతీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో పంచాయతీల ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి విషయాలు, సమస్యలు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.

## అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచారం

### పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్

కదిరి, చైతన్యరథం): రూరల్ మండలం కొండమనాయుని పాల్యం గ్రామ పరిధిలో డోర్ టు డోర్ తిరిగి రైతు సోదరులతో ముఖాముఖి మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన అన్నదాత సుఖీభవ రెండు విడతల ప్రభుత్వం అందించిన నిధులు లబ్ధిదారులకు అందాయ లేదా అని అడిగి తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ అధికారులతో కలిసి డోర్ టు డోర్ ఇంటి వద్దకు వెళ్ళి కరపత్రాలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అందించారు. రూరల్ మండల నాయకులు కార్యకర్తలు,ౖంతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## సీఎం చంద్రబాబు దృష్టికి కొనుగోలు కేంద్రాల సమస్య

### రైతన్నా మీకోసంలో వెల్లడించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

శ్రీశైలం, (చైతన్యరథం): రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆత్మకూరు మండలం బాపనంతాపురం గ్రామంలో పర్యటించారు. రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును వివరించారు. రైతులకు పంచసూత్రాల ద్వారా మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు పై రైతులకు అవగాహన కలిగించారు. పకృతి వ్యవసాయం, ఉద్యాన పంటలతో రైతన్నలకు ఉజ్వల భవిత, 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యంకు డ్రిప్ పరికరాలు అందిస్తున్నారు. మొక్కజొన్న రైతులను ఆదుకుంటామన్నారు. కొనుగోలు కేంద్రాల అంశాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.



## మడకశిర బైపాస్ కెనాల్ పనులు వేగవంతం చేయండి

### మంత్రి నిమ్మలకు మడకశిర ఎమ్మెల్యే రాజు వినతి



మడకశిర బైపాస్ కెనాల్ విషయంలో చర్యలను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటివనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడును మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు కోరారు. ఈ మేరకు మంత్రి నిమ్మలను ఏపీ సచివాలయంలోని తమ ఛాంబర్ లో ఎమ్మెల్యే కలిసి వినతిపత్రం సమర్పించారు. మడకశిర నియోజకవర్గంలో నీటి సమస్యలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన బైపాస్ కెనాల్ విషయంలో సత్వర నిర్ణయం తీసుకోవాలని, అవసరమైన చర్యలు తీసుకుని పనులు మొదలుపెట్టాలని మంత్రిని కోరారు. హంద్రీనీవా కాలువల మరమ్మతులకు సంబంధించిన పనుల పురోగతి వివరాలను మంత్రికి అందించారు. ఈ పనులకు సంబంధించిన బిల్లులు, నిధులు విడుదల పెండింగ్ వివరాలను మంత్రికి వివరించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గాలికొదిలేసిన హంద్రీనీవా మరమ్మతులు వేగంగా జరుగుతున్నాయని మంత్రికి తెలిపారు. నిధులను విడుదల చేయించాలని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

# అనుక్షణమే అన్నీ వదిలేసిన న్యాయమూర్తి గవాయ్

## సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేసిన మరుక్షణమే కారుతో సహా ప్రభుత్వ సౌకర్యాలన్నీ అప్పగింత





సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేసిన విషయం తెలిసిందే. ప్రమాణస్వీకార కార్యక్రమం అనంతరం కొత్త సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కోసం రాష్ట్రపతి భవన్ వద్ద వదిలివెళ్లినట్లు జాతీయ మీడియా వర్గాలు వెల్లడిస్తున్నాయి. నిబంధనల ప్రకారం సీజేఐగా పదవీవిరమణ చేసిన అనంతరం మాజీ సీజేఐలు తాము ఉంటున్న అధికారిక నివాసాలను, సీజేఐకి ప్రభుత్వం ఇచ్చే ఇతర సౌకర్యాలను వీడాల్సి ఉంటుంది. అందులో భాగంగానే జస్టిస్ గవాయ్ కారును సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కోసం రాష్ట్రపతి భవన్ వద్ద వదిలివెళ్లినట్లు తెలుస్తోంది. అయితే జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపట్టిన వెంటనే జస్టిస్ గవాయ్ కారును అక్కడే వదిలివేయడం గమనార్హం. ఈ ఏడాది మే 14వ తేదీన 52వ సీజేఐగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బి.ఆర్. గవాయ్ పదవీకాలం ముగియడంతో సోమవారం నూతన సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం చేశారు. దీంతో సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా రికార్డు సృష్టించారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.




# ఆ ప్రమాదం.. అసాధారణం..!

## దుబాయ్ ఎయిర్ షో ప్రమాదంపై హెచ్ఏఎల్ వివరణ

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేసిన తేజస్ యుద్ధ విమానం దుబాయ్ ఎయిర్ షోలో శుక్రవారం కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో పైలట్ వింగ్ కమాండర్ నమాంశ్ స్యాల్ మృతి చెందారు. ఆయన మరణం పట్ల కంపెనీ తీవ్ర విచార వ్యక్తం చేసింది. మరోవైపు ఈ ఘటనతో సోమవారం నాటి ట్రేడింగ్ హెచ్ఏఎల్ షేర్లు భారీగా పడిపోయాయి. దీంతో ప్రమాదాన్ని ప్రత్యేక పరిస్థితుల్లో సంభవించిన దుర్ఘటనగా కంపెనీ అభివర్ణించింది. కంపెనీ షేర్లు సోమవారం ఉదయం ఎనిమిది శాతానికి పైగా పడిపోయాయి. దుబాయ్ ఎయిర్ షోలో జరిగిన ఈ సంఘటనను 'అసాధారణ పరిస్థితుల వల్ల తలెత్తిన ప్రత్యేక దుర్ఘటన'గా హెచ్ఎల్ పేర్కొంది. ఈ ప్రమాదం తమ సంస్థ వ్యాపార కార్యకలాపాలు, ఆర్థిక పనితీరు లేదా భవిష్యత్తు డెలివరీలపై ఎలాంటి ప్రభావం చూపదని హామీ ఇచ్చింది. అయినప్పటికీ, బీఎస్ఈలో షేరు ఓ దశలో దాదాపు 8 శాతం తగ్గి రూ. 4,205 వద్ద ట్రేడైంది. ప్రమాదంపై విచారణ జరుపుతున్న ఏజెన్సీలకు తమ పూర్తి సహకారం ఉంటుందని హెచ్ఏఎల్ తెలిపింది. అన్ని రకాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చింది. ఈ విషయంలో వాటాదారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తామని పేర్కొంది. ఈ తేజస్ యుద్ధ విమానం తమిళనాడులోని సూలూరు స్క్వాడ్రన్కు చెందినది. సుమారు ఎనిమిది నిమిషాలు విన్యాసాలు చేసిన తర్వాత ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి ఇండియన్ ఎయిర్ఫోర్స్ విచారణకు ఆదేశించింది.

# భారత వీరజవాన్కు రష్యన్ నైట్స్ నివాళి

దుబాయ్ ఎయిర్షోలో భారత వాయుసేనకు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో వింగ్ కమాండర్ నమాంశ్ స్యాల్ ప్రాణాలు కోల్పోయారు. ఈ దుబాయ్ ఎయిర్షోలో ఆయనకు రష్యా వాయుసేనకు చెందిన రష్యన్ నైట్స్ నివాళి అర్పించింది. 'మిస్సింగ్ మ్యాన్ ఫార్మేషన్' విన్యాసాలు గుర్తు చేసుకుంది. ఇది తీరని వేదన అని ఆ దుర్ఘట గురించి విచారం వ్యక్తం చేసింది. విధి నిర్వహణలోనే తిరిగి లోకాలకు వెళ్లిపోయిన వారి గౌరవార్థం ఈ విన్యాసం చేస్తుంటారు.



# ఇంటి ముఖం పట్టిన బాంగ్లా దేశీయులు

## బెంగాల్లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ ప్రభావం



పశ్చిమ బెంగాల్ భారత్, బంగ్లాదేశ్ సరిహద్దులోని ఈ ప్రాంతంలో చరిత్ర పునరావృతమవుతున్నట్లు కనిపిస్తోంది. కానీ, రివర్స్ డైరెక్షన్లో, 1947లో దేశ విభజన, 1971లో బంగ్లాదేశ్ విమోచన యుద్ధం సమయంలో ఆ దేశం నుంచి వేలాది మంది శరణార్థులు సరిహద్దు దాటి ఇక్కడికి చేరుకున్నారు. ప్రస్తుతం అనేక మంది స్వదేశం బాట పడుతున్నారు. పశ్చిమ బెంగాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. 'ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనేక ఏళ్ల క్రితం హకీంపూర్లో స్థిరపడిన, సరైన పత్రాలు లేని బంగ్లాదేశ్ జాతీయులు నవంబరు ప్రారంభం నుంచి స్వచ్ఛందంగా స్వదేశానికి వెళ్తున్నట్లు తెలుస్తోంది. నకిలీ ఆధార్, ఓటరు కార్డులు, ఆసలు పత్రాలే లేకుండా నివసిస్తున్నవారు, ఇక తప్పించుకోలేమన్న భావనతో ఎన్నికల సిబ్బంది ఇళ్లకు వచ్చేలోపే తిరిగి వెళ్ళిపోవాలని చూస్తున్నట్లు సమాచారం. ఒకప్పుడు తమ ఇంటి పెద్దలు వచ్చిన హకీంపుర్ బార్డర్ అవుట్పోస్టు దారిలోనే తిరుగు ప్రయాణమవుతున్నారు. ఇక్కడి ఆక్రమ చొరబాటుదారులు చాలావరకు బంగ్లాదేశ్లోని ఖుల్నా, సర్దారా, ఆశోర్, బగెర్హట్ తదితర ప్రాంతాలకు చెందిన దినసరి కూలీలే. పనుల కోసం చట్టవిరుద్ధంగా భారత్లో పవేశించామని, తమవద్ద పత్రాలు లేవని చాలామంది బహిరంగంగా అంగీకరిస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ వార్తాసంస్థ పేర్కొంది. 1971 సమయంలో శరణార్థులకు ఆశ్రయం కల్పించిన ఇక్కడి గ్రామస్థులు, ప్రస్తుత పరిణామాలను అసాధారణమైనవిగా పేర్కొన్నారు. అప్పట్లో మాదిరిగానే, ఇప్పుడు కూడా వీరికి ఆహారం, చాయ్ వంటివి అందిస్తున్నారు. బంగ్లాదేశ్కు స్వచ్ఛందంగా తిరిగి వెళ్లిపోతున్నవారి సంఖ్య నవంబరు రెండో వారం నుంచి ఒక్కసారిగా పెరిగినట్లు బీఎస్ఎఫ్ అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితులను వారు 'ఎస్ఐఆర్' ముడిపడి పెడుతున్నట్లు తెలిపారు. అయితే, ఇప్పటివరకు ఎంతమంది తిరిగి వెళ్లారనే వివరాలపై స్పష్టత లేదు. మరోవైపు ఈ పరిణామాల గురించి తెలుసుకున్న బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్, హకీంపూర్ బీఎస్ఎఫ్ బార్డర్ అవుట్ పోస్ట్ వద్ద పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలిస్తానని తెలిపారు.

# భారత అమ్ములపొదిలో అరివీర భయంకర అస్త్రం

## నావికాదళ సర్వీసులో చేరిన తొలి యాంటీ సబ్మెరైన్ వార్ఫేర్ షాలో



భారత అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. తొలి యాంటీ సబ్మెరైన్ వార్ఫేర్ షాలో(ఏఎస్ డబ్ల్యూఎస్) వాటర్ క్రాఫ్ట్ 'ఐఎన్ఎస్ మాహె' సోమవారం నౌకాదళం సర్వీసులో చేరింది. ముంబయిలోని నేవల్ డాక్యార్డ్లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది దీన్ని నేవీకి అప్పగించారు. కొచ్చిన్ షిప్ యార్డులో నిర్మించిన ఈ 'ఐఎన్ఎస్ మాహెలో 80 శాతం స్వదేశీ సాంకేతికతను వినియోగించారు. 'సైలంట్ హంటర్'గా పిలిచే ఈ నౌక వెస్టన్ సీబోర్డు అధీనంలో కార్యకలాపాలు కొనసాగించనుంది. మలబార్ తీరంలోని చారిత్రక పట్టణం 'మాహె' పేరును ఈ నౌకకు పెట్టారు. దీని పైభాగంలో 'ఉరుమి'ని ఏర్పాటు చేశారు. ఇది కలరిపయట్టులో ఉపయోగించే ఒక రకమైన ఆయుధం. పొడవైన, సన్నని కత్తి ఇది. చురుకుదనం, ఖచ్చితత్వం, యుద్ధ సమర్థతను ఇది సూచిస్తుంది. ఈ నౌక రాకతో సముద్ర తీరాలపై భారత ఆధిపత్యం మరింత పటిష్టం కానుంది. జలాంతర్గాములను వేటాడేందుకు, తీర ప్రాంతంలో గస్తీని నిర్వహించేందుకు దీన్ని అధునాతన సామర్థ్యాలతో నిర్మించారు. సముద్ర గర్భంలో నిఘాతో పాటు రెస్క్యూ మిషన్లలోనూ ఈ నౌక పాల్గొననుంది. ధ్వని తక్కువగా ఉండే ఈ వాటర్ క్రాఫ్ట్ నీటిలో చాలా నిశ్శబ్దంగా కదులుతుంది. దీంతో శత్రు జలాంతర్గాములు దీని రాకను గుర్తించలేవు. అందుకే దీన్ని సైలెంట్ హంటర్' పిలుస్తున్నారు. ఇందులోని సోనార్ సిస్టమ్ దీనికి అదనపు ఆకర్షణ. శత్రు జలాంతర్గాములు, మైన్స్, సముద్రంలో ఇతర ముప్పులను కనిపెట్టేందుకు ఈ వ్యవస్థే నౌకకు కళ్ళూ, చెవులుగా పనిచేస్తుంది. డీఆర్డీవో అభివృద్ధి చేసిన అభయ్ హల్-మౌంటెడ్ సోనార్ వ్యవస్థను ఇందులో ఏర్పాటుచేశారు. దీంతో నౌక చుట్టూ ఉన్న ప్రాంతాలను నిరంతరం గమనించే వీలు ఉంటుంది. అలాంతర్గాముల శబ్దాలు, వాటి కదలిలకను ఇది వేగంగా గుర్తిస్తుంది..ఇందులోని లో ఫ్రీక్వెన్సీ వేరియబుల్ డెప్త్ సోనార్ వ్యవస్థ సాయంతో సముద్రంలో చాలా లోపలివరకు నిఘా వేసేందుకు వీలు లభిస్తుంది. ఈ నౌక నుంచి ఓ కేబుల్ విడిపోయి సముద్ర గర్భంలో శత్రు ముప్పును పసిగడుతుంది. ఈ నౌకలో ఐఆర్ఎల్ యాంటీ-సబ్ మెరైన్ రాకెట్ లాంచర్. 30 ఎంఎం నావెల్ సర్ఫేస్ గన్, ఆడ్వాన్స్ ట్రిపుల్ లైట్ వెయిట్ టార్పెడో లాంధర్, యాంటీ-సబ్ మెరైన్ మైన్స్ 12.7 ఎంఎం. రిమోట్ కంట్రోల్ గన్ వంటి ఆయుధ వ్యవస్థలు ఉన్నాయి..తక్కువ లోతు ఉండే ప్రాంతాల్లో ఇది చాలా సమర్థంగా పని చేయగలదు. ఈ యుద్ధ నౌక పొడవు 78 మీటర్లు. దీంతో ఇది సముద్ర జలాల్లో వేగంగా, స్థిరంగా కదలగలదు. ఈ నౌక గంటకు 25 నాటికల్ మైళ్ల వేగంతో వెళ్లగలడు. దీంతో వేగవంతంగా చేపట్టాల్సిన రెస్క్యూ ఆపరేషన్లలో ఇది కీలకంగా పనిచేస్తుంది. ఈ నౌకలో 57 మంది సిబ్బంది పని చేస్తారు. వీరిలో ఏడుగురు అధికారులు, 50 మంది నావికులు ఉంటారు.

# ఉక్రెయిన్‌కు కృతజ్ఞతే లేదు: ట్రంప్ ఆగ్రహం

**- ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలుపుతూ జెలెన్స్కీ పోస్ట్**

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతి నెలకొల్పే దిశగా అమెరికా ప్రయత్నాలపై ఉక్రెయిన్‌కు అసలు కృతజ్ఞతే లేదని మండిపడ్డారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు అమెరికా ప్రతిపాదించిన ప్లాన్‌పై స్విట్జర్లాండ్ వేదికగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ ఈ కామెంట్స్ చేశారు. జెలెన్స్కీ తీరుపై మండిపడుతూ డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. అమెరికా, ఉక్రెయిన్ నాయకత్వం సరిగ్గా వ్యవహరించి ఉంటే అసలు రష్యాతో యుద్ధం జరిగి ఉండేదే కాదని అన్నారు. ఇలాంటి యుద్ధం తనకు సంక్రమించిందని వ్యాఖ్యానించారు. స్విట్జర్లాండ్‌లో అమెరికా, ఉక్రెయిన్ బృందాల మధ్య చర్చలు మొదలైన కొన్ని గంటలకే ట్రంప్ ఇలా మండిపడటం గమనార్హం. అమెరికా ప్రతిపాదించిన ఒప్పందంపై వాడీవేడిగా చర్చ జరిగిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే ట్రంప్ పోస్టు పెట్టిన కొద్ది సేపటికే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఎక్స్ వేదికగా స్పందించారు. అమెరికా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. పరిస్థితులను చక్కదిద్దడంలో అమెరికా నాయకత్వ పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ భద్రత కోసం అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు కృతజ్ఞత వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి నెలకొల్పేందుకు అమెరికా 28 పాయింట్లతో ఓ ప్రతిపాదన తెచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లో అమెరికా, ఉక్రెయిన్ ప్రతినిధులు ఈ ప్రతిపాదనపై చర్చలు జరుపుతున్నారు. ఈ ముసాయిదా ఒప్పందం ప్రకారం, శాంతి స్థాపనకు ఉక్రెయిన్ తమ దేశంలోని కొంత భూభాగాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. సైనిక శక్తినీ తగ్గించుకోవాలి. నాటో కూటమిలో చేరాలన్న ప్రయత్నాలను కట్టిపెట్టాలి. ఉక్రెయిన్ మాత్రం ఈ ప్రతిపాదనపై సుముఖంగా లేదు. నాలుగేళ్లుగా రష్యాతో ఉక్రెయిన్ సైన్యం పోరాడుతోంది. ఈ పరిస్థితుల్లో భూభాగాన్ని వదులుకోవడమంటే.. రష్యాకు లొంగిపోయినట్టే అన్న భావన ఉక్రెయిన్ సైనిక వర్గాల్లో వినిపిస్తోంది. యుద్ధం మరింత కాలం పాటు కొనసాగించేందుకు ఉక్రెయిన్‌కు సాధ్యం కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాదిస్తున్నారు. జెలెన్స్కీకి ఐరోపా దేశాలు అండగా నిలుస్తున్నాయి. ఉక్రెయిన్ తన భూభాగాన్ని వదులుకోవాల్సిన అవసరం లేదని చెబుతున్నాయి.







## కెనడా పౌరసత్వ చట్టంలో సవరణ

**భారత సంతతి వారికి గోల్డెన్ ఛాన్స్**

పౌరసత్వ చట్టానికి కెనడా కీలక సవరణ చేసింది. కోర్టు తీర్పు నేపథ్యంలో పౌరసత్వంపై పరిమితులు తొలగించేలా మార్పులు తీసుకొచ్చింది. బిల్ సీ-3 పేరిట ఈ చట్టాన్ని రూపొందించారు. విదేశాల్లో పుట్టిన లేదా దత్తత తీసుకున్న చిన్నారుల పౌరసత్వ సమస్యలు తాజా చట్టంతో చాలా వరకూ తొలగిపోతాయని కెనడా వలసల శాఖ మంత్రి లీనా డయాబ్ తెలిపారు. మునుపటి చట్టాల ప్రకారం, విదేశాల్లో పుట్టిన చిన్నారులు, లేదా దత్తత తీసుకున్న పిల్లలకు కెనడా పౌరసత్వం రావాలంటే వారి తల్లిదండ్రుల్లో కనీసం ఒకరు కెనడాలో జన్మించి ఉండాలి. లేదా కెనడాలోనే ఉంటూ పౌరసత్వం పొందిన వారై ఉండాలి. ఇలా విదేశాల్లో పుట్టి తల్లిదండ్రుల ద్వారా కెనడా పౌరసత్వం పొందిన కెనేడియన్లు మళ్లీ తమ పిల్లలకు ఆ దేశ పౌరసత్వాన్ని అందించే అవకాశం ఉండేది కాదు. అంటే.. ఇది కేవలం ఒక తరానికే పరిమితమయ్యేది. 2009లో ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. ఈ నిబంధన రాజ్యాంగ విరుద్ధమని ఒంటారియోలోని సుపీరియర్ కోర్టు 2023లో కొట్టేసింది. చట్ట సవరణకు ప్రభుత్వానికి కొంత గడువు కూడా ఇచ్చింది. ఇక ప్రభుత్వం కూడా ఈ తీర్పును అంగీకరించింది. ఈ మేరకు చట్టంలో మార్పు చేస్తూ బిల్ సీ-3ని తీసుకొచ్చింది. దీన్ని త్వరలో నోటిఫై చేయనున్నారు. అనంతరం, కొత్త చట్టం అమల్లోకి వస్తుంది. ఈ చట్టం ప్రకారం విదేశాల్లో పుట్టిన కెనేడియన్లు కూడా తమ సంతానానికి పౌరసత్వాన్ని బదిలీ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఇందుకోసం వారు తమకు మాతృదేశంలో గట్టి బంధం ఉందన్న విషయాన్ని రుజువు చేసుకోవాలి. అంటే, విదేశాల్లో పుట్టిన కెనడా పౌరులు బిడ్డల్ని కనే ముందు కనీసం 1075 రోజుల పాటు కెనడాలో ఉండి ఉంటే వారి సంతానానికీ కెనడా పౌరసత్వం లభిస్తుంది. దత్తత సంతానికీ ఇదే సూత్రం వర్తిస్తుంది. అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్‌లో అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా కెనడా ఈ మేరకు చట్టాన్ని తీసుకొచ్చింది. ఇది అమల్లోకి వస్తే భారత సంతతి వారికీ ఎంతో ప్రయోజనం కలుగుతుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# పాక్‌లో ఆత్మాహుతి దాడి



**- పారామిలటరీ కార్యాలయంపై బాంబు పేలుళ్లు**
**- ముగ్గురు కమాండోలు సహా ఆరుగురి మృతి**

పాకిస్థాన్‌లోని పెషావర్‌లో గల పారామిలిటరీ దళ ప్రధాన కార్యాలయంపై బాంబు పేలుళ్లు కలకలం సృష్టించాయి. రెండు సార్లు జరిగిన ఈ బాంబు పేలుళ్ల ఘటనలో ఇప్పటివరకూ ముగ్గురు కమాండోలు సహా మొత్తం ఆరుగురు మృతిచెందారు. దీంతో అప్రమత్తమైన అధికారులు పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టారు. అయితే.. ఇది ఆత్మాహుతి బాంబు దాడేనని అక్కడి మీడియా కథనాలు వెల్లడించాయి. పెషావర్‌లోని పాక్ పారా మిలిటరీ దళాలకు చెందిన ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని సోమవారం ఉదయం సాయుధ బలగాలు బాంబు దాడికి పాల్పడినట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వారు కార్యాలయం ఆవరణలోకి చొరబడి భద్రతా సిబ్బందిపై కాల్పులు జరిపినట్టు పేర్కొన్నారు. ఈ ఘటనలో ముగ్గురు కమాండోలతో పాటు దాడికి పాల్పడిన వారిలో ముగ్గురు చనిపోయారని పేర్కొన్నారు. మరి కొంతమంది తీవ్రంగా గాయపడినట్టు సమాచారం. దీంతో అప్రమత్తమైన అధికారులు.. దర్యాప్తు ముమ్మరం చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా అక్కడి రోడ్లను బంద్ చేశారు. ఈ ఘటన అక్కడి భద్రతా చర్యలపై ఇది తీవ్ర ప్రభావం చూపుతోంది. అంతేకాకుండా.. ఆ ప్రాంతంలో పెరుగుతున్న ఉగ్రవాద కార్య కలాపాలపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. ఈ దాడి.. పాక్ వ్యాప్తంగా ముఖ్యంగా ఖైబర్ పఖ్తున్‌ఖ్వా సహా బలూచిస్థాన్‌లలో తీవ్రవాద హింస పెరుగుదలకు ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలోనూ క్వెట్టాలోని పారా మిలిటరీ ప్రధాన కార్యాలయం వెలుపల జరిగిన కారు బాంబు దాడిలో సుమారు 10 మంది మృతిచెందారు. పలువురు గాయపడ్డారు. తాజా ఘటనతో ఆ ప్రాంతంలోనూ భద్రతా చర్యలను పటిష్ఠం చేశారు అక్కడి అధికారులు. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకూ పాక్‌లోని వివిధ ప్రాంతాల్లో జరిగిన దాడుల్లో మొత్తం 430 మందికిపైగా మరణించారు. మృతుల్లో అధిక భాగం భద్రతా సిబ్బంది ఉన్నట్టు తెలుస్తోంది.

## పేలిన అగ్ని పర్వతం

ఆఫ్రికా దేశమైన ఇథియోపియాలో ఓ అగ్నిపర్వతం 10 వేల సంవత్సరాల్లో తొలిసారిగా పేలింది. దీంతో సోమవారం కేరళ లోని కన్నూర్ నుంచి అబుదాబీకి బయలు దేరిన విమానాన్ని మార్గంమధ్యలో అహ్మదాబాద్‌కు దారిమళ్లించారు. హేలీ గుబ్బి అగ్నిపర్వతం నుంచి వెలువడుతున్న బూడిద, పొగ ఉత్తర భారతానికి విస్తరించే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతం మీదుగా వెళ్లాల్సిన విమాన సర్వీసులపై ప్రభావం పడుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పౌర విమానయానశాఖ అధికారులు, విమానయాన సంస్థలు ఇప్పటికే ఈ వ్యవహారంపై దృష్టి సారించినట్లు సమాచారం. పేలుడు కారణంగా విమాన కార్యకలాపాలపై ప్రభావాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని, తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని, ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని 'ఆకాశ ఎయిర్' ఓ ప్రకటనలో తెలిపింది. హేలీ గుబ్బి అగ్నిపర్వతం ఇథియోపియాలోని అఫర్ రీజియన్‌లో ఉంది. గత 10 వేల సంవత్సరాల్లో ఇది పేలినట్లు రికార్డులు లేవు.

# పారిశ్రామిక వేత్త లక్ష్మీ మిట్టల్ బ్రిటన్‌ను వీడారా?

సంపన్నులపై బ్రిటన్ ప్రభుత్వం పన్నుల భారాన్ని భారీగా పెంచడంతో అపరకుబేరులు అల్లాడిపోతున్నారు. అనేక మంది దేశాన్ని వీడుతున్నారు. తాజాగా ఆర్సెలర్‌మిత్తల్ స్టీల్ సంస్థ వ్యవస్థాపకుడు, అపర కుబేరుడు లక్ష్మీ మిత్తల్ దేశాన్ని వీడి స్విట్జర్లాండ్‌కు వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. బ్రిటన్ ప్రభుత్వం బడ్జెట్ ప్రకటించడానికి ముందే ఆయన దేశాన్ని వీడారట. స్విట్జర్లాండ్‌లో ఆయన ట్యాక్స్ రెసిడెంట్‌గా కొనసాగనున్నారని సమాచారం.

ఎందుకీ వలసలు: ఇటీవల కాలంలో లేబర్ పార్టీ ప్రభుత్వం సంపన్నులపై పన్నుల భారం భారీగా పెంచింది. బ్రిటన్‌లో వారసత్వంగా అందించే ఆస్తిపాస్తులపై ప్రస్తుతం 40 శాతం పన్ను విధిస్తున్నారు. అయితే, దీని నుంచి తప్పించుకునేందుకు సంపన్నులు ఇప్పటివరకూ తమ ఆస్తులను విదేశీ ట్రస్టుల్లో పెట్టేవారు. తద్వారా అవి ట్రస్టు ఆస్తులని, వ్యక్తిగతం కావని చెప్పి పన్ను భారం నుంచి తప్పించుకునేవారు. ఈ మార్గానికి ప్రభుత్వం ఇటీవల చెక్ పెట్టింది. విదేశీ ఆస్తులన్నిటికీ ఇన్‌హెరిటెన్స్ ట్యాక్స్ వర్తిస్తుందని తేల్చి చెప్పింది. దీనికి తోడు.. బ్రిటన్ వీడాలనుకునే అపరకుబేరులపై ఎగ్జిట్ టాక్స్ కింద 20 శాతం పన్ను విధించేందుకు సిద్ధమవుతోంది. ఇక ఖరీదైన స్థిరాస్తులపై పన్నులు విధించేందుకు కూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యం లో సంపన్నులు బ్రిటన్‌ను వీడుతున్నారట. రాజస్థాన్‌లో జన్మించిన మిట్టల్.. బ్రిటన్‌లో 8వ అత్యంత సంపన్నుడిగా ఉన్నారు. కింగ్ ఆఫ్ స్టీల్‌గా ఆయనకు పేరు. ఆయన ఆస్తుల విలువ 15.4 బిలియన్ పౌండ్లు. ఆర్సెలర్ మిట్టల్‌లో ఆయన కుటుంబానికి 40 శాతం వాటా ఉంది. లండన్‌లో మూడు ఖరీదైన భవనాలు కూడా ఆయనకు ఉన్నాయి. స్టీల్ తయారీలో అనుభవం ఉన్న కుటుంబంలో పుట్టిన మిత్తల్ ఆ రంగంలో అగ్రగామిగా ఎదిగారు. తన వ్యాపార సామ్రాజ్యాన్ని అనేక దేశాలకు విస్తరించారు. ప్రస్తుతం భారతీయ ధనవంతుల జాబితాలో 12వ స్థానంలో ఉన్నారు. ప్రపంచ కుబేరుల జాబితాలో 104వ స్థానంలో నిలిచారు.



# బ్యాట్లెత్తేశారు..!



- రెండో టెస్ట్‌లో పూర్తిగా పట్టు బిగించిన సౌతాఫ్రికా
- భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకు ఆలవుట్
- టీమిండియా వెన్ను విరిచిన మార్కో యాన్సెన్
- రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 9/0
- ప్రస్తుతానికి 314 పరుగుల ఆధిక్యం

గువాహటి వేదికగా టీమిండియాతో జరుగుతున్న రెండో టెస్టుపై సౌతాఫ్రికా పూర్తిస్థాయిలో పట్టు సాధించింది. అటు బ్యాట్‌తో, ఇటు బంతితో పూర్తిగా విఫలమైన టీమిండియా ఈ మ్యాచ్‌లో గెలుపు సంగతి అటుంచితే.. డ్రా ఆశలను కూడా దాదాపు వదులుకున్నట్లే! 9/0 ఓవర్ నైట్ స్కోరుతో మూడో రోజు సోమవారం ఆటను ప్రారంభించిన టీమిండియా.. సౌతాఫ్రికా బౌలర్ల ధాటికి నిలబడలేక 201 పరుగులకే కుప్పకూలింది. సఫారీ పేసర్ మార్కొ యాన్సెన్(6/48) విజృంభించాడు. 288 పరుగులు వెనుకబడిన భారత్‌ను 'ఫాలోఆన్' ఆడించడానికి అవకాశం ఉన్నా సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ ఆడటానికే మొగ్గు చూపింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి సఫారీ సేన వికెట్ నష్టపోకుండా 26 పరుగులు చేసింది. రికెల్టన్(13), మార్క్‌రమ్(12) క్రీజులో ఉన్నారు. దక్షిణాఫ్రికా ప్రస్తుతం 314 పరుగుల ఆధిక్యంలో ఉంది.

టీమిండియా టాప్-7 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్(58) ఒక్కడే రాణించాడు. 95/1తో మెరుగైన స్థితిలో కనిపించిన టీమిండియా.. తర్వాత అనూహ్యంగా వికెట్లు కోల్పోయి 122/7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ (22), సాయి సుదర్శన్ (15) విఫలమయ్యారు. ధ్రువ్ జురెల్ (0), రిషభ్ పంత్ (7), రవీంద్ర జడేజా (6), నితీశ్ కుమార్ రెడ్డి (10) ఘోరంగా నిరాశపర్చారు. ఈ క్రమంలో వాషింగ్టన్ సుందర్ (48: 92 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), కుల్దీప్ యాదవ్ (19: 134 బంతుల్లో) పోరాడారు. ఈ జోడీ ఎనిమిదో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యం (208 బంతుల్లో) నెలకొల్పింది.

సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్ (6/48) భారత్‌ను చావుదెబ్బ కొట్టాడు. సైమన్ హార్మర్ 3, కేశవ్ మహరాజ్ ఒక వికెట్ తీశారు.

**చరిత్ర సృష్టించిన యాన్సెన్**

సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ మార్కో యాన్సెన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. టీమిండియాతో టెస్టు మ్యాచ్‌లో అర్ధ శతకం బాదడంతో పాటు.. ఆరు వికెట్లు తీసిన తొలి ప్రొటీస్ ఆటగాడిగా నిలిచాడు. గువాహటి టెస్టు సందర్భంగా యాన్సెన్ ఈ ఘనత సాధించాడు. గువహటిలోని బర్సపరా స్టేడియంలో శనివారం మొదలైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసింది సౌతాఫ్రికా. తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోరు సాధించి ఆలౌట్ అయింది. ఇందులో టెయిలెండర్లు సెనురాన్ ముత్తుస్వామి , మార్కో యాన్సెన్లది కీలక పాత్ర. ముత్తుస్వామి శతకం (109)తో సత్తా చాటగా... యాన్సెన్ (91 బంతుల్లో 93) సెంచరీకి ఏడు పరుగుల దూరంలో నిలిచిపోయాడు. ఇక ప్రొటీస్ తొలి ఇన్నింగ్స్ బ్యాట్‌తో రాణించిన యాన్సెన్.. టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో బంతితోనూ చెలరేగిపోయాడు. భారత్‌ను 201 పరుగులకే ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. ధ్రువ్ జురెల్ (0), కెప్టెన్ రిషభ్ పంత్ (7), రవీంద్ర జడేజా (6), నితీశ్ కుమార్ రెడ్డి (10) రూపంలో కీలక బ్యాటర్లను అవుట్ చేశాడు. అదే విధంగా.. కుల్దీప్ యాదవ్ (19), జస్ప్రీత్ బుమ్రా (5)లను వెనక్కి పంపి.. భారత జట్టు ఇన్నింగ్స్ కు ముగింపు పలికాడు. ఇలా మొత్తంగా ఆరు వికెట్లు కూల్చి టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించాడు యాన్సెన్.

ఈ క్రమంలోనే పాతికేళ్ల యాన్సెన్ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. టీమిండియాతో టెస్టు మ్యాచ్లో అర్ధ శతకం చేయడంతో పాటు.. ఒకే ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు కూల్చిన తొలి సౌతాఫ్రికా క్రికెటర్గా చరిత్రకెక్కాడు. అంతేకాదు.. భారత్లో టెస్టు మ్యాచ్‌లో అత్యుత్తమ గణాంకాలు (6/48) నమోదు చేసిన విదేశీ లెఫ్టార్మ్ పేసర్ల జాబితాలోనూ యాన్సెన్ చేరాడు.

**పంత్ నిర్లక్ష్యం**

జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ రిషబ్ పంత్ బాధ్యత లేకుండా ఆడాడు. ఇబ్బందుల్లో పడిన జట్టును ఆదుకోవాల్సింది. పోయి నిర్లక్ష్యంగా ఆడి తన వికెట్‌ను కోల్పోయాడు. భారత్ ఇన్నింగ్స్ 38 ఓవర్ వేసిన సఫారీ స్పీడ్ స్టార్ మార్కో యాన్సెన్.. రెండో బంతిని వేసిన క్రమంలో పంత్ క్రీజ్ నుంచి ముందుకు వచ్చి స్లాగ్ షాట్ కోసం ప్రయత్నించాడు. కానీ బంతి బ్యాట్ ఎడ్జ్ తీసుకుని వికెట్ కీపర్ చేతికి వెళ్లింది. వెంటనే సౌతాఫ్రికా ఆటగాళ్లు సంబరాల్లో మునిగిపోయారు. కానీ పంత్ మాత్రం రివ్యూకు వెళ్లడం అందరిని ఆశ్చర్యపరిచింది. నిర్లక్ష్యంగా ఆడటం ఒక తప్పయితే.. క్లియర్‌గా ఎడ్జ్ తాకిందని తెలిసి మరీ పంత్ రివ్యూ వృథా చేశాడు. రిప్లేలో భారీ ఎడ్జ్ తీసుకున్నట్లు తేలింది. దీంతో కేవలం 7 పరుగులు మాత్రమే చేసి పంత్ ఔటయ్యాడు. ఈ క్రమంలో పంత్‌ను నెటిజన్లు దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆ షాట్ అవసరమా అంటూ పోస్టు పెడుతున్నారు.

**గంభీర్‌పై రవిశాస్త్రి ఆగ్రహం**

ఈ నేపథ్యంలో హెడ్‌కోచ్ గౌతం గంభీర్ పై మరోసారి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా వాషింగ్టన్ సుందర్‌తో చేస్తున్న ప్రయోగాలపై మాజీ క్రికెటర్లు మండిపడుతున్నారు. ఈ క్రమంలో టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి సైతం గంభీర్ ను ఉద్దేశించి ఘాటు విమర్శలు చేశాడు. స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను కోల్‌కతా టెస్టులో ఊహించని విధంగా.. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు పంపించారు. అంతేకాదు ఆ మ్యాచ్లో అతడితో ఒకే ఒక్క ఓవర్ బౌలింగ్ చేయించారు. ఇక రెండో టెస్టులో అతడిని ఏకంగా ఎనిమిదో స్థానానికి డిమోట్ చేశారు. ఈ పరిణామాలపై కామెంటేటర్ రవిశాస్త్రి స్పందించాడు. "అసలు సెన్స్ ఉందా?.. ఈ ఆలోచనా విధానమేమిటో నాకైతే అర్థం కావడం లేదు. ఈ సిరీస్ మొదలైనప్పటి నుంచి సెలక్టర్ల తీరు, తుదిజట్టు కూర్పు గురించి నాకేమీ అంతుపట్టడం లేదు. కోల్‌కతాలో స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్‌తో ఒకే ఒక్క ఓవర్ వేయించారు. అలాంటపుడు మీరు కావాలనకుంటే స్పెషలిస్టు బ్యాటర్‌ను ఆడించాల్సింది. అలా కాకుండా సుందర్‌ను మూడో స్థానంలో పంపడం దేనికి? కోల్‌కతా టెస్టులో అతడిని వన్ డౌన్లో ఆడించిన యాజమాన్యం.. గువాహటిలో కనీసం నాలుగో స్థానంలోనైనా ఆడించాల్సింది. కానీ ఇక్కడ ఎనిమిదో స్థానంలో బ్యాటింగుకు పంపారు. అతడి విషయంలో ఇంకాస్త మెరుగైన నిర్ణయం తీసుకోవాల్సిందని గంభీర్ తీరుపై రవిశాస్త్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు.

## మంధాన కాబోయే భర్తకూ అనారోగ్యం



భారత మహిళా స్టార్ ప్లేయర్ స్మృతి మంధాన వివాహం చివరి నిమిషంలో వాయిదా పడిన విషయం తెలిసిందే. మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్‌తో స్మృతి వివాహం ఆదివారం సాయంత్రం జరగనుండగా.. ఉదయం ఆమె తండ్రి శ్రీనివాస్ మంధాన గుండెపోటుకు గురయ్యారు. దీంతో పెళ్లి వాయిదా పడింది. ఈ షాక్ లో ఉన్న స్మృతికి మరో షాక్ తగిలింది. ఆమెకు కాబోయే భర్త పలాశ్ కూడా అనారోగ్యానికి గురయ్యారు. పలాశ్ ముచ్చల్ వైరల్ ఇన్ఫెక్షన్‌కు గురయ్యారు. దీనితో పాటు ఎసిడిటీ పెరిగినట్లు ఆయన స్నేహితులు తెలిపారు. చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. చికిత్స తర్వాత పలాశ్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం స్మృతి మంధాన తండ్రి శ్రీనివాస్ మంధాన సాంగ్లీలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కొన్ని రోజుల కిందటే మంధాన వివాహ వేడుకలు మొదలయ్యాయి. మెహందీ, హల్దీ, సంగీత్ కార్యక్రమాలు నిర్వహించారు. తండ్రి పూర్తిస్థాయిలో కోలుకునేదాకా ఆమె తన వివాహాన్ని వాయిదావేయాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు.

## కింగ్ విలువ తెలుస్తోందా..!



వరుసగా మ్యాచ్‌లు గెలుస్తున్నపుడు, సిరీస్‌ల మీద సిరీస్‌లు చేజిక్కించుకుంటున్నపుడు విరాట్ కోహ్లి విలువ ఎవరికీ అర్థం కాలేదు. కానీ ఇప్పుడు టీమ్ ఇండియాకు సొంత గడ్డపైనే షాక్ మీద షాక్ తగులుతుంటే విరాట్ ఎంత గొప్పగా జట్టును నడిపించాడో, కెప్టెన్సీకి ఎంత విలువ చేకూర్చాడో అందరికీ తెలిసొస్తోంది. అతను సాధించిన రికార్డులు అంత ఆషామాషీవి కావని స్పష్టమవుతోంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో తొలి టెస్టులో ఘోర పరాభవం.. రెండో టెస్టులో గెలవడం అటుంచితే.. భారత్ కనీసం డ్రా అయినా చేసుకోగలదా అనే పరిస్థితి వచ్చింది. గువాహటిలో తొలి రోజు ఆట చూశాక.. ఈ టెస్టు మనదే అనిపించింది. అదే ఆశతో ప్రారంభమైన రెండో రోజు ఆట పూర్తిగా నిరాశతో ముగిసింది. మూడో రోజైనా టీమిండియా బ్యాటర్లు పుంజుకుంటారనుకుంటే 201 పరుగులకు చేతులెత్తేశారు. సీనియర్లు లేకుండా బరిలోకి దిగిన టీమిండియా.. పూర్తిగా విఫలమైందని వార్తలు వస్తున్న నేపథ్యంలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రికార్డుల గురించి సోషల్ మీడియాలో ప్రస్తావనకు వస్తోంది.

**అత్యంత విజయవంతమైన కెప్టెన్**

భారత టెస్టు చరిత్రలోనే అత్యంత విజయవంతమైన కెప్టెన్.. పరుగుల వీరుడు.. విరాట్ కోహ్లి. సౌరవ్ గంగూలీ భారత క్రికెట్ రాతను మార్చిన కెప్టెన్ అయితే.. టీమిండియాను ఇంకా అత్యున్నత స్థాయికి చేర్చిన కెప్టెన్ ఎంఎస్ ధోనీ. అయితే టెస్టుల్లో భారత్‌కు అత్యధిక విజయాలందించి, తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత మాత్రం విరాట్‌కే చెందుతుంది. అతడి సారథ్యంలో 68 టెస్టులు ఆడిన టీమిండియా.. 40 విజయాలు సాధించడం విశేషం. ఇంత గొప్ప రికార్డు భారత క్రికెట్‌లో ఇంకెవ్వరికీ లేదు. విరాట్ తన సారథ్యంలోనే వన్డే, టీ20 జట్లను కూడా బాగానే నడిపించినప్పటికీ.. టెస్టుల్లో తన ఘనతలు అసామాన్యం. అతను కెప్టెన్ అయ్యాక ఎనిమిదేళ్ల వ్యవధిలో భారత్ సొంతగడ్డపై ఒక్కటంటే ఒక్క టెస్టు సిరీస్ కూడా ఓడలేదు. ఈ కాలంలో టీమిండియా ఓడిన టెస్టులు రెండు మాత్రమే. ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానంలో ఉన్న జట్టును.. కోహ్లీ నంబర్ వన్ స్థానానికి తీసుకొచ్చాడు.

**అగ్రస్థానంలో..**

అతను కెప్టెన్‌గా ఉన్న ఎనిమిదేళ్లలో మూడేళ్లు భారత్ నంబర్ వన్ టీమ్‌గా నిలిచింది. అందుకుగాను విరాట్ మూడుసార్లు ఐసీసీ గదను అందుకున్నాడు. ఐసీసీ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ రావడానికి ముందు ఈ గదే టెస్టుల్లో ప్రపంచకప్ లాంటిది. జట్టును అగ్ర స్థానంలో నిలపడమే కాక కొంతకాలం తనే స్వయంగా ప్రపంచ నంబర్‌వన్ టెస్టు బ్యాటర్‌గానూ విరాట్ నిలిచాడు. అయితే 2022లో తనను వన్డే కెప్టెన్సీ తప్పించారన్న ఆవేదనతో కోహ్లి టెస్టు సారథ్యాన్ని కూడా వదులుకున్నాడు. 2022లో విరాట్‌ను వన్డే కెప్టెన్‌గా తప్పించారు. ఆ ఆవేదనతోనే కోహ్లీ టెస్టు సారథ్యాన్ని కూడా వదులుకున్నాడు. దీంతో రోహిత్ టెస్టు జట్టుకు కెప్టెన్ అయ్యాడు. రెండేళ్లు బండి బాగానే నడిచింది. కానీ గతేడాది కథ అడ్డం తిరిగింది. రోహిత్ సారథ్యంలో సొంతగడ్డపై 0-3తో న్యూజిలాండ్ చేతిలో భారత్ ఘోర పరాభవం ఎదుర్కొంది. ఇప్పుడు శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో స్వదేశంలో భారత్‌కు మరో పరాభవం దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైంది. మధ్యలో బలహీనమైన వెస్టిండీస్‌పై సాధించిన రెండు విజయాలకు విలువే లేదు.

**సమతూకంతో సత్ఫలితాలు**

కోహ్లి కెప్టెన్‌గా ఉన్న ఎనిమిదేళ్లలో రవిశాస్త్రి, కుంబ్లే, ద్రావిడ్ .. ఇలా వేర్వేరు కోచ్‌లతో పని చేశాడు. కానీ కోచ్‌లు మారినా భారత జట్టు ఆట నిలకడగానే సాగింది. ఆట పరంగా ప్రణాళికలు, వ్యూహాలు పక్కదుందిగా అమలయ్యాయి. పిచ్‌ల విషయంలోనూ విరాట్ పూర్తి స్పష్టతతో ఉండేవాడు. అతను సమతూకంతో ఉన్న వికెట్లే కోరుకునేవాడు. సొంతగడ్డపై భారత్‌కు స్పిన్నే అతిపెద్ద బలం అన్నది కొత్త విషయం కాదు. అయితే టెస్టుల్లో తొలిరోజు నుంచే బంతి తిరగాలని కోహ్లి కోరుకునేవాడు కాదు. మూడో రోజు నుంచి టర్న్ ఉండేది. చివరి రెండు రోజుల్లో బంతి ఎక్కువ తిరిగేది. జట్టులో స్పిన్ను సమర్థంగా ఎదుర్కొనే బ్యాటర్లు ఉండేవాళ్లు. దీంతో భారత్ మెరుగైన స్కోర్లు సాధించేది. తర్వాత స్పిన్నర్లు వాళ్ల పని వాళ్లు చేసేవాళ్లు, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా.. ఇలా ఏ బలమైన జట్టు వచ్చినా భారత్ ధాటికి నిలవలేకపోయేది. కొన్నిసార్లు గట్టి పోటీ ఉండేది కానీ.. అంతిమంగా భారత్‌దే పైచేయి అయ్యేది.

**అదే ప్రతికూలం..**

ప్రస్తుత బ్యాటర్లు స్పిన్‌ను సమర్థంగా ఆడలేకపోతుండటం ప్రతికూలంగా మారుతోంది. కోహ్లి, రోహిత్‌కు తోడు పుజారా, రహానే, ధావన్ లాంటి మేటి బ్యాటర్లు జట్టుకు అండగా ఉన్నారు. స్పిన్‌ను ఎదుర్కోవడంలో వీరి నైపుణ్యం జట్టుకు ఎంతో ఉపయోగపడింది. కానీ ప్రస్తుత బ్యాటర్లు స్పిన్‌ను సమర్థంగా ఆడలేకపోతుండటం ప్రతికూలంగా మారుతోంది. పిచ్‌లను మన స్పిన్నర్లకు దీటుగా, ఇంకా చెప్పాలంటే వారిని మించి ప్రత్యర్థి బౌలర్లు ఉపయోగించుకుంటున్నారు. ఫలితమే.. వరుస పరాభవాలు. కోహ్లి సారథ్యంలో జట్టు సొంతగడ్డపై తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తున్నప్పుడు.. అనుకూల పిచ్‌లు తయారుచేసుకుని గెలిచేస్తున్నారంటూ ఆ విజయాల గురించి తేలిగ్గా మాట్లాడేవాళ్లు. కానీ ఇప్పుడు ఎదురవుతున్న పరాభవాలు చూశాక కోహ్లి విజయాల విలువేంటో అందరికీ అర్థం అవుతోందన్నది మాత్రం స్పష్టం.

# బాలీవుడ్ హీ-మ్యాన్.. ధర్మేంద్ర కన్నుమూత

## - రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, ప్రముఖుల సంతాపం



ప్రముఖ నటుడు ధర్మేంద్ర (88) తుదిశ్వాస విడిచారు. గతకొంత కాలంగా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం విషమించటంతో.. సోమవారం కన్నుమూశారు. అక్టోబరు 31న ధర్మేంద్ర అనారోగ్యం పాలవగా, ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ క్రమంలో ఆయన చనిపోయారంటూ సామాజిక మాధ్యమాల వేదికగా వార్తలు వైరల్ అయ్యాయి. రొటీన్ చెకప్ కోసమని ఆస్పత్రికి తీసుకెళ్లామని ఆయన కుటుంబం తెలిపారు. ధర్మేంద్ర ఆరోగ్యం నిలకడగానే ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సతీమణి హేమ మాలిని, కుమారుడు సన్నీ డియోల్ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. ధర్మేంద్ర – కోలుకోవాలని అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షించారు. ఈ క్రమంలో సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు. అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లే శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం  తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి మాసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళులర్పించారు.

ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్ జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ. ధర్మేంద్రజీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నామని పేర్కొన్నారు.

### బాలీవుడ్ హీ-మ్యాన్..

ధర్మేంద్ర 1955 డిసెంబరు 8న జన్మించారు. ఆయన పూర్తి పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ డియోల్, 1954లో ప్రకాశికౌరును వివాహం చేసుకున్నారు. 1980లో బాలీవుడ్ సీనియర్ నటి హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. ధర్మేంద్రకు సన్నీ, బాబీ, ఈషా సహా ఆరుగురు సంతానం. బాలీవుడ్ హీ–మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ఆయన నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్ తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి బీజేపీ తరఫున ఎంపీగా గెలుపొందారు.

1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరేతో నటుడిగా కెరీర్‌ను ఆరంభించిన ఆయన 'అన్‌పడ్, బందినీ', 'అనుపమ', 'ఆయా సావన్ జూమ్ కే తదితర చిత్రాలతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'షోలే', 'ధర్మవీర్. 'చుప్కే చుప్కే', 'మేరా గావ్ మేరా దేశ్, 'డ్రీమ్ గర్ల్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. ధర్మేంద్ర కెరీర్లో దాదాపు 300లకు పైగా చిత్రాల్లో నటించారు. చివరిగా షాహిద్ కపూర్, కృతి సనన్‌ల 'తేరీ బాతోమే ఐసా ఉల్టా జియా' చిత్రంలో వెండితెరపై కనిపించారు. ఆయన చివరి చిత్రం 'ఇక్కిస్' త్వరలో విడుదల కానుంది.

### 300 పై చిలుకు సినిమాలు


జీవితం చివరి వరకు నటించి ప్రేక్షకులను అలరించారు ధర్మేంద్ర. యాక్షన్, కామెడీ.. ఇలా జానర్ ఏదైనా, పాత్ర ఏదైనా తనదైన మార్క్ చూపారు. ఆయనది 65 ఏళ్ల సుదీర్ఘ నట ప్రస్థానం. ధర్మేంద్ర నట ప్రయాణానికి సంబంధించి కొన్ని ఆసక్తికర విశేషాలివీ...

300 పైచిలుకు చిత్రాల్లో నటించడం ఓ విశేషమైతే.. అధికశాతం సినిమాలు బాక్సాఫీసు వద్ద విజయం సాధించడం మరో విశేషం. 89 ఏళ్ల వయసులో 'ఇక్కీస్'లో నటించి, ఆశ్చర్యపరిచారు. ఈ మూవీ డిసెంబరులో విడుదల కానుంది.

నటుడిగా తొలి సినిమా 'దిల్ బీ తేరా హమ్ బీ తేరే (1960)కు తీసుకున్న పారితోషికం రూ. 51. 'షోలే' (1975)కి రూ. 1.5 లక్షలు. ఈ మూవీకిగానూ ఆయనదే టాప్ రెమ్యూనరేషన్.

ఆకర్షించే శరీర సౌష్టవం, పవర్‌ఫుల్ యాక్షన్ రోల్స్ ఆయనకు 'హీ మ్యాన్' ట్యాగ్ తెచ్చిపెట్టాయి. ఎలాంటి పోరాట సన్నివేశాలైనా డూప్స్ లేకుండా నటించేవారు. యాక్షన్ కింగ్ కన్నా ముందు రొమాంటిక్ హీరోగా ఫాలోయింగ్ ఉండేది. అప్పట్లో రోజూ మూడు/ నాలుగు షిఫ్టుల్లో వర్క్ చేసేవారు. ఒకే ఏడాది (1987)లో ఏడు హిట్లు కొట్టిన ఏకైక బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర. తాను కీలక పాత్ర పోషిస్తూ.. నాయికా ప్రాధాన్య చిత్రాలను ప్రోత్సహించేవారు. 'సూరత్ ఔర్ సీరత్', 'బందినీ'లాంటివి అందుకు నిదర్శనం. ధర్మేంద్రకు మహ్మద్ రఫీ గొంతు సరిగ్గా సరిపోయేది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 100కి పైగా పాటలు శ్రోతలను ఉర్రూతలూగించాయి. కుమారులు బాబీ డియోల్, సన్నీ డియోల్‌తో కలిసి 'అప్నే', 'యమలా పగ్లా దీవానా' లాంటి సినిమాలో నటించారు. సన్నీ డియోల్ హీరోగా ఆయన నిర్మించిన 'ఘాయల్ సంచలనం సృష్టించింది.

# చికిరి చికిరి.. రికార్డుల జాతర



విడుదలకు ముందే రికార్డులను తన ఖాతాలో వేసుకుంటోంది రామ్ చరణ్ 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. దానికి కారణం ఇటీవల విడుదలైన 'చికిరి చికిరి' పాటనే. ఈ పాట రికార్డు స్థాయిలో వ్యూసును సొంతం చేసుకుంటోంది. 16 రోజుల్లో అన్ని భాషల్లో కలిపి 100 మిలియన్ల వ్యూసును (10 కోట్ల వ్యూస్) సొంతం చేసుకున్నట్లు టీమ్ తాజాగా తెలిపింది. దీంతో రామ్ చరణ్ అభిమానులు సంబరపడుతున్నారు.

మరోవైపు ఈ పాటలోని హుక్ స్టెప్ కూడా బాగా వైరలవుతోంది. దీన్ని ఏకంగా సోషల్ మీడియాలో 5 లక్షల మందికి పైగా రీక్రియేట్ చేసినట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. ఇన్‌స్టా, యూ ట్యూబ్‌లో కలిపి లక్షలాది మంది దీనిపై రీల్స్ చేసినట్లు వెల్లడించింది. అలాగే హీరో నితిన్ కుమారుడు కూడా ఈ పాటకు చేతులు కదుపుతూ ఎంజాయ్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. చికిరి చికిరి... అంటూ సాగే ఈ సాంగ్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరపరచగా, మోహిత్ చౌహాన్, ఆలపించారు. బాలాజీ సాహిత్యం అందించారు. ఇందులో హీరోయిన్ జాన్వీ కపూర్ అచ్చియ్యమ్మగా కనిపించనున్నారు.

# జూ. ఎన్టీఆర్ అభిమానులకు మారుతి క్షమాపణ



జూనియర్ ఎన్టీఆర్ అభిమానులను బాధ పెట్టడం తన ఉద్దేశం కాదని దర్శకుడు మారుతి అన్నారు. ఆయన దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రం 'ది రాజాసాబ్. జనవరి 9న ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ సినిమా నుంచి 'రెబల్ సాబ్ పాటను విడుదల చేశారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్లో మారుతి చేసిన కామెంట్స్‌పై విమర్శలో రావటంతో వివరణ ఇస్తూ తాజాగా పోస్ట్ పెట్టారు..

'ది రాజాసాబ్  సినిమా గురించి మారుతి చెబుతూ.. "కాలర్ ఎగరేసుకుంటారని నేను చెప్పను. ఎందుకంటే ప్రభాస్ కటౌట్ ముందు ఆ మాటలు చిన్నవి అవుతాయి" అని కామెంట్ చేశారు. ఇవి వైరల్ అవుతున్నాయి. గతంలో 'వార్ 2' విడుదల సమయంలో ఎన్టీఆర్ కాలర్ ఎగరేస్తూ ఆ చిత్రం గురించి వివరించారు. దీంతో కొందరు అభిమానులు ఎన్టీఆర్ ను ఉద్దేశించి మారుతి ఈ కామెంట్ చేశారంటూ పోస్టు పెట్టారు. అలా పోస్ట్ పెట్టిన ఒక అభిమానికి మారుతి క్లారిటీ ఇస్తూ బదులిచ్చారు.

"నేను నా కామెంట్స్‌పై వివరణ ఇవ్వాలనుకుంటున్నా. ముందుగా ప్రతి అభిమానికి నా క్షమాపణలు. ఉద్దేశపూర్వకంగా బాధ పెట్టాలని కానీ, అగౌరవపరచాలని కానీ ఆ కామెంట్స్ చేయలేదు. స్టేజ్‌పై మాట్లాడే సమయంలో ఒక్కోసారి ఇలాంటి మాటలు దొర్లుతుంటాయి. నేను చెప్పిన దాన్ని పూర్తిగా భిన్నంగా అర్థం చేసుకున్నారు. నా కామెంట్స్ ఇలా ప్రజల్లోకి వెళ్లినందుకు బాధగా ఉంది. నాకు ఎన్టీఆర్, ఆయన అభిమానులంటే చాలా ఇష్టం. వారిని గౌరవిస్తాను. ప్రతి అభిమాని సినిమాలకు ఇచ్చే విలువను చూసి నేను చాలా సంతోషిస్తాను. నేను ఆయనని ఉద్దేశించి ఈ కామెంట్స్ చేయలేదు. దీనిపై నేను మనస్ఫూర్తిగా వివరణ ఇస్తున్నాను. అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా" అని మారుతి పేర్కొన్నారు.

# కపర్దేశ్వర స్వామి సేవలో ప్రియాంక మోహన్

ప్రముఖ సినీ నటి ప్రియాంక మోహన్ పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణంలోని స్వయంభూ కపర్దేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ప్రియాంకను పూజారులు స్వాగతించి ప్రత్యేకంగా ఆశీర్వదించారు. అంతకు ముందు ఆమె పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్యులు డా. భమిడి అఖిల్, ఘనాపాటి భమిడి సీతారామ కృష్ణావధానులను వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి ఆలయానికి చేరుకుని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ప్రియాంక మోహన్ రాకతో ఆలయం పరిసరాల్లో సందడి నెలకొంది. భక్తులు, అభిమానులు ఆమెను చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అభిమానులతో ఫోటోలు దిగుతూ కాసేపు మాట్లాడిన ప్రియాంక, అందరి ప్రేమకు కృతజ్ఞతలు తెలిపింది. ఇదిలాఉంటే గతంలోనూ చాలామంది సినీ తారలు ఈ ఆలయాన్ని, జ్యోతిష్యులను కలుసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో నిధి ఆగర్వాల్, డైరెక్టర్ హరీశ్ శంకర్ వంటి సెలబ్రిటీలు ఉండడం విశేషం.



# ఐ బొమ్మ రవిపై చట్ట ప్రకారమే చర్యలు

ఇండస్ట్రీలో అధికశాతం మంది సాదాసీదా జీవితమే గడుపుతున్నారని నటుడు శివాజీ అన్నారు. ఐ బొమ్మ రవి అరెస్ట్.. తదనంతరం జరుగుతోన్న పరిణామాలపై ఆయన తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. పైరసీ వెబ్‌సైట్ నిర్వాహకుడు, ఐ బొమ్మ రవి విష యంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. మన దేశంలోని చట్టాలకు వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తిస్తే కచ్చితంగా శిక్ష అనుభవిస్తారని తెలిపారు. అదే సమయంలో సినీ పరిశ్రమలో అందరూ విలాసవంతమైన జీవితం గడుపుతున్నారనేది వాస్తవం కాదు. పరిశ్రమలో 95శాతం మంది సాదాసీదా జీవితాన్ని గడపుతున్నారు. 5 శాతం మంది మాత్రమే లగ్జరీగా జీవిస్తున్నారు. వాళ్లను చూసి ఇండస్ట్రీ మొత్తాన్ని నిందించడం సరైన పద్ధతి కాదు. అందరూ థియేటర్లలో టికెట్ ధరలు పెరిగాయని విమర్శిస్తున్నారు. సంక్రాంతి సమయంలో, పెద్ద పెద్ద పండగలప్పుడు బస్సు టికెట్ ధరలు మూడింతలు పెరుగుతాయి. దాని గురించి ఎవరూ మాట్లాడరు. సినిమా టికెట్ ధర రూ. 100 పెరిగినా అందరూ ఇండస్ట్రీని విలన్‌గా చూపిస్తారని శివాజీ అసహనం వ్యక్తంచేశారు. కంటెంట్ బాగుంటే చిన్న సినిమాలను కూడా ప్రేక్షకులు ఆదరిస్తారని శివాజీ అన్నారు. థియేటర్లలో అమ్మే పాప్ కార్న్ ఆరోగ్యానికి మంచివి కాదని, వాటిని తినొద్దని సూచించారు.

